ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 49 పేజీలు: 8+16 వెల: 6.50

నేడు తెలంగాణకు ఎన్‌డిఎస్‌ఎ కమిటీ రాక

ఖమ్మం బరిలో ఎవరు? స్పష్టత ఇవ్వని బిజెపి

7లో



మంగళవారం న్యూఢిల్లీలో సిడబ్ల్యుసి సమావేశంలో సోనియా, ఖర్గే

## ‘న్యాయ్’ మేనిఫెస్టోలో 25 ‘గ్యారంటీ’లు

### ముసాయిదా ప్రణాళిక విడుదల

### సిడబ్ల్యుసి సమావేశంలో ఆమోదం

### హాజరైన ఖర్గే, సోనియా, రాహుల్, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు

**న్యూఢిల్లీ, మార్చి 19:** లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో ముసాయిదాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించింది. మూడున్నరగంటలకుపైగా జరిగిన ఈసమావేశంలో మొత్తం మేనిఫెస్టోపైనే చర్చించారు. మొత్తం 25 గ్యారంటీల అమలుకు వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. పాంచ్‌న్యాయ్‌పేరుతో ఐదు అంశాలతోమొత్తం 25 గ్యారంటీల మేనిఫెస్టోను ఖరారుచేసారు. ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో >>2

# తేలీతేలని ‘సీట్లు’!

### ఢిల్లీ సిడబ్ల్యుసి సమావేశం తర్వాత కూడా రాష్ట్ర కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల్లో అనిశ్చితి

### 7, 8 అభ్యర్థుల పేర్లు ఓకే

### పెండింగ్‌లో అయిదారు సీట్లు

### నేడు, రేపు సిఇసి సమావేశం, జాబితా ప్రకటనకు సన్నద్ధం

### ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

**హైదరాబాద్,మార్చి 19,ప్రభాతవార్త:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిపేందుకు దాదాపు 7,8 మంది అభ్యర్థులను అఖిల భారత కాంగ్రెస్ ఎన్ని కల కమిటి ఒకే చేసింది. మిగతా 5,6 నియోజకవర్గాల ఎంపిక విషయంలో ఇంకా ఏకాభిప్రాయం రాకపోవడంతో పెండింగ్‌లో పెట్టారు. బుధవారం, గురువారాల్లో రెండు దఫాలు సీఈసీ సమావేశమై అభ్యర్థులను మిగితా నియోజకవర్గాల అభ్యర్దులపై తుది రూపు ఇచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 132 మంది లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించింది. మంగళవారం దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాలకు సంబంధించి కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల గురించి 50 మందితో కూడిన మూడో జాబితాను ఏర్చి కూర్చి సిద్దం చేసింది. ఇందులో తెలంగాణ అభ్యర్థులు ఏడు, ఎనిమిది మంది పేర్లు కూడా ఉన్నాయి. చేవెళ్ల-రంజిత్‌రెడ్డి, మల్కాజ్‌గిరి-సునీతా మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్-మల్లు రవి, పెద్దపల్లి-గడ్డం వంశీ, ఆదిలాబాద్‌లో ఆదివాసీకే టికెట్ ఇవ్వాలని అధిష్ఠానం భావించినట్లు సమాచారం. రిమ్స్ ఆసుపత్రి డాక్టర్ సుమలత పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే ఆ పేర్లను ఏఐసిసి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అయితే అభ్యర్థుల ఎంపిక కోసం తుది కసరత్తు చేసేందుకు కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ ఢిల్లీలో మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ, కేసి వేణుగోపాల్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇతర సిఇసి సభ్యులు హాజరైనారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో కర్నాటక, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్, చండిఘడ్, సిక్కిం, వెస్ట్‌బెంగాల్, అండమాన్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోక్ సభ అభ్యర్థులపై కసరత్తు చేశారు. ఈ సందర్భంగా. తెలంగాణ నుంచి టిపిసిసి ప్రెసిడెంట్,సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క హాజరయ్యారు. అఖిలభారత కాంగ్రెస్ సిఇసి ఇప్పటి వరకు రెండు జాబితాలో 82 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. తెలంగాణ 17లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా తొలిజాబితాలో నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. 13 లోక్‌సభ నియోజకవర్గాలలో తొమ్మిది పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల ఎంపిక సిఇసి సభ్యులకే కత్తిమీద సాములా మారింది. సోనియాగాంధీ కూడా చివరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలతో ఏకీభవించడంతో ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ నాయకులు అభ్యంతరాలు చెప్పలేకపోయారని సమాచారం. ఆదిలాబాద్, భువనగిరి, ఖమ్మం, వరంగల్, నాగర్‌కర్నూల్, మల్కాజ్‌గిరి, పెద్దపల్లి నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా చర్చజరిగినట్లు తెలిసింది. మొదట కర్నాటకలో లోక్‌సభ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య >>2





## కొత్త గవర్నర్‌గా రాధాకృష్ణన్

### నేడు రాజ్‌భవన్‌లో బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి19:** తెలంగాణ నూతన గవర్నర్‌గా సీపీ రాదాకృష్ణన్ నియమితులయ్యారు. తమిళిసై సౌందర రాజన్ రాజీనామాతో జార్కంగ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు రాష్ట్ర బాధ్యతలు అదనంగా అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా తమిళిసై రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఆమోదించారు. అనంతరం నూతన గవర్నర్‌గా జార్కండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణతో పాటు పుదచ్చేరి టెప్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయనకే అదనపు బాధ్యతలు అప్పగించారు.దీంతో రాష్ట్రానికి వరుసగా మూడో తమిళ వ్యక్తి గవర్నర్‌గా నియమితులైనట్లు అయింది. రాష్ట్ర గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మంగళవారం రాత్రి ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. రాత్రి 9.10 గంటలకు రాంచీ నుంచి బయల్దేరి >>2

## భారీగా ‘నాబార్డు’ సాయం

### పెరిగిన తెలంగాణ రుణ ప్రణాళిక

### 2024-25లో 2.80 లక్షల కోట్ల లక్ష్యం

### 2023-24 కంటే రూ.లక్ష కోట్లు ఎక్కువ



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో పంటల సాగు పెరుగుతున్న నేపథ్యంలో అదే సమయంలో జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) వార్షిక ప్రణాళిక కూడా పెరుగుతోంది. రాష్ట్రంలో నాబార్డు మంజూరు చేసే రుణ ప్రణాళిక లక్ష్యం వరుసగా ఆరేళ్ల నుండి పెంచుతూ వస్తోంది. అయితే ఈ సారి మాత్రం గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి రుణ ప్రణాళికను రెట్టింపు చేయడం విశేషం. ఇందులో ప్రధానంగా వ్యవసాయేత వాటికి ప్రాధాన్యతనిస్తూ రుణల పరిమితిని పెంచుతుండగా, వ్యవసాయానికి మాత్రం ఆశించిన మేర కేటాయింపులు, వాటి లక్ష్యాలను అధికమించడంలోనూ అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2,80,000 కోట్ల రూపాయలతో ఇటీవలే నాబార్డు రుణ ప్రణాళికను విడుదల చేసింది. అదే ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం వార్షిక రుణ ప్రణాళిక 1,85,326 కోట్ల రూపాయలుగా నిర్ణయించగా, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాబార్డు 1,66,384 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించింది. ఈ లెక్కన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే రికార్డు స్థాయిలో లక్ష కోట్ల రూపాయలు అధికంగా 2024-25 వార్షిక ప్రణాళికను రూపొందించింది. అయితే వ్యవసాయ, మార్కెట్ రంగానికి మాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా కోత పెట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ, మార్కెట్ రంగానికి కొత్త వార్షిక ప్రణాళికలో 81,478 కోట్ల రూపాయలను కేటాయించగా, ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 10 వేల కోట్ల రూపాయలకు కోత పడింది. 2023-24లో వ్యవసాయ, మార్కెట్ రంగానికి 91,350 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే 2022-23 సంవత్సరానికి 83,368 కోట్ల రూపాయలు లక్ష్యాన్ని నిర్ధారించగా, 2021-22 సంవత్సరంలో 1,35,780 కోట్ల రూపాయలు కేటాయించగా, 2020-21 ఆర్థిక సంవత్సరంలో 1,14,578 కోట్లు, 2019-20 సంవత్సరంలో 1,01,378 కోట్ల రూపాయలతో నాబార్డు తెలంగాణకు రుణ ప్రణాళికను అమలు చేసింది. ఈ విధంగా ప్రతీ ఏటా నాబార్డు రుణాల లక్ష్యాన్ని పెంచుతూ వ్యవసాయ తదితర రంగాలకు ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా రుణ లక్ష్యాన్ని పెంచుతూ వస్తోంది. ఈ నాబార్డు రుణ ప్రణాళికను ఆధారంగా చేసుకుని రాష్ట్రా స్థాయి బ్యాంకర్ల కమిటీ వార్షిక రుణ ప్రణాళికను రూపొందించనుంది. కాగా తెలంగాణలో బ్యాంకులు వ్యవహరిస్తునన తీరుతో పంట రుణాలు, లక్ష్యం చేరడం లేదనేది నాబార్డు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా వ్యవసాయ రంగానికి ఏటా జరుపుతున్న కేటాయింపుల్లో పంట రుణాల శాతం 75 శాతం కూడా దాటడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగంలో పంట రుణాలు 73 శాతం, 2022-23లో 73 శాతం, 2021-22 72 శాతంచొప్పున, 2020-21 సంవత్సరంలో 77 శాతం, 2019-20 వార్షిక సంవత్సరంలో 76 శాతం మేర బ్యాంకులు పంట >>2




## సిఎఎపై ‘స్టే’కు సుప్రీం నో

### కేంద్ర వివరణ కోసం మూడు వారాల గడువు

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఎన్డీయే ప్రభుత్వం అమలులోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా సిఎఎ చట్టం అమలుపై దాఖలయిన 237 పిటిషన్లకు సంబంధించి మూడువారాల్లోపు అంటే ఏప్రిల్ 8వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కేంద్రానికి స్పష్టంచేసింది. కేంద్రం నోటిపై చేసిన సిఎఎ చట్టం అమలును సవాల్‌చేస్తూ లెక్కలేనన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటికోసం ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేసి విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈలోపు ఎవరికైనా పౌరసత్వం మంజూరుచేస్తే ఎలా అని కూడా పిటిషన్ల తరపున న్యాయవాదులు కపిల్‌సిబాల్, ఇందిరాజైసింగ్‌లు వాదించారు. ఇందుకు సంబంధించి సొలిసిటర్‌జెనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ తానే మీ వ్యాఖ్యానించబోనని వాస్తవానికి పిటిషన్లపై కేంద్రం స్పందించేందుకు నాలుగు వారాలు గడువు అవసరమని చెప్పారు. మొత్తం 237 >>2

## ‘ఇండో స్పిరిట్’లో 33% వాటా సంగతేమిటి?



### రామచంద్రపిళ్లై బినామీగా కవిత నడిపిన కంపెనీ!

### సాక్ష్యాలకు సమాధానం చెప్పాలన్న ఇడి అధికారులు

### కస్టడీ రద్దు చేయాలని కవిత ‘సుప్రీం’లో పిటిషన్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఈడీ క స్టడీలో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత మూడవ రోజు విచారణ మంగళవారం ముగిసింది. ఆదివారం నుంచి కొనసాగుతున్న ఈ విచారణ వారం రోజుల పాటు సాగనుండడం తెలిసిందే. ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో ఈడీ అధికారుల క స్టడీలో వున్న కవితను ఆ విభాగం అధికారులు మూడవ రోజు ఏడు గంటల పాటు విచారించారని తెలిసింది. కాగా మూడవ రోజు విచారణలో ఈడీ అధికారులు లిక్క ర్ స్కాంలో ఇండో స్పిరిట్ కంపెనీలో కవితకు దక్కిన 33 శాతం వాటా గురించి పదే పదే ప్రశ్నించినట్లు తెలిసింది. అరుణ్ రామచంద్ర పిళ్లై ఎండిగా వున్న ఈ కంపెని ని కవిత స్వయంగా చూసేవారని ఈడీ ఆరోపించడం తెలిసిందే. పిళ్లై కేవలం బినామీ మాత్రమేనని ఈడీ ఆరోపించడం విదితమే. ఈ క్రమంలో ఈ కంపెనీలో వున్న 33 శాతం వాటా గురించి ఏమిటనే దానిపై ఈడీ అధికారులు కవితను ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే ఈడీ అధికారుల ప్రశ్నలకు కవిత సరైన సమాధానాలు ఇవ్వన ట్లు తెలిసింది. ఇందులో తనకు సం బంధం లేదని కవిత చెప్పగా పత్రాలను ముందు వుంచిన ఈడీ అధికారులు వాటికి సమాధానాలు చెప్పాలని కోరినట్లు తెలిసింది. దీంతో పాటు ఆప్ నేతల కు సౌత్ గ్రూప్ నుంచి అందిన వంద కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపైనా ఈడీ అధికారులు మరోసారి ప్రశ్నించినట్లు తెలిసింది. ఇక ఈ స్కాం వెలుగుచూసిన తరువాత మీ సెల్‌ఫోన్లను ఎందుకు ధ్వంసం చేయా ల్సి వచ్చింది...? ఈ ఫోన్‌లలో వున్న సమాచారం ఏమిటీ...? అనే దానిపై నా ఈడీ అధికారులు కవితను ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ అనంతరం కవి తకు ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి సాయంత్రం ఆరు గంటల సమ యంలో కెటిఆర్‌తో పాటు న్యాయవాది మోహిత్‌రావుతో గంట పాటు ములాఖత్ ఏర్పాటు చేశారు. ఇదిలావుండగా తన అరెస్టు విషయంలో ఈడీ అధికారులు చట్టాలను ఉల్లంఘించారని కవిత సుప్రీం కోర్టులో మంగళవారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. వాస్తవా నికి సోమవారమే కవిత తరపున ఆమె న్యాయవాది పిటిషన్ దాఖలు చేయగా ఇది >>2

## ప్రణీత్ ‘గోల్‌మాల్’ వ్యవహారం: ఓ ఎంపి, ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల హస్తం!

### పోలీసుల అదుపులో ఇద్దరు

### కొత్త మలుపు తిరిగిన ఎస్‌ఐబి కాల్ డేటా కేసు



**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఎస్‌ఐబి కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసం కేసు కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో తాజాగా మరిన్ని సంచలన విషయాలు వెలుగుచూడ సాగాయి. ఎస్‌ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగం అధిపతిగా వున్న మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్ అనధికా రికంగా ఇజ్రాయిల్ సాఫ్ట్‌వేర్ మాల్‌వేర్‌ను కంప్యూటర్లలో వాడి వందలాది ఫోన్‌లను 24 గంటల పాటు ట్యాపింగ్ నిరంతరంగా ట్యాపింగ్ చేసినట్లు తాజాగా వెలుగు చూసింది. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో బిఆర్‌ఎస్‌కు చెందిన ఓ ఎంపి (మీడియా సంస్థ అధిపతిగా చెబుతున్నారు)తో పాటు ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెం దిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల హస్తం కూడా వుందని ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు తేల్చారు. దీనికి సంబంధించిన విషయాలను నిగ్గు తేల్చేందుకు వరంగల్ కు చెందిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లను పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకుని కస్టడీలో వున్న ప్రణీత్‌రావుతో కలిపి విచారించసాగారు. బిఆర్‌ఎస్ ఎంపిని కూడా ఈ కేసు లో విచారించే అవకాశాలున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌లో భాగంగా ప్రణీత్‌రావు వరంగల్, ఖమ్మంలలో రెండు అనధికార సర్వర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని తెలుస్తోంది.

నిఘా విభాగం పరిధిలో వుండే స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్‌ఐబి)లో గత సర్కారు హయాంలో జరిగిన రాజకీయ నేతల అనధికార ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరింత ముదురుతోంది. నేతల ఫోన్‌ల అనధికార ట్యాపింగ్‌లో భాగంగా అప్పట్లో ఎస్‌ఐబి కార్యాలయంలో వున్న ఎస్‌ఓటికి బాస్‌గా వున్న డిఎస్‌పి ప్రణీత్‌రావు దీని కి సూత్రధారిగా వుండడం తెలిసిందే. గత డిసెంబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కాల్ డేటా, హార్డ్ >>2

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టుల మృతి

### ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

7లో

## వడగళ్ల వాన బీభత్సం

### ఉధృతంగా ఈదురుగాలులు

### కరెంటు పోల్ విరిగిపడి ఒకరి మృతి

### నేలకొరిగిన వృక్షాలు.. భారీగా పంట నష్టం



ముస్తాబాద్‌లో ఈదురుగాలులకు నేలకూలిన టీ స్టాల్

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** సోమవారం సాయంత్రం నుంచిరాత్రి వరకు ముస్తాబాద్ మండలంలో వడగళ్ల వాన బీభత్సవం సృష్టించింది. గంట పాటు భారీగా ఈదురు గాలులు వీచాయి. ఆ వెంటనే భారీ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ రాళ్ల వర్షం కురిసింది. భారీగా గాలులు వీయడంతో ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నెలకొరిగాయి. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల టీ స్టాల్ పక్కన ఉన్న భారీ వృక్షం బలంగా వీచిన ఈదురు గాలులకు కూలిపోయింది. ఈ భారీ వృక్షం కూలిపోయే సమయంలో పక్కనే ఉన్న విద్యుత్ స్థంబంపై పడింది. దీంతో విద్యుత్ స్థంబం విరిగి ఆ టీ స్టాల్‌లో టీ తాగేందుకు వచ్చిన ముస్తాబాద్‌కు చెందిన ఎల్సాని ఎల్లయ్య (55) అనే రైతుపై పడటంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందాడు. అంతేగాకుండా భారీ వృక్షం, విద్యుత్ స్థంబం పక్కనే ఉన్న టీ స్టాల్‌పై పడటంతో ఆ టీ స్టాల్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. అందులో ఉన్న నిర్వహకుడు రవికి స్వల్ప గాయాలు అయ్యాయి. భారీగా ఊరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కురిసిన భారీ వడగళ్ల వాన రైతన్నలకు కన్నీరును మిగిల్చింది. మరో 15 నుంచి 20 రోజుల్లో చేతికొస్తుందుకున్న పంట పూర్తిగా రాళ్ల వానకు ధ్వంసం అవ్వడంతో రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. అంతేగాకుండా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న మామిడి తోటల్లో మామిడి పూత, మామిడి పిందెలు రాలిపోయాయి. కాగా, మంగళవారం నష్టపోయిన పంటలను కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి నాయకులు పరిశీలించారు. నష్టపోయిన పంటలకు గాను రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయమందిస్తుందని కాంగ్రెస్ సీనియర్ >>2

## ఎకరాకు పరిహారం రూ.10వేలు ఇవ్వండి

### హరీశ్‌రావు డిమాండ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి19:** అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే అదుకోవాలని బిఆర్‌ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులు,వడగళ్ల వాన కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌కు కేవలం రాజకీయాలే తప్ప రైతుల సమస్యలు >>2



మంగళవారం తమిళనాడులోని సేలం రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# ఓ ఎంపి, ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల హస్తం!

>> డిస్క్‌లోని సమాచారాన్ని తన వ్యక్తి గత కంప్యూటర్లు, పెన్ డ్రైవ్‌లలో డౌన్‌లోడ్ చేసుకుని, ఆ తరువాత వాటిని ధ్వంసం చేయడం విశేషం. మొత్తం 42 హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసిన ప్రణీత్‌రావు అవి మళ్లీ పనికిరాకుండా అటవీ ప్రాంతంలో కాల్చి వేసినట్లు తేలింది. ఇందుకుగాను ప్రణీత్ రావు ఎలక్ట్రిక్ కట్టర్లు వాడినట్లు పోలీసుల విచారణలో తేలింది. కాగా ఈ విధ్వం సం జరిగాక కూడా ప్రణీత్ రావు ఇదే విభాగంలో రెండు నెలల పాటు కొనసాగారు. ఈ నెల మొదటి వారంలో జరిగిన బదిలీలలో అతనికి సిరిసిల్లలో నియమించారు. దీని తరువాత ఎస్‌ఐబి ఎస్‌ఓటి విభాగానికి వచ్చిన కొత్త అధికారి తన కార్యాలయాన్ని తనిఖీ చేసిన సమయంలో ఈ వ్యవహారం బయటపడడంతో ఎస్ఐబి అధి కారులు ఫిర్యాదు చేయగా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. దీని తరువాత ప్రణీత్ రావును అరెస్టు చేసి ప్రాథమికంగా కొన్ని గంటల పాటు విచారించి కొంత స మాచారం సేకరించి రిమాండుకు తరలించి మరింత సమాచారం కోసం వారం రోజుల కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. ఈ కస్టడీ విచారణ మంగళవారానికి మూడవ రో జుకు చేరింది. కాగా మూడవ రోజు విచారణలో ప్రణీత్‌రావు నేరాలకు సంబంధించి పోలీసులకు కీలక ఆధారాలు లభించాయని తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ విభాగం బా సిగా వున్న సమయంలో ప్రణీత్‌రావు ఇజ్రాయిల్ సాఫ్ట్‌వేర్ మాల్వేర్‌ను అనధికారికంగా వాడి వందలాది ఫోన్లను 24 గంటల పాటు ట్యాపింగ్ చేసేవారని తేలింది. ఇ దంతా బిఆర్‌ఎస్‌లో కీలక హోదాలో వున్న ఓ ఎంపి ఆదేశాలతోనే నిర్వహించినట్లు పోలీసులు తేల్చారని సమాచారం. మీడియా సంస్థ అధిపతి కూడా అయిన సదరు ఎ ంపి తనకు వ్యతిరేకంగా వున్న రాజకీయ నేతల ఫోన్లను ప్రణీత్‌రావు చేత ట్యాపింగ్ చేయించినట్లు పోలీసులు తేల్చారని సమాచారం. ఈ క్రమంలో ప్రణీత్‌రావుకు వర గల్, నల్లగొండ జిల్లాలకు చెందిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు సహకరించినట్లు తేలింది. వీరు అప్పట్లో ఎస్‌ఐబిలో పనిచేసే వారని తెలిసింది. ఇందులో నల్లగొండ జిల్లాకు చెం దిన ఇన్‌స్పెక్టర్‌ను విచారించి వెనక్కు పంపగా వరంగల్ జిల్లా ఇన్‌స్పెక్టర్లు పోలీసుల అదుపులోనే వున్నారని తెలిసింది. వీరిని రహస్య ప్రాంతంలో వుంచి ప్రణీత్‌రావు స మక్షంలోనే విచారిస్తున్నట్లు తెలిసింది. రాజకీయ నేతల ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌రావుకు ఈ ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు సహకరించినట్లు తేలింది. వీరంతా బిఆర్‌ఎస్ ఎంపి ఆదేశాల మేరకు ఈ వ్యవహారం నడిపారని తెలిసింది. సదరు ఎంపి ఆదేశాల మేరకు వరంగల్, ఖ మ్మం జిల్లాలో అనధికారికంగా రెండు సర్వర్లు ప్రణీత్‌రావు ఏర్పా టు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కోసం ఇజ్రాయిల్ సాఫ్ట్‌వేర్‌ను వా డడం, ఎంపి ఆదేశాలను పాటించడం వంటివి ఉన్నతాధికారులకు తెలియకుండానే జరిగిందని పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. ఈ క్రమంలోనే ఫోన్ ప్రణీత్‌రావు వరంగల్, ఖమ్మంలలో రెండు అనధికార సర్వర్ల ఏర్పాటు చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని తెలుస్తోంది.

**ఎస్ఐబి బాస్, బిఆర్ఎస్ ఎంపి చుట్టు బిగుస్తున్న ఉచ్చు**

ఇదిలావుండగా ఎస్‌ఐబిలో వెలుగుచూసిన నేతల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఈ విభాగం నాటి బాస్‌తో పాటు బిఆర్‌ఎస్ ఎంపి చుట్టు ఉచ్చుల బిగుసుకుంటోంది. ఎస్‌ఐబిలో ఫోన్ ట్యాపింగ్ విభాగానికి ఎంపితో ఏ మాత్రం సంబంధం లేదు. ఇది కేవలం ఈ విభాగం బాస్ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన వారి ఫోన్‌లనే ట్యాపింగ్ చేయాల్సి వుంది. కానీ దీనికి విరుద్ధంగా ఓ ఎంపి ఇందులో జోక్యం చేసుకోవడం, అతను ఇచ్చిన టెలిఫోన్ నంబర్లను 24 గంటల పాటు ట్యాప్ చేసినట్లు తాజాగా వె లుగు చూసింది. ఇదే సమయంలో ఇజ్రాయిల్ టెక్నాలజిని అనధికారికంగా వాడారు. వీటన్నింటి నేపథ్యంలో ఎస్ఐబి నాటి బాస్, బిఆర్‌ఎస్ ఎంపిని పోలీసులు మొద ట విచారించి ఆ తరువాత అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రణీత్‌రావు ధ్వంసం చేసిన 42 హార్డ్ డిస్క్‌లు అటవీ ప్రాంతంలో పడవేసిన ట్లు తేలడంతో వాటికోసం గాలింపు చేబట్టారు.

# ఢిల్లీ లిక్కర్ కేసు విచారిస్తున్న న్యాయమూర్తి బదిలీ

## ఎమ్మెల్సీ కవిత కేసు విచారణలో బిగ్ ట్విస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణా మం చోటు చేసుకుంది. ఈ కేసును విచారి స్తున్న రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయ మూర్తి ఎంకె నాగ్‌పాల్ తీస్ హాజారి కోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జస్టిస్ కావేరి భావేజా నియమితులయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ, ఇతర కేసులను విచారించను న్నారు. అలాగే ఢిల్లీ హైకోర్టు జ్యూడిషియల్ సర్వీసెస్ లోని మరో 26 మంది జడ్జీలు బది లీ అయ్యారు. అనూహ్యంగా జడ్జి నాగ్‌పాల్ కూడా బదిలీ కావడం గమనార్హం. లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన కవితకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు స్పెషల్ జడ్జ్ నాగ్‌పాల్ ఏడు రోజుల కస్టడీ విధించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ఈడీ రిమాండ్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తూ సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఎమ్మెల్సీ కవితను ఆమె సోదరుడు,మాజీ మంత్రి కెటిఆర్ కలిశారు. కవితతో భే అనంతరం ఈడీ కార్యాలయం నుంచి ఆయన వెళ్లిపోయారు.

# తేలీతేలని 'సీట్లు'!

>> ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్‌తో సిఇసి సమావేశం జరిపారు. కర్నాటక అంశం ముగిసాక తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సమావేశం అనంతరం బయటికి వచ్చిన డిప్యూటీ ముఖ్యమంత్రి అభ్యర్థుల జాబితాను ఏఐసిసి ప్రకటిస్తుందని తెలిపారు. ఒకటి,రెండు రోజుల్లోనే ఖరారైన అభ్యర్థుల జాబితాను ఏఐసిసి ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, బుధవారం ఉదయం రాజ్‌భవన్‌లో జరిగే నూతన గవర్నర్ రాధాకృష్ణన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మంగళవారం అర్ధ రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:19/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 427788
2nd Prize Rs.7000/- 01678
3rd Prize Rs.3500/-
08017 11862 21295 28099 35409
36471 43450 59458 80684 99143
4th Prize Rs.200/-
1077 1084 3349 4429 5479 6404 6722
8128 8376 8600
5th Prize Rs.100/-
1151 3153 3854 4214 4267 5476 7710
8015 8900 9413
6th Prize Rs.50/-
0027 1103 2405 3901 4829 6880 8933
0252 1219 2464 3924 4837 6899 9089
0309 1244 2540 4122 4909 7011 9131
0346 1322 2541 4136 5089 7078 9231
0423 1379 2577 4181 5123 7145 9498
0538 1381 2613 4238 5291 7166 9509
0588 1627 2629 4240 5525 7505 9526
0680 1669 2713 4247 5548 7699 9833
0691 1697 2948 4387 5819 7836 9951
0750 1825 3083 4417 5963 8083 9997
0786 1977 3194 4443 6007 8086
0789 2021 3400 4702 6208 8218
0796 2169 3613 4704 6560 8272
0855 2207 3768 4747 6595 8338
0945 2388 3791 4775 6622 8629

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 129365
2nd Prize Rs.7000/- 99218
3rd Prize Rs.3500/-
02317 17059 20914 51692 53097
54805 64020 66840 72528 85670
4th Prize Rs.200/-
0168 0447 3876 5265 5304 7273 8227
9349 9657 9982
5th Prize Rs.100/-
3120 4978 6181 6629 7328 7498 8168
8753 8860 9395
6th Prize Rs.50/-
0100 1577 3632 4796 6199 7399 9324
0322 1591 3652 5124 6249 7415 9326
0535 1620 3698 5145 6325 7447 9342
0690 1749 3716 5170 6465 7511 9514
0746 1786 3764 5190 6498 7564 9537
0769 2144 3791 5231 6529 7673 9552
0788 2347 3926 5232 6758 7696 9701
0815 2354 4054 5249 6946 7833 9772
1075 2484 4120 5290 6954 7838 9878
1102 2662 4186 5467 7017 8099 9909
1167 2747 4371 5503 7221 8345
1226 3309 4452 5661 7247 8590
1357 3384 4466 5699 7250 8839
1395 3480 4495 5838 7288 8840
1471 3593 4502 5954 7290 9244

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:19/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 668523
2nd Prize Rs.7000/- 06442
3rd Prize Rs.3500/-
04955 19134 20821 33806 48416
56488 58732 70091 75807 89309
4th Prize Rs.200/-
0187 1807 2102 4453 4548 4800 7224
8332 8444 9316
5th Prize Rs.100/-
0973 2411 3348 4436 4508 5015 6891
8835 8929 9983
6th Prize Rs.50/-
0332 1536 2591 3697 5591 7417 8666
0342 1576 2679 4011 6063 7425 8954
0367 1585 2767 4079 6240 7546 9034
0378 1662 2773 4287 6372 7791 9227
0464 1689 2811 4359 6530 7801 9442
0597 1693 2817 4430 6694 8078 9493
0615 1772 2954 4469 6723 8083 9609
0643 1795 3022 4750 6799 8132 9775
0759 1926 3050 4788 6816 8259 9794
0766 2055 3102 4965 6887 8281 9907
0870 2360 3177 4982 6900 8295
1139 2378 3179 5180 7069 8325
1303 2403 3211 5189 7186 8432
1308 2503 3275 5519 7261 8469
1321 2532 3319 5569 7311 8520

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 334485
2nd Prize Rs.7000/- 97629
3rd Prize Rs.3500/-
02672 08183 20010 26909 40395
51176 56473 59973 69693 86795
4th Prize Rs.200/-
0478 1601 2259 4151 5016 5079 5555
5956 7759 8818
5th Prize Rs.100/-
1033 2611 3269 3366 4091 4737 5074
6738 8897 8916
6th Prize Rs.50/-
0022 1618 3468 4767 6088 7255 8816
0061 1709 3528 4779 6140 7270 8895
0193 1798 3698 4797 6141 7331 9078
0238 1838 3743 4981 6194 7386 9187
0267 2199 3835 5051 6374 7508 9400
0335 2202 3848 5175 6382 7749 9605
0374 2382 3892 5268 6450 7841 9651
0523 2499 3916 5417 6522 7960 9847
0599 2513 4163 5432 6560 7984 9868
0750 2641 4199 5456 6740 8149 9971
1051 2795 4440 5472 6769 8320
1117 2953 4455 5570 6906 8347
1321 2986 4465 5633 7068 8350
1508 3327 4495 5769 7093 8628
1532 3408 4748 5951 7115 8722

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:19/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 284439
2nd Prize Rs.7000/- 23857
3rd Prize Rs.3500/-
02799 14147 15187 34702 50163
55802 61978 65586 79883 97264
4th Prize Rs.200/-
0204 2359 2414 2484 3485 6192 6377
6854 7730 8258
5th Prize Rs.100/-
1471 3119 3387 3673 5356 6149 6512
7525 7644 9410
6th Prize Rs.50/-
0132 1548 3276 4501 5450 7375 8903
0200 1798 3511 4556 5540 7398 8938
0203 1869 3722 4652 5745 7464 9018
0305 1991 3802 4685 5747 7828 9047
0356 2206 3959 4716 6183 7911 9081
0412 2214 3996 4753 6350 7939 9091
0465 2338 4025 4864 6452 7954 9144
0555 2402 4050 4908 6491 8012 9671
1028 2500 4137 4954 6535 8039 9725
1066 2563 4197 5123 6549 8255 9968
1136 2765 4255 5147 6946 8438
1201 2857 4298 5169 7041 8599
1317 2893 4325 5258 7095 8628
1325 2899 4374 5263 7283 8677
1456 2946 4477 5288 7354 8707

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 173272
2nd Prize Rs.7000/- 93953
3rd Prize Rs.3500/-
04992 09849 23457 43367 45660
77263 83808 91778 91909 92081
4th Prize Rs.200/-
0243 1352 4152 4526 4535 5718 8716
8769 8797 9640
5th Prize Rs.100/-
0151 3189 3331 3393 5360 7168 7834
8287 8445 8952
6th Prize Rs.50/-
0112 1486 3251 4154 5444 7214 8555
0128 1525 3316 4301 5650 7239 8677
0191 1697 3371 4325 5670 7375 8725
0199 1725 3390 4410 5734 7452 9043
0233 1831 3498 4529 5843 7462 9281
0257 1948 3499 4696 5923 7643 9315
0571 2105 3522 4895 5984 7705 9331
0588 2168 3614 4987 6039 7754 9349
0626 2308 3673 5009 6275 7820 9473
0690 2433 3782 5051 6389 7959 9562
0783 2628 3806 5096 6399 8053
0932 2633 3831 5165 6732 8074
0983 2930 3848 5166 6820 8407
1116 2943 3905 5246 7042 8457
1342 3024 4018 5350 7075 8504

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:19/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 552139
2nd Prize Rs.7000/- 27819
3rd Prize Rs.3500/-
07047 10929 19047 39527 42179
46651 69122 76598 95448 96923
4th Prize Rs.200/-
1208 1708 2873 3331 5606 6789 8417
8904 9150 9862
5th Prize Rs.100/-
0355 0772 1375 2775 3150 5546 5562
5609 6345 9238
6th Prize Rs.50/-
0003 1414 2485 4692 6016 7008 8562
0049 1598 2527 4764 6061 7147 8603
0240 1621 2616 5017 6103 7240 8686
0258 1623 2696 5079 6163 7290 8724
0445 1722 2734 5089 6169 7526 9162
0607 1834 2850 5173 6177 7527 9323
0678 1963 2853 5240 6193 7577 9531
0708 2009 2984 5375 6260 7658 9543
0762 2078 3865 5432 6354 7842 9919
0999 2100 3885 5499 6513 7880 9982
1110 2187 3910 5556 6549 7907
1124 2305 3967 5661 6552 8016
1342 2323 4512 5709 6679 8221
1361 2418 4526 5895 6820 8266
1403 2425 4690 5955 6829 8491

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 795597
2nd Prize Rs.7000/- 93666
3rd Prize Rs.3500/-
00337 22797 30415 31350 39120
54645 70318 76623 87951 89023
4th Prize Rs.200/-
0734 2450 2509 3627 3881 4464 6030
6479 8694 9154
5th Prize Rs.100/-
0227 0696 1205 1439 4199 5137 6343
7715 7947 9428
6th Prize Rs.50/-
0045 1754 3010 5123 6075 8071 9341
0199 1781 3032 5259 6084 8108 9415
0209 1799 3339 5277 6240 8186 9552
0225 1970 3384 5283 6363 8559 9629
0363 1973 3739 5304 6472 8626 9637
0675 1980 3751 5322 6610 8813 9703
0769 2014 3845 5400 6753 8862 9747
0780 2106 4154 5438 6803 8890 9772
0908 2169 4372 5463 6819 8972 9805
1019 2395 4487 5576 7340 8987 9842
1102 2443 4611 5649 7353 9082
1113 2747 4668 5676 7648 9106
1286 2762 4711 5752 7669 9126
1338 2791 4854 5999 7944 9205
1448 3007 5004 6050 8013 9242

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:19/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 882300
2nd Prize Rs.7000/- 64435
3rd Prize Rs.3500/-
12852 24472 43708 44709 52869
62975 75796 80434 86390 89376
4th Prize Rs.200/-
1414 2340 2987 4381 5088 6250 6870
7012 8555 8582
5th Prize Rs.100/-
0392 0409 0635 2080 2097 2817 2884
6385 6456 9306
6th Prize Rs.50/-
0004 1996 3322 4781 6411 7575 8617
0127 2069 3387 4823 6455 7645 8632
0228 2224 3395 4856 6647 7699 8846
0274 2274 3606 4958 6675 7744 8858
0622 2275 3689 5049 6789 7790 8915
0643 2289 3823 5171 6822 7805 9158
0768 2391 3868 5312 6839 7807 9269
0927 2453 4010 5355 6940 7879 9393
0954 2501 4229 5367 7016 8078 9579
0966 2534 4420 5551 7173 8087 9858
1010 2552 4464 5582 7201 8173
1043 2636 4552 5587 7317 8184
1599 2972 4673 6075 7335 8205
1707 3158 4719 6147 7464 8296
1801 3248 4767 6402 7481 8444

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 558921
2nd Prize Rs.7000/- 36133
3rd Prize Rs.3500/-
35615 53844 55654 64455 71885
73150 76219 76337 79783 80969
4th Prize Rs.200/-
0305 2579 2906 3017 3054 3155 6576
7267 7512 7732
5th Prize Rs.100/-
0224 3704 4840 4983 7750 8411 8760
9251 9282 9602
6th Prize Rs.50/-
0033 1129 2720 4451 6561 8268 9506
0075 1150 2743 4482 6610 8416 9595
0149 1194 2831 4544 6624 8462 9670
0154 1323 3183 4918 6973 8500 9834
0324 1389 3392 4974 7055 8574 9844
0605 1472 3460 5024 7136 8736 9870
0620 1718 3557 5111 7481 8782 9898
0832 1873 3569 5159 7628 8814 9903
0861 1882 3790 5381 7802 8841 9947
0884 1915 3796 5423 7919 8866 9982
0910 2077 3883 5439 7948 8903
0948 2098 3902 5696 8047 9304
0999 2182 4016 5761 8133 9309
1010 2273 4256 6242 8207 9319
1030 2557 4372 6342 8224 9332

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:19/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 728518
2nd Prize Rs.7000/- 39699
3rd Prize Rs.3500/-
17409 28339 39168 41603 52754
63848 74161 85547 96399 96639
4th Prize Rs.200/-
1506 2746 3018 4899 5269 5581 6074
8259 9433 9616
5th Prize Rs.100/-
1114 1344 3932 4378 4690 6624 6720
6974 7025 8273
6th Prize Rs.50/-
0045 1526 3780 5124 6781 7887 8974
0228 1581 3863 5142 6788 7903 9010
0265 1585 4034 5316 6815 8005 9073
0273 2043 4103 5599 6884 8119 9099
0361 2095 4130 5693 7027 8124 9327
0438 2169 4135 6081 7032 8128 9528
0583 2244 4162 6225 7127 8153 9604
0609 2480 4287 6284 7128 8267 9661
0686 2600 4302 6312 7167 8450 9912
0806 2612 4304 6556 7241 8511 9923
0974 2703 4558 6586 7347 8688
1190 3040 4634 6591 7578 8723
1194 3222 4640 6612 7674 8798
1386 3347 4706 6693 7678 8857
1445 3617 4984 6774 7716 8869

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 638977
2nd Prize Rs.7000/- 84548
3rd Prize Rs.3500/-
16139 27650 38249 49840 51981
62438 73505 84171 95220 95840
4th Prize Rs.200/-
0702 0874 1859 2982 3181 3466 4945
5062 6115 9629
5th Prize Rs.100/-
0095 1000 2441 3137 5195 6604 7842
8261 9036 9410
6th Prize Rs.50/-
0021 1181 3480 4980 6685 7467 8888
0097 1769 3522 5109 6772 7623 9010
0152 1833 3523 5442 6871 7636 9052
0201 2126 3586 5855 6971 7664 9191
0278 2477 3597 5937 7009 7763 9429
0385 2593 3666 5956 7108 8291 9614
0402 2693 3715 6088 7234 8355 9825
0410 2807 3992 6130 7252 8381 9849
0439 2969 4093 6180 7294 8407 9893
0472 3090 4233 6263 7329 8445 9946
0651 3238 4393 6324 7330 8569
1033 3281 4525 6490 7366 8587
1049 3367 4883 6520 7398 8702
1154 3438 4896 6566 7409 8734
1174 3479 4952 6678 7453 8864

# 'న్యాయ్' మేనిఫెస్టోలో 25 'గ్యారంటీ'లు

>> సోనియా, రాహుల్‌గాంధీలతోపాటు కీలక నేతలు హాజరయ్యారు. తెలంగాణ కర్నాటక ముఖ్యమం త్రులు సైతం సాయంత్రం పాల్గొన్నారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువత బలహీనవర్గాలే లక్ష్యంగా హిస్సేదారి న్యాయ్, కిసాన్‌న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్‌న్యాయ్, యువన్యాయ్‌పేరిట హామీలను ప్రకటించారు. పంటలకు కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం, రైతులకు వడ్డీలేని రుణాలు,ప్రస్తుతంక ఏండ్లం అందిస్తున్న సాయంపెంపు,యువతకోసం 30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ లేక ప్రైవేటురంగంలో 25 సంవత్సరాలలోపు తక్కువ వయస్సు ప్రతి డిప్లొమా లేక డిగ్రీ హోల్డర్‌కు అప్రెంటిస్‌షిప్ శిక్షణకు లక్ష రూపాయలసాయం, 30 ఏళ్లలోపు యువత స్టార్టప్‌లకు నిధులకోసం రూ.5వేల కోట్లతో కార్పస్‌ఫండ్ ఏర్పాటు, పేపర్‌లీకేజీల నివారణకు ప్రత్యేక చట్టం, మహిళలకోసం నిరుపేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి ఒక లక్ష సాయం వంటి 25 హామీలపై చర్చించి తుదినిర్ణయం తీసుకున్నారు. హిస్సేదారి న్యాయ్‌కింద సామాజిక ఆర్థిక అంశాలతోపాటు కులాల ఆధారంగా జనగణన, రాజ్యాంగ సవరణతో ఎస్సీ,ఎస్టీ ఓబిసిలకు ప్రస్తుతం ఉన్న 50శాతం గరిష్టపరిమితి తొలగింపు, జనాభాకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కోసం స్పెషల్‌బడ్జెట్, అటవీ హక్కుల వివాదాలకు ఏడాదిలోపు పరిష్కారం, గిరిజనసులు ఎక్కువ ఉన్న ప్రాంతాలను షెడ్యూల్ ఏరియాగా గుర్తింపు వంటివి ఉంటాయి. కిసాన్ న్యాయ్‌లో స్వామినాథన్ ఫార్ములకు పంటల గిట్టుబాటుధరకు చట్టబద్ధత, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు, పంటనష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు, రైతులకు లబ్ధికలిగేలా ఎగుమతుల విధానం, వ్యవసాయ ఇన్‌పుట్స్‌పై జీఎస్టీ మాఫీలు ఉంటాయి. ఇక శ్రామిక్ న్యాయ్‌కింద రైట్‌టు హెల్త్‌చట్టం, రోజుకు 400 రూపాయల కనీస వేతనం, ఉపాధి హామీపథకంలోకూడా పెంపు, పట్టణప్రాంతాల్లో ఉపాధి హామీ, అసంఘటిత రంగ కార్మికులకు జీవితబీమా, ప్రమాదబీమా అమలు, ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాలు నిలుపుదల ఉంటాయి. యువన్యాయ్‌కింద 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలభర్తీ, యువతకు ఏడాది అప్రెంటిస్‌షిప్ ఏడాదికి లక్ష, పేపర్‌లీకేజీ కఠిన చట్టం, గిగ్ వర్కర్ల సామాజికభద్రత, యువత స్టార్టప్‌కోసం ఐదువేలకోట్లు కార్పస్ ఉంటుందని కాంగ్రెస్ ప్రకటించింది. నారీ న్యాయ్‌కింద ప్రతి పేదకుటుంబంలో మహిళకు ఏడాది లక్ష ఆర్థికసాయం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, ఆశ, అంగన్‌వాడి, మిడ్‌డే మీల్ వర్కర్లకు ఇచ్చే జీతంలో కేంద్రం వాటా రెట్టింపు మహిళల హక్కుల రక్షణకోసం ప్రతిగ్రామంలో అధికారి మైత్రి ఏర్పాటు, వర్కింగ్ మహిళలకోసం సావిత్రిబాయి పూలే పేరుతో హాస్టళ్లపెంపు ఉంటాయి.

# ఎకరాకు పరిహారం రూ.10వేలు ఇవ్వండి

>> పట్టడం లేదన్నారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్)లో ఆయన పోస్ట్ చేశారు. గతంలో ఆకాల వర్షాలకు రైతులు నష్టపోతే అప్పటి సిఎం కెసిఆర్ ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ఇచ్చారు. వడగళ్ల వానతో ఆదిలాబాద్,నిజామాబాద్,కామారెడ్డి,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,మెదక్,సిద్దిపేట,రంగారెడ్డి తదితర జిల్లాల్లో పంట నష్టం అంచనా వేయాలి. వర్షంతో వరి,మొక్క జొన్నతో పాటు మామిడి సహా మరికొన్ని ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ప్రకటించాలని, ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు జిల్లాల్లో కురిసిన వడగళ్ల వర్షం వల్ల నష్టపోయిన బాధితులకు అండగా నిలవాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులను ఆదేశించారు. వడగళ్ల బీభత్సంపై ఢిల్లీ నుంచి మంగళవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. బాధితుల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారిలో ధైర్యం నింపాలని ఇందుకోసం యుద్ధం ప్రాతిపదికన ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. పార్టీ నుంచి సహాయం అందించి ప్రజలకు అండగా నిలవాలన్నారు. ప్రజాప్రతినిధులు మున్సిపల్,రెవెన్యూ అధికారులతో మాట్లాడి తక్షణ సహాయం అందించాలని కోరారు. భారీ వర్షానికి కూలిన పాత ఇళ్లను పరిశీలించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే హరీశ్‌రావు రెవెన్యూ,వ్యవసాయ, ఉద్యానవన శాఖ, విద్యుత్,మున్సిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి సిద్దిపేట పట్టణంలో చెట్లు,పలు రోడ్లు దెబ్బతినడం, అక్కడక్కడ విద్యుత్ స్థంభాలపై వైర్లు కింద పడ్డాయని పేరొనకన్నారు. మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటించి బాధితుల వద్దకు వెళ్లి వారిని పలకరించి ఆదుకోవాలని సూచించారు.

# 'ఇండో స్పిరిట్'లో 33% వాటా సంగతేమిటి?

>> అసంపూర్ణంగా వుందని సుప్రీం కోర్టు మంగళవారం ఉదయం పరిశీలించిన తరువాత చెప్పడంతో దీనిని వెనక్కు తీసుకున్నారు. అనంత రం కవిత తరపున ఆమె న్యాయవాది మరో పిటిషన్ దాఖలు చేశారు. లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు విషయంలో ఈ డీ అధికారులు చట్టాలను పాటించలేదని ఆ పిటిషన్‌లో వుంది. నళిని చిదంబరం విషయంలో ఈడీ అధికారులు వ్యవహ రించినట్లుగానే కవిత విషయంలోనూ వ్యవహ రించి వుంటే బాగుండేదని న్యాయవాది తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఈడీ అధికారులు ఉల్లంఘించారని, చట్టపరమైన ప్రక్రియను అనుసరించకుండా ఏకప క్షంగా వ్యవహరించారని కవిత తరపు న్యాయవాది ఆరోపించారు. పిఎంఎల్‌ఏ సెక్షన్ 19 ప్రకారం మహిళల విషయంలో పాటించాల్సిన నిబంధనలను కవిత విషయం లో ఈడీ పాటించలేదని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈడీ పిటిషన్‌ను రద్దు చేయడంతో పాటు కవితను బేషరతుగా విడుదల చేయాలని న్యాయవాది కోరారు. ఈ డీ అధికారులు ఏనాడు చట్టాన్ని అమలు చేయలేదని, వారంతా తమ ఇష్టానుసారం వ్యవహరించారని ఆయన ఆరోపించారు. కవిత తన తల్లిని కలిసేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె తరపు న్యాయవాది కోరగా అందుకు సుప్రీం కోర్టు అంగీకరించింది.

**లిక్కర్ స్కాంలో కవిత నిందితురాలే..సుఖేష్ చంద్రశేఖర్ వెల్లడి**

కాగా లిక్కర్ స్కాంలో కవిత అరెస్టుపై తీహార్ జైల్లో వున్న చీటర్ సుఖేష్ చంద్రశేఖర్ మంగళవారం నాడు స్పందించాడు. తన న్యాయవాది ద్వారా ఒక లేఖను విడుదల చేస్తూ లిక్కర్ స్కాంలో కవిత పాత్ర వుందని తాను చాలాకాలం క్రితమే చెప్పానని, నేడు ఇది నిజం అయ్యిందని తెలిపాడు. ఈ కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా నిందితుడేనని, ఆయన కూడా త్వరలో అరెస్టవడం ఖాయమని సుఖేష్ తెలిపాడు. ఇంతకాలం తాను అమాయకురాలినని, బాధితురాలినని చెబుతూవచ్చిన కవిత ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని అతను ప్రశ్నించాడు. కవిత ఇప్పటికైనా వాస్తవాలు వెల్లడించి, ఇందులో ఎవరి పాత్ర ఏమిటనే దానిపై మీడియాకు చె ప్పాలని అతను కోరారు.



మంగళవారం న్యూఢిల్లీలో సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే, రాహుల్, కెసి వేణుగోపాల్

# సిఎఎపై 'స్టే'కు సుప్రీం నో

>> పిటిషన్లు, 20 ఇంటెరిమ్ అప్లికేషన్లపై సుదీర్ఘ పరిశీలన చేసి అఫిడవిట్ దాఖలుచేయాల్సి ఉందని అందుకు సంబంధించి నాలుగు వారాలు గడువు అవసరం అవుతుందన్నారు. చీఫ్‌జస్టిస్ డా.డిఐ చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతోకూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారణఖు స్వీకరించింది. కేరళ కేంద్రంగా ఉన్న రాజకీయ పార్టీ ఇండియన్‌యూనియన్ ముస్లింగ్ లీగ్, ప్రతిపక్ష నాయకులు జైరామ్‌రమేష్, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మహువా మొయిత్రాలు ఈ పిటిషన్లు దాఖలుచేసారు. ఈకేసును వచ్చేనెల తొమ్మిదవ తేదీకి బెంచ్ వాయిదా వేసింది. మరింత గడువు కోరడాన్ని పిటిషనర్లు విభేదించనప్పటికీ అప్పటివరకూ సిఎఎ అమలును నిలిపివేయాలని చేసిన విజ్ఞప్తికి కోర్టు స్పందించలేదు. ఈ చట్టం ముస్లిం జాతికి వ్యతిరేకంగా అమలవుతోందని అన్నారు. అయితే స్టే ఇచ్చేందుకు మాత్రం సుప్రీం బెంచ్ నిరాకరించింది. 2019లో పార్లమెంటు ఈ బిల్లును క్లియర్‌చేసింది. అప్పటినుంచే లెక్కలేనన్ని పిటిషన్లు సవాల్‌చేస్తూ దాఖలయ్యాయి. నాలుగేళ్ల తర్వాత ఇపుడు హడావిడిగా అమలుకు తెచ్చారని, ఈచట్టం కింద నిబంధనలు ఆరునెలల్లోపు రూపొందించాల్సి ఉందని, ఇపుడు ఎవరైనా పౌరసత్వం పొందినట్లయితే తిరిగి రద్దుచేయడం కష్టం అవుతుందని న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు. 2019లో ఈ బిల్లు ఆమోదం పొందేనాటికి ఎలాంటి నిబంధనలను రూపొందించలేదని, అందువల్ల స్టేను ఇవ్వలేదని ఇపుడు కూడా అదేపరిస్థితి ఉన్నందున అమలయి పౌరసత్వం వస్తే తిరిగి రద్దుచేయడమే కష్టమని, అందువల్ల సుప్రీం ఉత్తర్వులు వచ్చేంతవరకూ అమలును వాయిదా వేయాలనికోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలకోసమే ఈ బిల్లును వాయిదావేస్తూ వచ్చారని, ఇపుడు ఎన్నికల సమయంలో హడావిడిగా అమలుకు తెచ్చారని మహువా మొయిత్రా ఆరోపించారు.వారిని ఎంత గడువైనా తీసుకోనీయండి ఈలోపు పౌరసత్వ చట్టం మాత్రం అమలుకాకుండా తాత్కాలి ఉత్తర్వులు జారీచేయాలనికోరారు.

# భారీగా 'నాబార్డు' సాయం

>> రుణాలు మంజూరు చేశాయి. అయితే దాదాపు అన్ని బ్యాంకుల్లో దాదాపు 60 శాతం మేర పంట రుణాలను బుక్ అడ్జెష్‌మెంట్లు చేస్తున్నాయి. పాత రుణాలు చెల్లించినట్లు, తిరిగి వారికి కొత్త రుణాలు ఇచ్చినట్లు రికార్డులను మాయాజాలం చేస్తున్నాయి. ఈ విధంగా బ్యాంకులు, సహకార సంఘాలు వడ్డీలు కట్టించుకుని పాత రుణాలను చెల్లించినట్లుగా రెన్యువల్ చేసి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు రికార్డులను తారుమారు చేస్తుండటంతో వార్షిక ప్రణాళికలో రుణాల శాతం పెరుగుతోంది తప్ప వాస్తవంగా క్షేత్ర స్థాయిలో రైతులకు కొత్తగా రుణాల మజూరు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి.

## వారం - వర్జ్యం

తేదీ: 20-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి రా 2:24 , పుష్యమి రా 10:37
వ,రా 12:55 -2:42,
దు:ఉ 11:59 - 12:47,
శుభ సమయం ఉ.9:10-9:40,
రాహుకాలం - మ. 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం**: క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. పనులు నిదానం పూర్తి చేస్తారు.

**వృషభ**:పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మిథునం**: దూరపు ప్రాంతపు బంధువుల నుండి శుభవార్త వింటారు.కార్య జయం కలుగును.

**కర్కాటకం**: అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు. సోదరులతో కలహాలు.

**సింహం**: వృత్తి, వ్యాపారాలలో లాభాలు స్వల్పమే. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**కన్య**: ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. పనులలో విజయం సాధిస్తారు.

**తుల** : కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించండి.

**వృశ్చికం**:ఆస్తి వివాదాలు మళ్లీ మరుగున పడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**ధనుస్సు**: పుకార్లకి బానిస అవుతారు.రాజకీయ పైరవీలు లభిస్తాయి.

**మకరం** :ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం**:పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మీనం**: సంతానానికి నూతన విద్యావకాశాలు కలిసి వస్తాయి. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## కొత్త గవర్నర్‌గా రాధాకృష్ణన్

>> 10.55 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు.. నూతన గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రోటోకాల్ విభాగం,గవర్నర్ కార్యాలయ అధికారులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. బుధవారం ఉదయం 11.15 గంటలకు రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. రాజ్‌భవన్ వేదికగా కార్యక్రమం జరగనుంది. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ప్రమాణం చేయించనున్నారు. మరోవైపు తెలంగాణ గవర్నర్‌తో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించటం పట్ల జార్కండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఎక్స్ వేదికగా స్పందించారు. తనపై నమ్మకంతో అదనపు బాధ్యతలు అప్పగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వడగళ్ల వాన బీభత్సం

>> నాయకులు కన్నమేని చక్రధర్ రెడ్డి, జడ్పీటిసి గుండం నర్సయ్య, మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా నష్టపోయిన పంటలను కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్ రావు, సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. వెంటనే ప్రభుత్వం నష్టపోయిన పంటలపై అంచనా వేయించి రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతుడు ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన గోపి, మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు వరి వెంకటేష్ నష్టపోయిన పంటలను పరిశీలించి, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా భారీ వర్షాలతో విరిగిపోయిన విద్యుత్ స్థంబాలను, విద్యుత్ తీగలకు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి యుద్ధప్రాతిపదికన మంగళవారం పనులు చేయించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

## నకిలీ మహిళా ఎస్ఐ అరెస్టు

### పోలీసుల అదుపులో మాళవిక



**నార్కట్‌పల్లి, మార్చి 19, ప్రభాతవార్త:** పెళ్లి సంబంధం కోసం అబ్బాయి తరపు వాళ్లు చేసిన విచారణతో బయట పడ్డ నకిలీ మహిళా ఎస్సై ఉదంతం. 2018లో ఆర్పీఎఫ్ ఎస్సై పరీక్ష వ్రాసిన నార్కట్‌పల్లికి చెందిన మాళవిక అన్ని పరీక్షలలో అర్హత సాధించినప్పటికీ మెడికల్ చెకప్‌లో దృష్టి లోపం కారణంగా ఉద్యోగం సంపాదించలేకపోయింది కానీ అప్పటికే తాను ఎస్సైగా ఉద్యోగం సాధించబోతున్నట్లు తల్లిదండ్రులు, బంధువులందరికీ చెప్పుకుంది. ఉద్యోగం సాధించలేకపోయానని తెలిస్తే ఎక్కడ తన పరువు పోవడంతో పాటు తల్లిదండ్రులు బాధపడతారోనని నకిలీ అవతారమెత్తింది. ఎస్సై యూనిఫార్మ్ కుట్టించుకుని, ఐడి కార్డు చేయించి ఎస్సైగా చలామణి అయ్యింది. కేవలం కుటుంబం వరకే తన అబద్ధం ఉంటే బాగుండు కానీ తన అబద్ధాన్ని నిజంగా చలామణి చేయడానికి వెనకాడలేదు. శంకర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్నట్లుగా నమ్మించిన మాళవిక నార్కట్‌పల్లిలో ఎస్సైగా చలామణి అయ్యింది. యునిఫాంలోనే ఆలయాల్లో విఐపి దర్శనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళడం , పనులు చేయించడం వంటివి చేయడంతో పాటు ఇన్స్‌టాగ్రామంలో యునిఫాంతోనే రీల్స్ కూడా చేసింది. ఆఖరికి పెళ్ళి సంబంధం చూసేందుకు కూడా యూనిఫాంలోనే వెళ్ళింది. కాగా తాజాగా పెళ్ళి సంబంధం చూసిన వారి ఇంటి వారు ఆమె గురించి తెలుసుకోడానికి తమ సమీప బంధువులతో పై అధికారులను సంప్రదించగా అక్కడా మాళవిక మోసం బయటపడింది. దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నేరాలను అరికట్టే పోలీసు వృత్తినే అడ్డు పెట్టుకుని నకిలీ ఎస్సైగా చలామణి అయ్యి ప్రజలను మోసం చేసిన మాళవికకు తగిన శిక్ష పడడంతో అందరికీ మరోమారు ఎవరు ఎంతటి సాహసానికి ప్రయత్నించరని పలువురు అభిప్రాయపడ్డారు.

17 పార్లమెంటు స్థానాలకు

## బిజెపి ఎస్సీ మోర్చా ఇన్‌చార్జిల నియామకం

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలకు సంబంధించి 17 స్థానాలకు ఎస్సీ మోర్చా ఇంచార్జ్‌లను మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియమించారు. ఈమేరకు రాష్ట్ర సెక్రటరీ ఉమాశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. 17 పార్లమెంటు స్థానాలకు ఎస్సీ మోర్చా ఇంచార్జ్‌లతో పాటు జోనల్ ఇంచార్జ్‌లను నియమించారు.

ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీం నగర్, నిజామబాద్, జహీరాబాద్, మెదక్‌కి జోనల్ ఇంచార్జ్‌గా రాష్ట్ర జనరల్ సెక్రటరీ శంకర్, మల్కాజిరిగి, సికింద్రాబాదద్, హైద రాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌కు జనరల్‌సెక్రటరీ కిరణ్, నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబుబాబాద్, ఖమ్మంకు మొగలయ్యలను నియమించారు.

# తాగునీటి అవసరాలకు ఇబ్బందులు లేవు

## రిజర్వాయర్లలో సరిపడా నీరు నిల్వలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రిజర్వాయర్‌లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి అవసరాలకు ఎవిధమైన ఇబ్బందులు లేవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబందిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పంచాయతీరాజ్ కమిషనర్‌న అనితా రామచంద్రన్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డిలు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టి, తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో ఏవిధమైన ఆందోళనలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీటి లభ్యత, వేసవి కాలంతో తాగునీటి సరఫరాకు తీసుకున్న చర్యలపై సంబంధిత శాఖ కార్యదర్శులతో సమీక్షించారు.

**పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ**
**జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్**

ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న పదవి తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌తో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. డిజిపి రవిగుప్తా, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేనలు ఈ టెలికాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎస్‌ఎస్‌సి పరీక్షలు మొదలై రెండు రోజులు అయ్యాయని, మిగిలిన పరీక్షలను కూడా ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్‌లు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు ప్రతి కేంద్రం వద్ద కనీసం ఒక కానిస్టేబుల్, హోంగార్డులను నియమించినట్లు తెలిపారు. పరీక్ష పేపర్లను తేవడం తిరిగి పోస్టాఫీసుకు తీసుకుని వెళ్లేటప్పుడు తగిన బందోబస్తు ఉండాలన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ, పోలీసు అధికారులు తగు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం వల్ల జిల్లా కలెక్టర్లను అధికారులను సిఎస్ అభినందించారు.

## బ్రిటన్ పిఎం రిషిసునాక్‌తో యుఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా భేటీ



**లండన్, మార్చి 19:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునక్‌తో జరిపిన భేటీ రాజకీయవర్గాల్లో సంచలనం కలిగించింది. బ్రిటన్ పర్యటనకువెళ్లిన బరాక్ ఒబామా ప్రధాని రిషిసునక్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. అంతర్జాతీయ వ్యవహారాలపైనే ఎక్కువ చర్చలు జరిగాయి. కృత్రిమమేధ కూడా వీరి చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని ఒబామా తనఫౌండేషన్ తర పున కొనసాగిస్తున్న పనులకు సంబంధించి లండన్‌కు వచ్చారని సునాక్ అధికారప్రతినిధి తెలిపారు. ఒబామా రాక బ్రిటన్ ప్రధానికి ఎంతో సంతోషం కలిగించిందని, ఒబామా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం పట్ల హర్షం ప్రక టించారు. విదేశీ ఉపకార వేతనాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను ఒబామా ఫౌండేషన్ పర్యవేక్షిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌తో మొట్టమొదటిసారిగా బరాక్ ఒబామా భేటీ జరిగిందని బ్రిటన్ పరిశీలకులు చెపుతున్నారు. రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా పనిచేసి శ్వేతసౌధం వీడిన తర్వాత మొట్టమొదటిసారిగా బ్రిటన్ ప్రధానమంత్రిని కలిసారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. అంతకు ముందు కూడా 2016 ఏప్రిల్‌లో అప్పటి ప్రధాని డేవిడ్ కేమరూన్‌ను కూడా కలుసుకున్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో నెలకొన్న వివిధ సంక్షోభాలపై ఒబామా కూడా సునక్‌కు కొన్ని సూచనలిచ్చారని తెలుస్తోంది. 2023 మధ్యస్తంనుంచి బ్రిటన్ మాంద్యంలో కొనసాగుతోంది. యుకెలో జీవనవ్యయం తగ్గించడం, ద్రవ్యోల్బణం తగ్గించడం వంటి చర్యలపై దృష్టి పెట్టినట్లు సునక్ ప్రతినిధి చెప్పారు. 2025 జనవరిలో బ్రిటన్ మరోసారి సాధారణ ఎన్నికలకు వెళుతున్నది. ఈలోపే సునక్ తన పాలనా పటిమను నిరూపించుకోవాల్సి ఉంటుంది.

మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

## 17మంది గద్వాల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**గద్వాల ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:** మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో గద్వాలకు మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో 17 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గత ఎన్నికల ముందు నుంచి గద్వాల పురపాలక సంఘం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాలుగు నెలల తరువాత ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరిపోయారు. 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరికకు గత రెండు రోజుల రంగం సిద్దం చేసుకున్నారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు 15 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్, ఇద్దరు బిజెపి కౌన్సిలర్‌లు మంత్రి సమక్షంలో చేరిపోయారు.

చైర్మన్ బిఎస్ కేశవ్ 28వ వార్డు, 3వ వార్డు గిరిజబాయ్, 15వ వార్డు బంగి ప్రియాంక 16వ సింగిరెడ్డి అనిత, 18వ వార్డు నరహరి గౌడ్, 20వ వార్డు మహేశ్వరి, 22వ వార్డు నాగరాజు, 25వ వార్డు మహేశ్ కుమార్, 26వ వార్డు కోరిలక్ష్మి, 32వ వార్డు కృష్ణ, 37వ వార్డు బుక్క శ్వేత, 24వ వార్డు శ్రీనివాసులు, 29వ వార్డు అరుణలు బిఆర్ఎస్ నుండి మంత్రి సమక్షంలో చేరారు.

## మైనర్‌కు బైక్ ఇచ్చిన తండ్రికి జైలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** మైనార్టీ తీరని కుమారుడికి బైక్ ఇచ్చిన తండ్రికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. ఈ నెల 8న హనుమకొండ తెలంగాణ జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ చిన్న గూడూరుకు చెందిన 14 ఏళ్ల అబ్బాయి బైక్ నడుపుతూ పట్టుబట్టారు. బాలుడికి వాహనం ఇచ్చిన కారణంగా తండ్రికి సురేష్‌కు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. రెండు రోజుల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి వీరస్వామి తీర్పునిచ్చారు.

# లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో రాజీపడొద్దు

### క్షేత్రస్థాయి పోలీసులతో సిటీ కొత్వాల్ సమీక్ష



లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై క్షేత్రస్థాయి పోలీసులతో సిటీ కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వ హిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** వచ్చే మే నెలలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయి పోలీసులతో సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా ఆయా ప్రాంతాల పోలీసులు తమ తమ పోలీసు స్టేషన్లు, చెక్‌పోస్టుల నుంచి పాల్గొన్నారు. కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయిల సిబ్బంది ఈ సమీక్షలో నేరుగా కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎక్కడా రాజీపడరాదని, అన్నీ నిబంధనల మేరకే జరగాలని ఆదేశించారు.

ఎన్నికలకు ఇంకా కొంత సమయం వున్నా ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. చెక్‌పోస్టులు ఏర్పాటయినందున ఇక్కడ తనిఖీలు పక్కాగా జరగాలని, ఎలాంటి అ నుమానిత వస్తువులు వున్నా వెంటనే జప్తు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎ న్నికల వేళ లైసెన్స్ కలిగిన ఆయుధాలను వెంటనే వాటి యజమానుల నుంచి స్వాధీనం చేసుకోవాలని, అక్రమంగా వీటిని ఎవరు వాడకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు.

ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించే నాయకులు ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించకుండా చూడాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణ సాఫీగా సాగేందుకు ఇ ప్పటికే కొంతమేర కేంద్ర బలగాలు రంగంలో దిగాయని ఆయన తెలిపారు. ఎన్నికల నాటికి మరిన్ని బలగాలు వస్తాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్‌తో పాటు జాయింట్ పోలీసు కమిషనర్ (సమన్వయం) పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్నారు. ఆ యా ప్రాంతాల డిసిపిలు, ఇతర అధికారులు తమ తమ కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

## 'రజాకార్'కు వినోద పన్ను మినహాయిపు ఇవ్వండి

### పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఈ సినిమాను చూపించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ లేఖ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రజాకార్ల రాక్షస సినిమాకు వినోదపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, పాఠశాల, కళాశాల విద్యార్తులకు ఈ సినిమా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిజెపి బండి సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు సిఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాసారు. రజాకార్ల రాక్షస పాలనలో తెలంగాణ ప్రజలు పడిన బాధలను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా రజాకర్ అన్నారు. నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించేందుకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని అద్భుతంగా తెరపై చూపించిన సినిమా ఇది అన్నారు. నాటి వాస్తవాలను నేటి తరానికి తెలియజేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని అవరోధాలు కల్పించినా వాటిని అధిగమించి సినిమాను అత్యద్భుతంగా తీసిన దర్శక, నిర్మాతలతో పాటు సినిమా యూనిట్‌ను అభినందించడంతో పాటు ప్రభుత్వ పరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీని ద్వారా ప్రజల్లోకి మంచి సందేశం పంపినట్లు అవుతుందన్నారు. ఎన్నో ఆటుపోట్లను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని నిర్మించిన రజాకార్ సినిమాకు వినోదపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా థియేటర్‌లలో ప్రత్యేక షో వేసి ఈ సినిమాను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించాలన్నారు. తద్వారా నాటి మహనీయులను స్మరించుకోవడంతో పాటు వారి పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఇంతటి చారిత్రాత్మక నేపథ్యం ఉన్న రజాకర్ సినిమాను థియేటర్‌లలో ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేందుకు యత్నిస్తున్న విషయం మా దృష్టికి వచ్చిందని, ఈవిషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు. ఇలాంటి సందేశాత్మక సినిమాలను ఎక్కువ థియేటర్‌లలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# వర్ధన్నపేట ప్రజలకు అందుబాటులో ఉంటా

### మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ వరంగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్యలతో కలిసి ముఖ్య అతిథిగా కడియం పాల్గొని మాట్లాడుతూ వర్ధన్నపేట నా సొంత నియోజకవర్గం అయినా ఇన్ని రోజులు కార్యకర్తలకు దగ్గరగా రాలేకపోయాను. పార్టీ కట్టుబాట్లకు కట్టుబడి దూరంగా ఉన్నానని, ఈ రోజు నా కూతురుకు ఓటు వేయమని అడగడానికి మీ ముందుకు రాలేదని, నా పార్టీ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించేందుకు వచ్చానన్నారు. కడియం శ్రీహరి వర్ధన్నపేట ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ అవసరాలను బట్టి కార్యకర్తల అవసరాలను బట్టి ఎక్కడికైనా రావడానికి సిద్దంగా ఉంటానన్నారు. ఆరూరి రమేష్‌కు పార్టీ చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిందన్నారు. గడిచిన పదేండ్లలో పార్టీని కొంత నిర్లక్ష్యం చేసిన మాట వాస్తమే. పార్టీ నిర్మాణంలో జరిగిన పొరపాట్లను సవరించుకుందామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఖచ్చితంగా ఎగిరేది గులాభి జెండానే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో అసలు హామీలే నెరవేరలేదన్నారు. నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమన్నారు. నేను ఎవరికి మోసం చేయలేదన్నారు. ఎవరికి ద్రోహం చేయలేదన్నారు. నేను ఎంత నిజాయితీగా పనిచేసానో నా బిడ్డ కూడా అంతే నిజాయితీగా పనిచేస్తుందన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అన్ని వేళలా అందుబాటులో ఉంటామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి నేను ఇంచార్జిగా ఉంటానన్నారు. త్వరలోనే నియోజకవర్గ కమిటీ వేసుకుందామన్నారు. పార్టీని కాపాడుకుందా. కార్యకర్తలను కాపాడుకుందామన్నారు. అందరు కలిసి కట్టుగా చేసి గులాభి జెండాను ఎగురవేద్దామన్నారు.

## బిఆర్ఎస్‌కు మహారాష్ట్ర జనరల్ సెక్రటరీ రాజీనామా

### ఎన్సీపిలో చేరిక, బిఆర్ఎస్‌కు భారీ షాక్

కారు దిగుతున్న నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** బిఆర్ఎస్‌ను కష్టాలు వీడటం లేదు. ఓవైపు తెలంగాణలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతుంటే... పక్క రాష్ట్రం మహారాష్ట్రలోనూ బిఆర్ఎస్ నేతలు కారు దిగి వేరు పార్టీలో చేరుతున్నారు. తాజాగా మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మాణిక్‌రావు కదం బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు కారు దిగి వెళ్లిపోతున్నారు. మాణిక్‌రావు కదం మహారాష్ట్రలో ప్రముఖ నాయకుడిగా ఉన్నారు. గతంలో కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి... జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదటగా మహారాష్ట్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలో పలు పార్టీల నాయకులను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కాగా, మహారాష్ట్ర నేతలు కెసిఆర్ వైఖరిపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్‌ను వీడిన మాణిక్‌రావు కదం అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరారు. ఆయనకు ఎన్సీపీ రైతు సంఘం అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చింది. మాణిక్‌రావు కదంతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కూడా ఎన్సీపీలో చేరారు. ఈమేరకు వారు బిఆర్ఎస్ అధినాయకత్వానికి లేఖ రాశారు. తాము తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం

### 14 ఎంపి సీట్లు గెలుచుకుంటాం : ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ జి.చిన్నారెడ్డి

### కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పరంపర



**హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డా.జిల్లెల చిన్నారెడినడ అన్నారు. తెలంగాణలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికల పరంపర అప్రతిహాతంగా కొనసాగుతూనే ఉంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌కు తాకిడి పెరిగింది. మంగళవారం వేర్వేరు సంఘటనలలో గాంధీభవన్‌లో తెలంగాణ ప్లానింగ్ కమిషన్‌వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ల సమక్షంలో బిఆర్ఎస్, బిజెపి నుంచి నాయకులు వచ్చిచేరారు. తెలంగాణ ప్లానింగ్ కమిషన్ వైస్‌చైర్మన్ గాంధీభవన్ మెట్లపై గొంటి విక్రమ్‌యాదవ్, మారమానిశ్రీశైలం యాదవ్, బైకనిశ్రీశైలం యాదవ్, సల్మాన్‌రాజ్ , ప్రేమ్ పద్మారావు, ప్రసాద్, జగన్నాథం వినయ్ బిఆర్ఎస్ నాయకులను చేర్చుకున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం చెందిన మజ్లిస్ అభ్యర్థిగా శాసనసభకు గొంటి విక్రమ్‌యాదవ్ పోటీచేవరారు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున చేరినారు. ఈ సందర్భంగా చిన్నరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 14ఎంపిలు గెలుచుకోవడం ఖాయమని అన్నారు. వందరోజుల రేవంత్‌రెడ్డి పాలనకు తెలంగాణ ప్రజలు నీరాజనం పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ సమక్షంలో బిజెపి నాయకులు గణేష్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ దందా పేరిట గొలుసుకట్టు వ్యాపారం

### రూ.500 కోట్లు సేకరించి దంపతుల పరార్

### కమీషన్‌కు ఆశపడి మోసపోయిన బాధితులు.. కేసు నమోదు



లక్ష్మీనారాయణ, జ్యోతి దంపతులు (ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 19, ప్రభాతవార్త :** రియల్ ఎస్టేట్ దందా పేరుతో ప్రజల నుంచి కోట్ల రూపాయలు సేకరించి అమా యకులను మోసంచేసి పరారైన ఒక రియల్ ఎస్టేట్ సంస్థ ఉదం తం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ నల్లచెరువు వద్ద ఉన్న ఓ భవనంలో జెవి రియల్ ఎస్టేట్ బిల్డర్స్ పేరుతో ఎపిలోని కర్నూల్‌కు చెందిన వేలూరి లక్ష్మీనారాయణ, జ్యోతి మూడేళ్ల క్రితం ఒక సంస్థను ఏర్పాటు చేశారు. జనగామ, వడ్లకొండ, యాదాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఫామ్‌ల్యాండ్ పేరుతో వ్యాపారం ప్రారంభించారు. తాము వెంచర్లు వేశామని, పెట్టుబడులు పెడితే నెలనెల వడ్డీ ఇస్తామని, అసలు మొత్తం కూడా వెనక్కి వచ్చేస్తుందని ప్రజలను నమ్మించారు.

ఉప్పల్‌కు చెందిన గందె రాజు మొదట్లో రూ.4లక్షలు ఇందులో పెట్టుబడి పెట్టారు. ఆయన పేరుతో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేయించారు. అంతేకాకుండా ఆయనకు నెలకు రూ.7వేల చొప్పున లాభాలు పేరిట అతని బ్యాంక్ ఖాతాలో జమచేశారు. అలా కొద్ది నెలలు గడిచిన తర్వాత వడ్డీ వస్తున్నదన్న ఆలోచనతో అతను మరో 18లక్షలు అదే సంస్థలో పెట్టుబడి పెట్టారు. ఇదిలా ఉంటే పెట్టుబడులు పెట్టిన వారిని బ్యాంకాక్, దుబాయ్ వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి మరింత నమ్మించారు. పెట్టుబడి పెట్టిన వారు మరికొందరిని చేర్పిస్తే కమీషన్లు ఇస్తామని జ్యోతి, లక్ష్మీనారాయణ నమ్మించారు. తన బంధుమిత్రుల నుంచి రూ.2.5 కోట్లు మేర పెట్టుబడులు పెట్టించారు. ఈ తతంగాన్ని గొలుసుకట్టు స్కీమ్‌గా మార్చివేశారు. ఈ సంస్థలో 7వేల మందికిపైగా పెట్టుబడులు పెట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పెట్టుబడులు పెట్టినవారి ఖాతాలోకి ఈ నెల నగదు జమ కాకపోవడంతో బాధితులు జెవి డెవలర్స్ సంస్థకు వెళ్లారు. వారం రోజులుగా ఆ కార్యా లయానికి తాళం ఉండడంతో నిర్వాహకులు సంస్థ వద్దకు వెళ్లగా తాళం వేసి ఉన్నట్లు తెలిపారు. దీంతో తాము మోసపోయినట్లు గమనించిన బాధితులు ఉప్పల్ పోలీసులను ఆశ్రయించారు. సోమవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 20లోగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లిస్తాం

### యూనియన్ ప్రతినిధులకు ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కర్ణన్ హామీ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఈనెల 20వ తేదీ వరకు చెల్లిస్తామని ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కర్ణన్ హామీ ఇచ్చారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తెలిపారు. ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాన్ని వెంటనే చెల్లించాలనీ లేనిపక్షంలో ఈనెల 22 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ఏఐటీయూసీ సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కర్ణన్ ఈమేరకు హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణలోని ఎన్‌హెచ్‌ఎం మిషన్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.380 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించాలని ఆయన కమిషనర్‌ను కోరారు. మార్చి 7న రాష్ట్రవ్యాప్తంగా డీఎంహెచ్‌వో కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందనీ, అయినప్పటికీ నేటికీ కేంద్రం విడుదల చేయాల్సిన నిధులు విడుదల చేయకుండా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వమైనా దీనిని సరిచేసి కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ హామీ ఇచ్చిన ప్రకారం ఈనెల 20లోగా జీతాలు విడుదల చేయాలనీ, లేనిపక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు వెళతామని ఈ సందర్భంగా నరసింహ స్పష్టం చేశారు.

వార్త

మనిషి ఆకలితో ఉన్నప్పుడు, అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న మందులు

ప్రజలు తమకోసం తమకుతామే ఎన్నుకునేది ప్రజాస్వామిక ప్రభుత్వం. దాని లక్ష్యం ప్రజా సంక్షేమం. సంక్షేమం అంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడం.కనీస అవసరాల్లో తిండి,గుడ్డ,గూడుతోపాటు విద్య, వైద్యం తదితర అంశాలు అన్నీ కలిసి ఉన్నాయి. ప్రజలందరికీ జీవించేహక్కు కల్పించేది భారత రాజ్యాంగం. దాని అమలు బాధ్యత ప్రభుత్వాలపై పెట్టింది. కానీ దురదృష్టవశాత్తు మన పాలక పెద్దలు దాన్ని పూర్తిగా అమలు చేయలేకపోతున్నారు.ముఖ్యంగా వైద్యం విషయంలో పాలకులు కేటాయిస్తున్న నిధులు, తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం సంతృప్తికరంగా లేవు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ కనీస వైద్య అవసరాలు తీర్చలేని దుస్థితిలో ఉన్నాం. అందరికి వైద్యం అనేది కనుచూపుమేరలో కన్పించడం లేదు.మొన్న కరోనా రక్కసి విజృంభించిన సమయంలో మన వైద్యరంగం డొల్లతనం బయటపడింది. మందుల సంగతి దేవుడెరుగు.కనీస మౌలికవసతులు కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం. చివరకు ప్రాణవాయువును అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటనలు కోకొల్లలు. ఇప్పుడు భారత్‌లో నకిలీ,నాసిరకం మందులు విపరీతంగా చెలామణి అవుతున్నాయి. సంబంధిత అధికారులు దాడులు చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువచేసే ఈ నాసిరకం మందులు పట్టుకుంటున్నారు. అరెస్టులు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు. అయినా ఇవేమీ ఆగడంలేదు. కోర్టులకు వెళ్లి జరిమానాలు చెల్లించి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. మరొకపక్క భారత్‌లో ఇప్పటికీ నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్బైశాతం మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని కొందరు దళారులు పెద్దఎత్తున నకిలీ, నాసిరకం మందులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీ కావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు. అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న ఈ నకిలీ నాసిరకం మందులు నిరోధించడంలో అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. నకిలీ మందుల సమస్య భారత్‌కే కాదు ఇతర దేశాల్లోకి కూడా విస్తరించింది. ఇండియాతోపాటు మరికొన్నిదేశాల్లో అమ్ముడవుతున్న ఔషధాల్లో నకిలీల వాటా పదిన్నర శాతంపైగా ఉంటుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏడేళ్ల క్రితమే ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజారోగ్యాన్ని బలిపీఠంవైపు తీసుకువెళ్తున్న ఈ నకిలీ మందులు తక్షణం కట్టడి చేయాలని హెచ్చరించింది.క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ 'క్రిసిల్' గత యేడాది మరో సంస్థతో కలిసి ఒక నివేదికను వెలువరించింది. ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా తదితర పన్నెండు నగరాల్లో నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైన విషయాలను ప్రకటించింది. ఆయా నగరాల్లో అమ్ముడవుతున్న మందుల్లో ఇరవైశాతం నకిలీయేవనే విషయం పేర్కొంది. అంటే యేడాదియేడాదికి ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారం చాపకింద నీరులా విస్తరిస్తుందని ఈ అధ్యయనంతో బయటపడింది. మొన్న ఆ మధ్య ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇరవైఆరు లక్షల విలువ చేసే నకిలీ ఔషధాలను అధికారులు పట్టుకున్నారు. అంతకుముందు ఖమ్మం జిల్లాలో దాదాపు ఐదుకోట్ల రూపాయల విలువైన నాసిరకం మందులు పట్టుబడ్డాయి. హైదరాబాద్‌లో యంత్రాంగం నిర్వహించిన సోదాల్లో పదహారు రకాల రోగాలకు సంబంధించిన నకిలీ ఔషధాలను పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ మందుల జోరుఊపందుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఈనకిలీ వ్యాపారం ఆగడం లేదు.ప్రపంచవ్యాప్తంగా చెలామణి అవుతున్న నకిలీ, నాసిరకం ఔషధాల్లో మూడొంతులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భారత్‌కు సంబంధం ఉందనే విషయం అనేక అధ్యయనాల్లో బయటపడుతున్నట్లు చెబుతున్నారు. పట్టుబడుతున్నది, న్యాయస్థానాల వరకు వెళ్తున్నది, అమ్ముడవుతున్న నకిలీ మందుల్లో పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అంచనా వేస్తున్నారు. ప్రజారోగ్యంపై ఈనకిలీ, నాసిరకం మందులు ఎంతటి ప్రభావం చూపుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రజారోగ్యాన్ని కబళిస్తున్న ఈనకిలీ మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాలి. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ నకిలీ మందుల వ్యాపారులకు మరణశిక్షలు వేసే విధంగా చట్టాన్ని సవరించాలి.

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం.



టెరెన్స్

జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు.ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవాల్సిందే.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు



### నీటి కొరతను అధిగమించాలి

వేసవికాలంఆరంభంలోనే బెంగళూరు,హైదరాబాద్ వంటి మెట్రో పాలిటన్ నగరాల్లో నీటి సంక్షోభం పతాకస్థాయికి చేరుకుంది. భూగర్భజలాలు ఎప్పుడూ లేని విధంగా అడుగంటిపోయాయి. నగరాలు మొత్తం కాంక్రీట్‌మయం అయిపోయాయి. ఫలితంగా వర్షపునీరు భూమిలోకి ఇంక లేకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు. దీనితోపాటు నగరాల్లో ప్రణాళిక బద్ధంగా లేని భవనాల నిర్మాణం, నీటి లభ్యత ఉన్న చెరువులు, ఆక్రమణలకి గురికావడం, వర్షపు నీటిని భవిష్యత్‌లో ఎలా వాడుకోవాలో తెలియక నిరూపయోగంగా అలాగే వదిలి వేయడం కూడా నీటి కొరతకు కారణాలుగా చెప్పవచ్చును. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే వేసవి ముగిసేలోపు నీటి కొరత ఎలా ఉంటుందో ఊహించుకుంటుంటేనే భయం వేస్తోంది. ప్రభుత్వాలు ఈఅనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో నీటి సమస్యలు రాకుండా ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువుల తవ్వకం వంటి జలసంరక్షణ చర్యలు చేపట్టి భూగర్భజలాలని పెంచుకోవాలి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### వృధాగా ఆటస్థలాలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం చేసిన ఆటస్థలాలు వృధాగా ఉంటున్నాయి. వాటిలో కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద ఉపాధి హామీలో చెట్లు పెట్టించిన అది ఆదాయ వనరులుగా మారుతాయి. అంతేకాదు చిన్న గ్రామ పంచాయతీలకుఆయువుపట్టుగాఉంటుంది.అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ నిధులు అందక సంవత్సరంపైన అవుతుండడంతో గ్రామ పంచాయతీలు కునారిల్లుతున్నాయి. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రచార సాధనంలా రేడియో

గతంలో రేడియోలో పాటలు,నాటకాలు,హరికథలు, కళాకారులలో పరిచయ కార్యక్రమాలు, వ్యవసాయ కార్యక్రమాలు ప్రసారమవుతుండేవి.ఇప్పుడుకూడా ఈ కార్యక్రమాలన్ని ప్రసారమవుతున్నాయి. అయితే కార్యక్రమాల మధ్యలో నరేంద్రమోడీ గొంతు వినిపిస్తుంటుంది. పాడిందేపాట అన్నట్టుగా మోడీ తన పథకాల గురించి పదే,పదే చెప్పుకంటూ ప్రచారంచేసుకుంటున్నారు. మొత్తానికి రేడియో ప్రధానికి ఓట్లు రాల్చిపెట్టే సాధనంగా మారింది.

-మిథునం, హైదరాబాద్

### సోషల్ మీడియాలో భావ ప్రకటనా స్వేచ్ఛ

చెప్పేది మంచి అయినప్పుడు వినదగునెవ్వరు చెప్పిన అన్నది కరెక్టే. ద్వేషభావం, కోపం,బాధ కలిగించనివి, అసత్యాలు కానివి చెప్పడమైనా, వినడమైనా మంచిదే.కానీ నేడు ఆ సంస్కృతి కనపడడంలేదు. సెల్‌ఫోన్ విచ్చలవిడి వాడకం మొదలైన దగ్గర నుండిసంభాషణల విలువఅథఃపాతాళానికి దిగజారి ఉన్నావా? తిన్నావా? పడుకున్నావా? వృధా కాలయాపన జరుగుతోంది. వ్యక్తిగత విషయాలు వదిలేస్తే సామాజిక రాజకీయ విషయాలకు సంబంధించిన వితండవాదన, విపరీత ధోరణి, విశృంఖల సంభాషణలు, వినలేని, రాయలేని మాటలతో కొత్త పుంతలు తొక్కుతూ జర్నలిజంపుల్ మాస్కులు తొడుక్కున్న అనేక చిన్నా చితకాయూట్యూబ్ ఛానల్స్,మిగతా సోషల్‌మీడియా వేదికలు, వారు చెప్పిందే వార్త అన్నట్టు వారి వ్యక్తిగత అభిప్రాయాలను వినాల్సిందే అన్నట్లుగా ప్రజలకు విషయంలో విషాన్ని కలిపి బుర్రలోకి ఎక్కిస్తున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### చెదురుతున్న ఎస్‌బిఐ విశ్వసనీయత

దేశీయ బ్యాంకింగ్ రంగంలో ప్రథమ స్థానంలో ఉన్న భారతీయ స్టేట్‌బ్యాంక్ ఇటీవలచర్యలతో ఖాతాదారుల్లో విశ్వసనీయత సన్నగిల్లుతోంది. పారదర్శకతకు పెద్దపీట వేయాల్సిన బ్యాంక్ ఎన్నికల బాండ్ల విషయంలో సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నుంచి పదే పదే చివాట్లు తినడం సరికాదు. ఎన్నికల బాండ్లకు సంబంధించి కోర్టు రాజ్యాంగ ధర్మాసనం అడిగిన బాండు నెంబరు, కొనుగోలుదారుల సమాచారం,వాటిని నగదుగా మార్చుకున్న పార్టీలవివరాలు ఎన్నికలసంఘానికి అప్పగించడం బ్యాంకు బాధ్యత. ఈ విషయంలో బ్యాంకు అనుసరిస్తున్న తీరు సరైంది కాదు.బాండ్ల రహస్యాన్ని బట్టబయలు చేయడం, అన్ని వివరాలను ప్రజలకు తెలియచెప్పడంలో తప్పేముంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆకలి కేకలతో పాలస్తీనియన్లు

పాలస్తీనియన్ల పరిస్థితి దారుణంగా మారింది. వారి ఆకలి కేకలు, ఆర్తనాదాలు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచి వేసాయి. ఇటీవల ఆకలితో ఆహారపొట్లాల కోసం చేయిచాస్తున్న వందలాది మందిని ఇజ్రాయిల్ నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోసిన సంఘటనను యావత్ ప్రపంచం ఖండించినప్పటికీ ఇజ్రాయిల్ దురాగతాలను ఆపేందుకు ఐక్యరాజ్యసమితితో సహా ఏ దేశం బాహాటంగా ముందుకు వచ్చి కృషి సల్పడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విద్య నేర్చుకునే అలవాటు కలిగిస్తున్నామా?

**చదువుచెప్పడం ముఖ్యమైన వృత్తి అయినప్పటికిని ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు ఈ మధ్యకాలంలో విద్యార్థులు, సమాజం ఇవ్వటంలో కొంత కొరత కనపడుతున్నది. తల్లీతండ్రీ తర్వాత గురువుకే మన పూర్వీకులుసముచితస్థానాన్ని ఇవ్వడం మర్చిపోతు న్నాం. స్టూడెంట్స్ క్లాసుల్లో పాల్గొనే ప్రక్రియను ప్రోత్సహిం చడం అందరిబాధ్యత.క్లాసురూంలో విద్యాబోధన పద్ధతుల్లో కూడా మార్పురావాలి. విద్యార్థులే కాదు ఉపాధ్యాయులు కూడా నిరంతరం అభ్యసించి విద్యావిధానంలో విద్యార్థిని పూర్తిగాపాల్గొనేటట్లు చేయడం విద్యాహక్కుతో పాటుబోధనా హక్కును కూడా అందరూ గుర్తించిన నాడే సంస్కారవంతులైన భావితరాల యువతను నిర్మించినవారమవుతాం.**



రావులపాటి సీతారాంరావు

విద్య వినయమే కాదు అన్నీ ఇస్తుంది. జీవనోపాధికి మార్గం చూపించటమే కాకుండా మానవత్వపు విలువను మనసులో నిలుపుతుంది. మంచీ-చెడుల విచక్షణను కల్పిస్తుంది. మనిషి ఎదుగుదలకు నిలువెత్తు నిదర్శనంలా నిలుస్తుంది. ఇతిహాసాలు తిరగేస్తే గురుపరంపర కళ్లముందు సాక్షాత్కరిస్తుంది. శ్రీరామునికి విశ్వామిత్రుడు గురవయ్యి అన్నీ నేర్పించాడు. శ్రీకృష్ణుడు సందీ పని ఆశ్రయంలో, ఆటపాటలూ గొల్లకాపరిగా అనుభవించిన తర్వాత విద్యను నేర్చుకున్నాడు. ఏకలవ్యుడిలోని ఆసక్తి, గురువుకు తెలియకుండానే విద్యను గరిపింది.జీవనానికి విద్య మూలాధారం అయినప్పుడు 'రైట్ టు ఎడ్యుకేషన్' రాజ్యాంగంలో పొందుపర్చినప్పుడు, (ఆర్టికల్ 21-ఎ) రైట్ టు లర్నింగ్ మీద ప్రభుత్వాలు ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదు? 2023 సంవత్సర స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు ప్రకారం 86.8 శాతం మంది 14-18 సంవత్సరాల వయసులోని పిల్లలు స్కూళ్లలో జాయిన్ అయ్యారు. కానీ 1/4వంతు మంది రెండవ తరగతి టెక్స్ట్ పుస్తకాలు (మాతృభాషలోనివి) ధారాళంగా చదవలేని పరిస్థితిలో ఉన్నారని తెలపటం విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగిస్తేనే విద్య బాల్యం నుంచి ఎంత అవసరమో గుర్తించగలుగుతారు. స్కూళ్లలోని పరిస్థితులు గమనిస్తే బాధకలుగుతుంది. మన రాష్ట్రాలలో, దేశంలో, నేర్చుకునే అలవాటును పిల్లలలో కలిగించలేకపోతున్నాము. విద్యాభివృద్ధి మా లక్ష్యం అని చెప్పుకోవడం వరకే పరిమితం అవుతున్నాం. కానీ క్షేత్రస్థాయిలో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. క్లాస్‌రూంఅంటే బలమైన ఆకర్షణ విద్యార్థులకు కలిగించాలి. అది ఉపాధ్యాయులు సంకల్పించటమే కాకుండా బలంగా ప్రయత్నించినప్పుడే విద్యార్థులలో ఒక రకమైన ప్రేరణ కలుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనైనా క్లాసులు ఎగ్గొట్టకూడదన్న దృఢసంకల్పం కలుగుతుంది. పరీక్షలప్పుడు విద్యార్థులు ధ్యాసను కేంద్రీకరించి చదువుకుంటారు. పరీక్ష పాస్‌కావడం అనేది ఒక లక్ష్యంగా వారికి తెలియకుండానే వారిలో ఉద్భవిస్తుంది. కాబట్టి అలాంటి మానసిక ప్రవృత్తి అలవర్చుకుంటారు. క్లాసుల్లో పాఠాలు వినటానికి అదే రకమైన దృఢసంకల్పం తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులపై నిస్సందేహంగా ఉంటుంది. కిందటి తరంలోని ఎక్కువ మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, చరిత్ర క్లాసులను విపరీతమైన ఆసక్తితో ఉపాధ్యాయులు ఏం చెప్తారో అనే కుతూహలంతో అటెండ్



అయ్యేవారు. దానికి కారణం తెలుగులో ఆ ఉపాధ్యాయుడు రాగయుక్తంగా పద్యం మొదలుపెట్టి తెలుగు పాఠంలోని ఒక అంశాన్ని ఉదహరించటం ఆకర్షణగా ఉండేది. రాగంతీయడం కుతూహలాన్ని కలిగిస్తే, పాఠంలోని అంశం ధ్యాసపెట్టి వినటం వల్ల ఆ తరగతిలోని పాఠాలు మెదడులో బలంగా నాటుకొనేవి. ఇంగ్లీషు మాష్టారు 'ఫ్యూన్' స్పెల్లింగ్ అడిగి 'ఎస్ ఇంతేనా' అనుకొని విద్యార్థుల్లో చాలా మంది తప్పు చెబుతే మీ మొహం మీరు అనుకున్న స్పెల్లింగ్ కాదు ఫ్యూన్‌లో ఇంగ్లీషు అక్షరాలు పిఇఓయన్ స్పెల్లింగ్‌గా ఉంటాయి' అని భిన్నమైన స్పెల్లింగ్ మనసుకు హత్తుకొనేలా చెప్పటం వల్ల మరిచిపోలేని విధంగా బోధన ఉండేది. చరిత్రలో షెర్షా రాజుగా అయిదేళ్ల పాలనలో చేసిన సంస్కరణలు లాంటివి కథా విధానంలో పాఠంగా మల్చటంతో విద్యార్థులు ఆకర్షింపబడేవారు. విద్యార్థులే కాదు టీచర్ కూడా విద్యార్థిగా మారి కొత్తవిషయాలు వారితో పంచుకున్నప్పుడే పాఠశాలల్లో 'డ్రాపౌట్స్ ఉండవు. బళ్లకు రాకుండా విద్యార్థులు ఉండరు. ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య సంభాషణా ధోరణిలో పాఠాలు నేర్పటం జరిగితే విద్యార్థులకు ఉత్సాహంగా ఉంటుంది. ఉపాధ్యాయులకు కూడా తాము చెబుతున్నది విద్యార్థులకు అర్థం అవుతున్నదో లేదో తెలుస్తుంది. విద్యార్థులు తమలో తాము ఉపాధ్యాయుని సమక్షంలో క్లాసులోని పాఠాలలోని ముఖ్య విషయాలను చర్చించుకోవటం పెద్ద క్లాసులలో చేయడం అలవాటుగా చేసుకుంటే అవగాహనతోబాటు పాఠాలు మనసుకెక్కించుకోవటం దానంతట అదే జరుగుతుంది. దానితో నేర్చుకున్న పాఠ్యాంశాలు విద్యార్థులు సొంతం చేసుకుంటారు. అయితే ప్రభుత్వాలు స్కూళ్లల్లో, విద్యాసంస్థల్లో కావల్సిన ఉపాధ్యాయులను (విద్యార్థుల సంఖ్య మేర) నియమించటం కొన్ని చోట్ల జరగడం లేదు.టీచర్-స్టూడెంట్ సంబంధాలు క్రమేపీ ముఖ్యంగా పట్టణాల్లో గవర్నమెంటు విద్యాలయాలలో తగ్గిపోతున్నాయి.విద్యార్థులపేర్లు జ్ఞాపకం ఉంచుకోకుండావారిని గుర్తుపెట్టుకోకుండా ఉపాధ్యాయులు ఎంత గొప్పగా బోధించినా వారిని ఆత్మీయభావంతో సొంతం చేసుకోకపోతే విద్యార్థుల స్పందన తక్కువగా ఉంటుంది. ఉపాధ్యాయులు నిరంతరం నేర్పుతూ,నేర్చుకోవడం చేస్తుంటేనేవిద్యార్థులకు ఉత్సాహంతోపాటు చదువు ద్వారా ఎలాంటి లక్ష్యాలు ఏర్పరుచుకోవాలనే సంకల్పబలం ఆత్మవిశ్వాసంతో పెరుగుతుంది.కానీ ఉపాధ్యాయులను ప్రోత్సహించే విధానం కనుమరుగు అవుతున్నది. వారికి స్కూలులో సరైనసపోర్టు లభించని సూచనలే ఎక్కువగా కనపడుతున్నాయి.చదువుచెప్పడం ముఖ్యమైన వృత్తి అయినప్పటికిని ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు ఈ మధ్యకాలంలో విద్యార్థులు, సమాజం ఇవ్వటంలో కొంత కొరత కనపడుతున్నది. తల్లీతండ్రీ తర్వాత గురువుకే మన పూర్వీకులుసముచితస్థానాన్ని ఇవ్వడం మర్చిపోతున్నాం. స్టూడెంట్స్ క్లాసుల్లో పాల్గొనే ప్రక్రియను ప్రోత్సహించడం అందరిబాధ్యత.క్లాసురూంలో విద్యాబోధన పద్ధతుల్లో కూడా మార్పురావాలి. విద్యార్థులే కాదు ఉపాధ్యాయులు కూడా నిరంతరం అభ్యసించి విద్యావిధానంలో విద్యార్థిని పూర్తిగాపాల్గొనేటట్లు చేయడం విద్యాహక్కుతో పాటుబోధనా హక్కును కూడా అందరూ గుర్తించిన నాడే సంస్కారవంతులైన భావితరాల యువతను నిర్మించినవారమవుతాం. •

# అన్ని రుగ్మతలకు హేతువు మద్యపానమే!

రావుశ్రీ

ప్రస్తుతం ఎన్నికలవేళ మనదేశంలో మద్యం ఏరులై పారుతుంది అని తెలుపుటలో అతిశయోక్తి కాదేమో. ఈ ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోవచ్చు. కానీ మద్యం మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అనేది వాస్తవం. దీంతో అనేక మంది మత్తులో మునిగి తమ ఆరోగ్యాన్ని పాడుచేసుకోవడంతోపాటు అనేక విధాలుగా తమ జీవితాలను దుర్భరం చేసుకోవడం జరుగుతుంది. తస్మాత్ జాగ్రత్త. అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వాలకు కూడా ప్రధాన ఆర్థిక వనరుగా మద్యపానమే కనపడుతుంది. అందుచేతనే పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో తటపటాయిస్తూ ఉంటాయి. అసలు మద్యపాన దుష్పరిణామాల నుంచి ప్రజలను బయటపడవేయవలసిన ప్రభుత్వాలే ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మద్యం ఆదాయం మీదే గరిష్టంగా ఆధారపడి నడుస్తున్నాయి అంటే ఆశ్చర్యం కలుగకమానదు.ప్రపంచ మానవాళిని పట్టిపీడిస్తున్న వ్యసనాల్లో ముఖ్యమైనది మద్యపానం. మగవారికే పరిమితమై ఉండే ఈ మద్యపాన వ్యసనం ఈ ఆధునిక కాలంలో పాశ్చాత్య దేశాలతోపాటు మనదేశంలో కూడా మహిళలు బానిసలుగా మారటం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క అమెరికాలోనే యాభై శాతం మహిళలు మద్యపానంమత్తులో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక మన భారతదేశంలో ఐదు శాతం మహిళలు మద్యపానం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య నిపుణులు సూచనల ప్రకారం మద్యపానం మహిళల ఆరోగ్యానికి ఏమాత్రం శ్రేయస్కారం రాదు అని తెలిపారు. మద్యపానం సేవిస్తున్న మహిళలు ఎక్కువగా రొమ్ము కేన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటీవల కాలంలో యువత ఆమాటకొస్తే హైస్కూల్‌లోచదువుతున్న విద్యార్థులు 14 సంవత్సరాల వయస్సు వారి నుంచి మద్యపానానికి బానిసలు అవుతున్నారు. ఇది ఆందోళన కలిగిస్తున్న విషయం. దీనికి ప్రధాన కారణం ఆల్కహాల్ అందుబాటులో లభ్యం అవుతుంది. సినిమాలు, హీరోయిజం, సెల్‌ఫోన్లు, సీరియల్స్, చెడు స్నేహాలు, వ్యామోహం ఇలా




పలు కారణాల వల్ల యువత మద్యపానానికి, మత్తు పదార్థాలకు లోనవుతూ, జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారు. 14 సంవత్సరాల వయస్సు నుంచే మద్యపానానికి లోనవుతుంటే ముఖ్యంగా వారి మెదడు, లివర్, కండరాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది అని వైద్యులు చెబుతున్నారు. అమెరికాలో ఎక్కువగా నేరాలు, యాక్సిడెంట్స్ చేసేవారిలో ఎక్కువ మంది యువకులే అని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆల్కహాలిజం అండ్ డ్రగ్స్ డిపెండెన్సీ తెలిపింది. 80శాతం గృహహింసకు కారణం కూడా మద్యపానమే. మనదేశంలో కూడా పురుషులు, స్త్రీలు, యువత గతంలో లేనివిధంగా మద్యపానానికి మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారు. దీంతో ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా తమ జీవితాలను దుర్భరం చేసుకోవడం జరుగుతుంది.ఇటీవలకాలంలో మహిళలు మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ యాక్సిడెంట్స్ చేస్తూ పోలీసులకు చిక్కుతున్న సందర్భాలు తరచూవార్తల్లో నిలుస్తున్నాయి. భవిష్యత్తులో కుటుంబవ్యవస్థ కూడా చిందరవందరగా మారే అవకాశం కనిపిస్తోంది. నేరాలు యాక్సిడెంట్స్ చేస్తున్న వారిలో ఎక్కువ భాగం మద్యపానం సేవించినవారే 'వరల్డ్ రిపోర్ట్ ఆన్ వయోలెన్స్ అండ్ హెల్త్ (డబ్ల్యూ ఆర్.వి.హెచ్) తెలిపింది. స్వీడిష్ సర్వేప్రకారం యూత్‌వయోలెన్స్‌లో నాలుగింట మూడొంతులు మద్యపానం సేవించినవారే.గృహ హింసకు,ఆస్తి నష్టాలకు, సమాజంలో అనేక అనర్థాలకు, కుటుంబాల విచ్ఛిత్తికి, అఘాయిత్యాలకు,మానభంగాలకు,దురుసుప్రవర్తనలకు,హింసాప్రవృత్తి పెరగడం, నేరాలు పెరగడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దాదాపు అన్నిరుగ్మతలకు ప్రధాన కారణం మద్యపానమే. మత్తు పానీయాలు సేవించడమే. ముఖ్యంగా కుటుంబస్థాయినుంచి క్రమపద్ధతిలో జీవనశైలి ఉండాలి. తల్లి దండ్రులు తమ పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలు చేసే స్నేహాలపై దృష్టిసారించాలి. సెల్‌ఫోన్లు వినియోగంపై నియంత్రణ ఉండాలి. ప్రభుత్వాలు కూడా మద్యపానం,మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలుచేపట్టాలి. ముఖ్యంగా మత్తుపానీయాలు సేవించడంవల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలి. ఉపాధ్యాయులు,స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు, సంబంధించిన శాఖలు, మీడియా ప్రముఖపాత్ర పోషించాలి. నైతిక విలువలు, ప్రవర్తనకు పాఠ్యపుస్తకాల్లో సముచిత స్థానం కల్పించాలి. చిన్నతనం నుంచే ఆరోగ్య అవగాహన కల్పించాలి. •

# యురేనియం తవ్వకాలతో ఉపద్రవాలు

సి.ఎన్.మూర్తి

మానవాళికి భగవంతుడు ప్రసాదించిన గొప్పవరం ప్రకృతి. ఎన్నోరకాల వనరులు, ఖనిజాలు, ప్రకృతిలోనే లభ్యమవుతాయి. వీటిని తవ్వి తీసి వివిధ ప్రయోజనాల కోసం వినియోగించుకొంటాం. అయితే యురేనియం లాంటి అణుధార్మిక రసాయన మూలకాన్ని తవ్వి తీయడమంటే ఉపద్రవాలు కొని తెచ్చుకున్నట్లే. దీనివల్ల మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. యురేనియం ప్రకృతి సిద్ధంగా భూమిలో, నీటిలో లభించే అణుధార్మిక రసాయన మూలకం. ఇది మూడు ఐసోటోపుల మిశ్రమం. దీనిని అణ్వాయుధాలలో, అణురియాక్టర్లలో ఇంధనంగా వాడుతారు. ప్రకృతిలో యురేనియం మూడు రూపాలలో లభిస్తుంది. అవి యు 234, యు 235, యు2138, యు 235 అనేది అణురియాక్టర్లు, అణ్వాయుధాల్లో వాడే అతి ముఖ్యమైన ఇంధనం. భూమి పొరల్లో 2-4 పార్ట్ మిలియన్‌గా లభిస్తుంది. భారత్‌లో ప్రధానంగా మేఘాలయ, అసోం, నాగాలాండ్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో యురేనియం వనరులు పుష్కలంగా ఉన్నాయి. భారత్‌లో యురేనియం లభ్యమయ్యే ఈ ప్రాంతాలన్నీ దట్టమైన అడవులతో ఉన్న ప్రాంతాలు కాబట్టి సహజంగానే ఇవి ఖనిజ నిక్షేపాలను భూగర్భంలో దాచుకున్నాయి. యురేనియం రేడియోధార్మిక శక్తికలిగిన ఒక ఖనిజం. దీనిద్వారా అసాధారణమైన శక్తి విడుదలై న్యూక్లియర్ శక్తి ఉత్పన్నమవుతుంది. ఈశక్తిని అణుబాంబులు తయారీ, ఉపగ్రహాలలో ఇంధనంగా వాడతారు. యురేనియం అంటే మానవాళిపట్ల వినాశకారిగా చెప్పుకోవచ్చు.యురేనియం తవ్వకాలతో ఉపద్రవాలు సంభవిస్తాయి. అలాంటి యురేనియం ఖనిజ నిల్వలు నల్లమల అటవీ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్నాయని తెలపడంతో కొన్ని సంస్థలు, వాటికి అండగా రాజకీయ రాబందుల కళ్లు యురేనియం నిల్వలు ఎక్కువగా ఉన్న అటవీ ప్రాంతంపై పడింది. నల్లమల అటవీ ప్రాంతం ఎన్నోరకాల వన్యప్రాణులకు, అటవీ ఉత్పత్తులకు, వాటిపై ఆధారపడి జీవించే గిరిజనులకు ఆవాసంగా, పెట్టని కోటలా, పర్యాటకులకు కనువిందు చేసేవిధంగా ఉంది. అలాంటి ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపట్టడం ద్వారా విడుదల అయ్యే వ్యర్థాలు నదుల్లో కలిస్తే వన్యప్రాణులు, గిరిజనులు, అక్కడి పంటల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దీని నుండి వెలువడే రసాయనాలు గాలిలో కలవడం వల్ల సుమారు 13 కిలోమీటర్ల దూరం వరకు గాలి పూర్తిగా కలుషితమై అక్కడ ప్రజలు కలుషిత గాలిని పీల్చడం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో రకాల ఇబ్బందుల, వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. భూమిలో ఉన్నంతవరకు యురేనియం క్షేమకరమైంది. భూమిలో నుంచి బయటకురాగానే గాలిలోని ఆక్సిజన్‌తో చర్యజరిపి ఆక్సైడ్‌గా విడిపోయి గాలిలో కలిసిపోతుంది. బయటికి రాగానే దీనికి అణుధార్మికత వస్తుంది. దీనికి అణుభారం ఎక్కువ. దీని సాంద్రత సీసం కంటే 75శాతం అధికంగా ఉంటుంది. ఇది న్యూక్లియర్ రియాక్టర్లలో చర్యల జరిగినప్పుడు అత్యధిక ఉష్ణోగ్రతలను విడుదల చేస్తుంది. అణ్వాయుధాలలో ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఇంధనం యు-235 తక్కువలో తక్కువగా 7కిలోల యురేనియంతో ఒక అణుబాంబును తయారు చేయవచ్చు. యురే



నియం నుంచి జనించే ప్లుటోనియం అనే రూపం అత్యంత ప్రమాదకరమైంది.యురేనియం తన ప్రతి రసాయనిక చర్యలో అత్యంత ప్రమాదకరమైన బీటా, గామా, కిరణాలను వెదజల్లుతుంది. దీనిలోని అణుధార్మికత గాలిలో ప్రవేశించిన తర్వాత మనుషుల, జంతువుల శరీరాల్లోకి ప్రవేశించి ఎముకల్లో స్థిరపడుతుంది.దీనితో చాలా సులభంగా కేన్సర్‌వ్యాధి వ్యాపిస్తుంది. భూమిలో నుంచి యురేనియం బయటకు తీయడమే ఆలస్యం. తక్షణమే గాలితో చర్య జరిపి విషంగా మారుతుంది.యురేనియం తవ్వకాలు జరిపేప్రాంతం నుంచి దాదాపు కొన్ని వందల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోముడి ఖనిజం నుంచి వెలువడిన రేడియో ధార్మిక పదార్థాలు వేల సంవత్సరాలు వాతావరణంలోనే ఉండిపోతాయి. తద్వారా గాలి,నీరు కలుషితమై మనుషులు, జంతువులు ఊపిరితిత్తుల కేన్సర్‌తో చనిపోతారు. కొన్ని వందల తరాలు వికృత సంతానం లేదా పూర్తిగా సంతాన లేమితో మానసిక వ్యధకు గురయ్యే ప్రమాదం ఉంది. యూఎస్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ నివేదిక ప్రకారం యురేనియం గాలిని, నీటిని, మట్టిని, ఆహారాన్ని తొందరగా కలుషితం చేస్తుంది. గాలిలో దుమ్ములాగా ప్రయాణించి నీటిని చేరుతుంది. తద్వారా మొక్కలు గ్రహిస్తాయి. వానలు పడినప్పుడు ఈ అణుధార్మికత దుమ్ము భూమిలోకి చేరుతుంది.యురేనియం కోసం బోర్లుతవ్వే ప్రాంతాలలో తాగే నీటిలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. భూ ఉపరితల నీటిలో ఇది చాలా దూరం ప్రయాణిస్తుంది. యురేనియం ఆనవాళ్లు మట్టిలో కలిసి ఉంటాయి.అందువల్ల మొక్కలు, చెట్లవేర్లలో నిక్షిప్తమవుతాయి. యురేనియం తవ్వకాల కోసం వెయ్యి అడుగుల వరకు బావులు తవ్వడం వల్ల 200-300 అడుగుల లోతులో ఉండే నీటి వనరులు కిందికి దిగుతాయి. తద్వారా భూగర్భజలాలు అడుగంటిపోయి నీటి కొరత ఏర్పడుతుంది. ప్రకృతిసిద్ధంగా ఏర్పడే నదులు, నీటి సెలయేర్లలో, అణుధార్మిక పదార్థాలు కలవడం వల్ల రానురాను నీటి వనరుల మొత్తం విష పదార్థాలుగా మారి జలరాశులు మొత్తం అంతరిస్తాయి. మండుతున్న యురేనియంతో కార్బన్‌ను చర్యజరపడం వల్ల యురేనియం మోనాక్సైడ్ ఉష్ణోగ్రతను విడుదల చేస్తుంది. అందువల్ల వాతావరణంలోని ఓజోన్ పొర దెబ్బతిని, భూవాతావరణం వేడెక్కి వివిధ రుతువుల్లో విపరీత పరిణామాలు సంభవిస్తాయి. మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలో ప్రభుత్వం యురేనియం తవ్వకాలను అనుమతించింది. ఈ యూరేనియం తవ్వకాలు జరిగితే రెండు తెలుగురాష్ట్రాల్లో తీవ్ర ప్రభావాలు, ఉపద్రవాలు సంభవించే ముప్పు ఉంది. యురేనియం తవ్వకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసినప్పటికీ తమతమ రాష్ట్రాలు, ప్రాంతాలలో వ్యాపించి ఉన్న నల్లమల అడవుల్లో ఎట్టి పరిస్థితుల్లో తవ్వకాలను అనుమతించేది లేదని ప్రభుత్వాలు, ప్రజలవద్ద నుండి నిరసనలు, వ్యతిరేకతలు, రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా ఈ వ్యతిరేకతల్లో పాలు పంచుకొంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సుమారు 8వేల ఎకరాలలో వ్యాపించి ఉన్న నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాల వల్ల ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, ప్రకృతిప్రకోపిస్తుందని, వన్యప్రాణుల, జీవజాలం అంతరించిపోతుందని, వాటి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని పర్యావరణవేత్తలు పలు సమస్యలను ఏకరువు పెడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు యురేనియం తవ్వకాలు అనుమతించేది లేదని తీర్మానం కూడా చేశాయి. అంతేకాకుండా వివిధ రాజకీయ పార్టీలు కూడా యురేనియం తవ్వకాలను అడ్డుకొని ప్రజలను, జీవ జాతులను, సంరక్షించుకొనేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నాయి. •

## అమితాబ్ సినిమా మూడుసార్లు చూశా: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, మార్చి 19:** ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ ఎప్పటికీ తన ఫేవరెట్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. 'న్యూస్ 18' నిర్వహిస్తోన్న రైజింగ్ భారత్ సమ్మిట్ 2024 లో ఇలా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల గురించే కాకుండా తన ఇష్టాలను వెల్లడించారు. ఈ సమ్మిట్ వ్యాఖ్యాత కొందరు బాలీవుడ్ నటీనటుల ఫొటోలను గడ్కరీకి చూపించారు. వాటిలో రణబీర్ కపూర్, రణవీర్‌సింగ్, విక్రాంత్ మస్సే, ఆలియా భట్, కియారా అద్వానీ, తాప్సీతో సహ పలువురు తారల చిత్రాలున్నాయి. 'వీరిలో మీరు అభిమానించే నటీనటులు ఎవరు?' అని ప్రశ్నించారు. 'వీరి అందరి యాక్టింగ్ నచ్చుతుంది. కానీ అమితాబ్ బచ్చన్ ఎప్పటికీ నా ఫేవరెట్ హీరో. మేమంతా ఒక తరానికి చెందిన వాళ్లం. నేను అమితాబ్ ట్రెండ్ ఫాలో అయ్యేవాడిని. జంజీర్ చిత్రాన్ని మూడుసార్లు చూశానని ఓ సందర్భంలో ఆయన చెప్పాను. మరో చిత్రం ఆనంద్‌ను మూడు నాలుగుసార్లు చూశారు. ఆయన యాక్షన్ చిత్రాలంటే నాకు ఇష్టం' అని మంత్రి సరదాగా సంభాషించారు.



ఈ సందర్భంగా తాను తగిన పార్టీలో లేనంటూ విపక్షాలు చేసే విమర్శలపై తనదైన శైలిలో స్పందించారు. 'నాలాంటి వ్యక్తి బిజెపి తగరని చేస్తోన్న వ్యాఖ్యలు పూర్తిగా తప్పు. పార్టీ, నేను రెండూ సరైనవే. ఆర్‌ఎస్‌ఎస్‌తో నాకు అనుబంధం ఉంది. ఒక విద్యార్థి నాయ కుడిగా నా రాజకీయ జీవితం ప్రారంభమైంది. ఈరోజు మీరు నాలో చూస్తున్న మంచి ఆర్‌ఎస్‌ఎస్ నుంచి నేర్చుకున్నదే' అని నితిన్ గడ్కరీ వెల్లడించారు.

# మైనారిటీ హక్కుల పరిరక్షణకే సిఏఏ

## దేశ వలస విధానంలో ముఖ్యమైన మైలురాయి!

వలస సవాలు భారతీయ సమాజానికి క్లిష్టమైన సామాజిక, ఆర్థిక, చట్టపరమైన గందరగోళాలను అందిస్తుంది. విరుద్ధమైన అభిప్రాయాలతో ఆత్మా పోసి, భారతదేశంలో వలసలు, పౌరసత్వం అనే అంశం సార్వభౌమాధికారం, జాతీయ గుర్తింపు, మానవతా వాదం చుట్టూ వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన పార్సీ, క్రైస్తవ వర్గాలకు చెందిన వలసదారులకు భారత పౌరసత్వం కల్పించే ప్రతిపాదిన చట్టం, ఈ దేశాల ఉండి పీడించబడుతున్న మైనారిటీలను రక్షించే లక్ష్యంతో రూపొందించబడింది. వారికి ఆశ్రయం మాత్రమే కాకుండా చివరికి పౌరసత్వానికి మార్గం కూడా అందిస్తుంది. సిఏఏ భారతదేశ సార్వభౌమాధికార పనితీరును ప్రతిబింబిస్తుంది. భారత పార్లమెంటుకు ఎవరు పౌరులు ఉండాలనే దానిపై పూర్తి అధికార పరిధి ఉంది. అయినప్పటికీ, ఈ కమ్యూనిటీల నుండి ప్రజలు తమ స్వదేశాలను విడిచి పెట్టి పారిపోయేలా చేసే భయంకరమైన పరిస్థితుల వాస్తవికతను కూడా ఇది తద్వారా గుర్తిస్తుంది. ఈ వలసదారులకు పౌరసత్వం ప్రధానం చేయడం ద్వారా, వారిపై ఎలాంటి చట్టపరమైన లేదా ప్రజాస్వామ్య పక్షపాతం లేని వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తుంది. అంతే కాకుండా, ఈ చట్టం ఇప్పటికే ఉన్న హక్కులకు భంగం కలిగించదు లేదా భారతీయ పౌరులలో ఎవరికైన చట్ట పరమైన ప్రజాస్వామ్య, లేదా లౌకిక హక్కులను ప్రభావితం చేయదు. భారతదేశంలో పౌరసత్వం పొందేందుకు, మతా నికి చెందిన విదేశీయులు ఇప్పటికీ చట్టబద్దంగా భారతదేశానికి ప్రయాణించవచ్చు లేదా వలస వెళ్లవచ్చు. భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రస్తుత పరిస్థితులను సంతృప్తి పరచినట్లయితే పౌరులుగా మారవచ్చు.

ఈ చట్టం సంభావ్య వలసదారుల మధ్య తేడాను చూపుతుంది. ఈ ప్రక్రియ చట్టవిబద్ధనలను 'అర్థమైన భేదం'గా సూచిస్తుంది. పౌరసత్వం కోసం ఈ సంఘాల ఎంపిక ప్రక్రియ వారి స్వంత దేశాలలోని దేశ-మతాల నుండి వేరుగా ఉన్న వారి విభిన్న మతాల కారణంగా, అర్హత కలిగిన హింసపై ఆధారపడి ఉంటుంది. ఈ అర్థమయ్యే భేదం చట్టం వెనుక ఉద్దేశ్యం ఏకపక్షంగా కాకుండా దృష్టి కేంద్రీకరించిందని నిర్ధారిస్తుంది. తద్వారా చట్టాలను రాజ్యాంగం లోని ఆర్టికల్ 14కు అనుగుణంగా చట్టం చేయడం, చట్టాలకు ఏ సమాన రక్షణ కల్పించడం జరిగింది. సంద ర్భోచిత వాస్తవాలు చట్టం యొక్క ఉనికిని మరింత సమర్థిస్తాయి. సరిహద్దు దాటి, రాష్ట్ర సంస్థలు, జనాభా లక్షణాలు, భౌగోళిక రాజకీయ కారకాలు ఈ హింసించబడిన వర్గాలకు భారతదేశం అత్యంత సాధ్యమయ్యే ఆశ్రయం ప్రకృతి దృశ్యాన్ని చెక్కాయి. అందువలన, చట్టం దాని శాసన అవతార్‌లో మానవత్వం యొక్క భావాన్ని తెస్తుంది. అయితే, ఇది మతాంతర సంఘర్షణ, రాజకీయ ఉద్యమాలు రోహింగ్యా సంఘానికి సంబంధించిన సమస్యల వంటి ఇతర అంశాలు ప్రత్యేక పారమితులను కలిగి ఉంటాయి, ప్రత్యేకపాలనలో పరిష్కరించబడతాయి. చెల్లు బాటు అయ్యే పౌరసత్వంతో భారతదేశంలో నివసిస్తున్న నిర్దిష్ట దేశాలలోని మెజారిటీ కమ్యూనిటీల నుండి పౌరులు ఉన్నారని, వారు ప్రస్తుత చట్టాల ప్రకారం పౌరసత్వానికి బాగా అర్హులని కూడా గమనించాలి. పెరుగుతున్న ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన ప్రపంచంలో, భారతదేశం యొక్క సిఏఏ జాతీయ చట్టం, అంతర్జాతీయ బాధ్యతలు ఎలా ముడిపడి ఉన్నాయో వివరిస్తుంది. అణచివేతకు గురైన మతపరమైన మైనార్టీలకు ఆశ్రయం, కొత్త జీవితానికి అవకాశం కల్పిస్తూ లౌకికవాదం, మానవతా సూత్రాలకు భారతదేశ వలస విధానంలో ఒక ముఖ్యమైన మైలురాయి. వారి మత విశ్వాసాల కారణంగా ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో భారతదేశం యొక్క నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలువరిస్తుంది. ఈ విషయంలో, భారతదేశ సిఏఏ ప్రారంభించిన ప్రయాణం సమతుల్యంగా విజయవంతమవుతుంది. అది పరిపాలనా దక్షత, శాసన చతురత, నిజమైన సానుభూతి యొక్క దారాలను నిజమైన బహుళ సాంస్కృతిక, లౌకిక సమాజం యొక్క ఆకాంక్షల వస్త్రంలోకి నేయగల క్లిష్టత కనుగొన్నప్పుడు మాత్రమే ఈ సమగ్రమైన విధానంతో, వలసలు, పౌరసత్వానికి సంబంధించిన సంక్లిష్ట సమస్యలను వ్యవహరించడంలో భారతదేశం అంతర్జాతీయ ప్రమాణాలను సమర్థవంతంగా మార్గ నిర్దేశం చేయవచ్చు.

**-అల్తాఫ్ మీర్, పిహెచ్‌డి స్కాలర్, జామియా మిలియా ఇస్లామియా**

## ఎనిమిది మందిని కేబినెట్‌లోకి తీసుకున్న హర్యానా కొత్త సిఎం



**ఛండీఘర్, మార్చి 19:** హర్యానా కొత్త ముఖ్యమంత్రి నాయబ్ సైనీ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మొత్తం ఎనిమిది మంది మంత్రులుగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. వీరికంటే ముందు సైనీతోపాటు ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేసారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ రాజభవన్‌లో జరిగిన కార్యక్రమంలో వీరందరిచేత ప్రమాణం చేయించారు. హిసార్ ఎమ్మెల్యే కమల్ గుప్తా కేబినెట్‌మంత్రిగా ప్రమాణం చేసారు. గుప్తా సంస్థాగతంలో ప్రముఖుడు. ఖట్టర్ మంత్రివర్గంలో కూడా ఆయన కొనసాగారు. ఆ తర్వాత బద్‌ఖల్ ఎమ్మెల్యే సీమా త్రిఖా, పానిపట్ రూరల్ ఎమ్మెల్యే మహిపాల్ ధండా, అంబాలా నగర ఎమ్మెల్యే అసీమ్ గోయల్, నంగల్ చౌదరి, అభేసింగ్ యాదవ్, థానేసర్ ఎమ్మెల్యే సుభాష్ సుధ, భవానీఖేరా ఎమ్మెల్యే బిషంబర్‌సింగ్ బాల్మీకి, సోహ్నా ఎమ్మెల్యే సంజయ్‌సింగ్‌లు సహాయ స్వతంత్ర మంత్రులుగా ప్రమాణం చేసారు. ఈకార్యక్రమంలో మాజీసిఎం మనోహర్‌లాల్‌ఖట్టర్ కూడా పాల్గొన్నారు.

## జెఎంఎంకు సీతా సొరేన్ షాక్...

### ఎమ్మెల్యే పదవికి రాజీనామా, బిజెపిలో చేరిక



**రాంచీ, మార్చి 19:** జార్ఖండ్ జేఎంఎంకు గట్టి షాక్ తగిలింది. జెఎంఎం అధినేత శిబుసొరేన్ పెద్ద కోడలు, జేఎంఎంనేత సీత సొరేన్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఆ వెంటనే భారతీయ జనతా పార్టీలో చేరారు. గత 14 ఏండ్లుగా తాను జెఎంఎంలో పనిచేస్తున్న తనకు గౌరవం దగ్గరదని సీతా సొరేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీనడ్డా, హోంమంత్రి అమిత్‌షాల మీద ఉన్న నమ్మకంతో తాను బిజెపిలో చేరుతున్నానన్నారు. కాగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సీతా సొరేన్ మాజీ సీఎంహేమంత్ సొరేన్ అన్న దుర్గాసొరెన్ సతీమణి, ఈయన 2009లో మరణించారు. తన భర్త మరణానంతరం తనను, తన కుటుంబాన్ని అగౌర వపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని రాజీనామా లేఖలో సీతా సొరేన్ పేర్కొన్నారు. పార్టీ సభ్యులు, కుటుంబం తమను వేరుచేసే విధంగా వ్యవహరించడం తను తీవ్రంగా కలిచివేసిందని, తాను సహనంతో ఉన్నప్పటికీ తన భర్త విడిచి పెట్టిన ఆశయాలను తీసుకెళ్లడంతో పార్టీ చొరవ చూపడంలేదని ఆరోపించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్న బిజెపి, అకాలీదళ్



**ఛండీఘర్,మార్చి 19:** రానున్న లోక్‌సభ ఎన్నికలకు పంజాబ్‌లో బీజేపీ, శిరోమణి అకాలీదళ్ చేతులు కలుపనున్నాయి. ఈ పార్టీల మధ్య చర్చలు ఊపందుకున్నాయి. పంజాబ్‌లోని 13స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. పంజాబ్‌లో బీజేపీ, ఎస్ఏడీ మధ్య పొత్తుపై చర్చలు జరుగుతున్నాయిని బీజేపీ సీనియర్‌నేత, పార్టీ ప్రతినిధి ఎస్ఎస్ చన్నీ తెలిపారు. ఇరుపార్టీల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. మార్చి 22న అకాలీదళ్ కోర్ కమిటీ భేటి జరుగ నుంది. పొత్తుపై అకాలీదళ్ నిర్ణయం అనంతరం బీజేపీ, ఎస్ఏడీ మధ్య లాంఛన ప్రాయంగా చర్చలు సాగుతాయని, ఆపై పొత్తు ఖరారు అవుతుందని చన్నీ చెప్పారు. పొత్తుపై తుదినిర్ణయం బీజేపీ అధిష్టానం తీసుకుంటుందన్నారు. ఇక తమ పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఎన్నికల పొత్తులు సహ అన్ని అంశాలపై చర్చిస్తామని అకాలీదళ్ సీనియర్ నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దల్జిత్ సింగ్ చీమా తెలిపారు. భావ సారుప్యత కలిగిన పార్టీ ఎన్నికల పొత్తు ఉండే అవకాశం ఉందని పొత్తుపై చీమా సానుకూల సంకేతాలు పంపారు.

# ఎన్డీయేనుంచి వైదొలిగిన పశుపతిపరాస్

### కేంద్రమంత్రి పదవికి రాజీనామా

### సొంతంగా పోటీచేసేందుకు ఆరెల్జేపీ నిర్ణయం

**న్యూఢిల్లీ, మార్చి 19:** కేంద్ర మంత్రి పసుపతిపరాస్ తన రాజీనామాను ప్రకటించారు. అంతేకాకుండా ఎన్డీయే కూటమినుంచి తన రాష్ట్రీయ లోక్‌జనశక్తి పార్టీ తప్పుకుంటున్నదని ప్రకటించారు. బిజెపి తన మేనల్లుడు చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్జేపీతో సీట్ల పొత్తు కుదుర్చుకున్నందున కినుకువహించిన ఆయన మంత్రి పదవికి, పార్టీ ఎన్డీయేకు మద్దతును కూడా ఉపసంహరించారు. బీహార్‌లో వచ్చేనెల జరిగే లోక్‌సభ ఎన్నికలకు గాను బిజెపిఎల్జేపీ, జెడియుల మధ్య సీట్ల ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ పొత్తుల వ్యవహారంలో పరాస్ పార్టీని బిజెపి పూర్తిగా పక్కనపెట్టింది. ఆరెల్జేపీకి ఒక్కసీటును కూడా ఇవ్వలేదు. పాశ్వాన్ ఎల్జేపీకి మాత్రం ఐదు సీట్లుకేటాయించారు. వీటితో పాటు హాజీపూర్ నియోజకవర్గం కూడా ఎల్జేపీకే కేటాయించింది. ఎన్డీయే కూటమి ఏల్జేపీతో జరిగిన డీల్‌ను ప్రకటించింది. తమను పూర్తిగా పక్కనపెట్టిందని అందువల్లనే తానున రాజీనామా చేసానని, మంత్రిగా రాజీనామాతోపాటు తమ పార్టీ ఎన్డీయేతో కూడా తెగతెంపులు చేసుకుందని ప్రకటించారు. ఎన్డీయేనుంచి వైదొలిగిన పరాస్ అటు ఆర్జేడి కాంగ్రెస్‌లతో కూడిన రాష్ట్ర కూటమితోకానీ, జాతీయ స్థాయిలో ఇండియా కూటమితోకానీ ఇప్పటివరకూ ఎలాంటి చర్చలు జరపలేదని తెలుస్తోంది. అయితే హాజీపూర్ స్థానంలో ఆరెల్జేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. ఆర్‌ఎల్‌జెపికి ఐదుగురు ఎంపిలున్నారు. వీరంతా ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉందని అందువల్లనే ఎన్డీయేనుంచి బైటికి వచ్చే సామన్నారు. పరాస్ హాజీపూర్ స్థానంనుంచే గత ఎన్నికల్లో ఎన్నికయ్యారు. తర్వాత పార్టీలో చీలిక రావడంతో ఆయన ఎన్డీయేవైపు మొగ్గుచూపించడం, అసెంబ్లీ ఎన్నికల్లో జెడియుకు గట్టిషాక్ ఇవ్వడంతో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ముందుండి సీట్లను సర్దుబాటుచేయడం వంటివి జరిగాయి. దీనితో చిరాగ్‌పాశ్వాన్ తిరిగి ఎన్డీయే గూటికి వెళ్లారు. దివంగత కేంద్రమంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ హాజీపూర్ స్థానంనుంచి ఎనిమిదిసార్లు ఎంపిగా ఎన్నికయ్యారు. ఈస్థానంలో బిజెపి ఎప్పుడూ ఒక్కసారి కూడా గెలిచిందిలేదు. అయితే ఈసారి బిజెపి చిరాగ్ ఎల్జేపీకే ప్రాధాన్యతనిచ్చి చిరాగ్‌కు ఆకుల ఓట్లపై మంచి పట్టు ఉన్నట్లు గుర్తించింది. పాశ్వాన్ వర్గీయులకు బీహార్‌లో ఆరుశాతం ఓటింగ్ జనాభా ఉంది. లోక్‌సభ స్థాయిలో పొత్తులు జరిగినా ఇప్పటికీ ఎల్జేపీ, జెడియులమధ్య సఖ్యత ఉన్నట్లు కనిపించడంలేదు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం కలగడానికి ఎల్జేపీయే కారణమని జెడియు సీఎం నితీష్ ఇప్పటికీ భావిస్తారు. జెడియు 115 స్థానాల్లోపోటీచేస్తే 43 మాత్రమే గెలిచింది. ఈ చీలికను బిజెపి స్వాగతించి పరాస్‌కు కేంద్రమంత్రి పదవి ఇచ్చింది. అయితే జూనియర్ పాశ్వాన్ రాష్ట్రఎన్నికల్లో సొంతంగా పోటీచేసి రెండుపార్టీల ఓట్లను గణనీయంగా చీల్చారు. అయితే తన ఓటు బ్యాంకును జెడియుకు కాకుండా బిజెపివైపు వెళ్లేటట్లు చేయడంతో రెట్టింపుస్థానాలు గెలిచింది.



ఈసారి కూడా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సగానికిపైగా సీట్లలో పోటీచేస్తోంది. మొత్తం 40స్థానాల్లో బిజెపి 17, జెడియు 16, చిరాగ్ పాశ్వాన్ ఐదు స్థానాల్లోను మాజీ సీఎం మాంజి ఒకటి మరో చిన్నపార్టీకి ఒక స్థానం చొప్పున కేటాయించారు. గత ఎన్నికల్లో కిషన్‌గంజ్ స్థానం కాంగ్రెస్‌కు వెళ్లింది.

## బిజెపిలో చేరిన తరన్‌జిత్ సింగ్ సంధూ



**న్యూఢిల్లీ, మార్చి19:** గతంలో అమెరికాకు భారతీయ అంబాసిడర్‌గా చేసిన తరన్‌జిత్ సింగ్ సంధూ ఇవాళ బిజెపిలో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఆ పార్టీ తరఫున పంజాబ్‌లోని అమృత్‌సర్‌నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన కార్యదర్శులు వినోద్ తవదే, తరుణ్‌చుగ్ సమక్షంలో సంధూ పార్టీలో చేరారు. అమెరికా, భారత్ మధ్య బంధం బలోపేతం అయ్యిందని సంధూ తెలిపారు. రెండు దేశాల మధ్య అభివృద్ధిపై ఫోకస్ చేశామని, సెమీకండక్టర్ పరిశ్రమలో ఇంకా వృద్ధి సాధించాల్సి ఉందన్నారు. తన రాజకీయ ఇన్నింగ్స్‌కు అవకాశమిచ్చిన ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాలకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

# 'బరువు ఉన్నామని విమానం నుంచి దించేశారు'

**లండన్, మార్చి 19:** విమాన ప్రయాణం సందర్భంగా ఇద్దరు మహిళలకు ఊహించని పరిణామం ఎదురైంది. అధిక బరువు ఉన్నారనే నెపంతో వారిని కిందకు దించేసిన ఘటన 'ఎయిర్ న్యూజిలాండ్'లో చోటుచేసుకుంది. మార్చి 8న జరిగిన ఈ వ్యవహారంపై స్పందించిన సదరు విమానయాన సంస్థ, ఇద్దరు మహిళలకు క్షమాపణలు చెబుతున్నట్లు ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, ఏంజెల్ హార్డింగ్ అనే మహిళ స్నేహితురాలితో కలిసి నేపియర్ నుంచి ఆక్లాండ్‌కు బయలుదేరారు. విమానం రన్‌వేపైకి చేరుకున్న సమయంలో అటెండెంట్ వచ్చి సీట్ ఆర్మ్‌రెస్ట్‌ను కిందకు దించేందుకు ప్రయత్నించింది. ఎందుకని వారు ప్రశ్నించగా, సరైన స్థితిలో కూర్చునేంత వరకు విమానం టేకాఫ్ చేయబోనని పైలట్ చెప్పినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో అటెండెంట్ అమర్యాదకంగా, దురుసుగా వ్యవహరించిందని బాధిత మహిళ ఆవేదన వ్యక్తంచేశారు. విమానం కదులుతున్నందున కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టాలని వారిని కోరడంతో సిబ్బంది తమను కిందకు దించేస్తామని బెదిరించినట్లు చెప్పారు. ఈ పరిణామంతో షాక్‌కు గురయ్యామని బాధిత మహిళ వాపోయారు. ఈ వివాదంతో విమానం తిరిగి బోర్డింగ్ ప్రదేశానికి వచ్చింది. 'అసౌకర్యం' కారణంగా ప్రయాణికులంతా కిందకు దిగిపోవాలని సిబ్బంది కోరారు. తిరిగి వారిని ఎక్కించుకొనే వేళ బాధిత మహిళలను మాత్రం విమానంలోకి అనుమతించలేదు. ఎందుకని ప్రశ్నిస్తే, ఒక్కొక్కరు రెండు సీట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. కారణంగా స్పష్టంగా చెప్పనప్పటికీ, తమ శరీర ఆకృతి, అధిక బరువు కారణంగానే తమను దించేశారని అర్థమైనట్లు సదరు మహిళ వాపోయారు. ఇలాంటి అవమానకర పరిస్థితి మరెవ్వరికీ ఎదురు కాకూడదన్నారు.

ఈ విషయంపై బాధితులు ఫిర్యాదు చేయడంతో సదరు విమానయాన సంస్థ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వారి టిక్కెట్ డబ్బులు వాపస్ చేయడంతో పాటు ఆ రోజు స్థానికంగా బస కల్పించినట్లు వెల్లడించింది. వారిద్దరికీ ఎదురైన చేదు ఘటనకు క్షమాపణలు చెప్పింది. ప్రయాణికులతో హుందాగా నడు చుకునేందుకు తమ సంస్థ కట్టుబడి ఉం దని తెలిపింది.

# హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ: ఇజ్రాయెల్ దాడిలో టాప్ కమాండర్ హతం

**వాషింగ్టన్, మార్చి 19:** హమాస్ అంతమే లక్ష్యంగా తీవ్ర దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ సైన్యం కీలక పురోగతి సాధించింది. గతవారం జరిపిన దాడుల్లో హమాస్ నంబర్ 3 కమాండర్ మార్వాన్ ఇస్సా హతమయ్యాడు. ఈ విషయాన్ని అమెరికా నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జేక్ సలివన్ ప్రకటించారు. హమాస్ మిలిటరీ డిప్యూటీ కమాండర్ అయిన ఇస్సా సెంట్రల్ గాజాలో జరిపిన ఇజ్రాయెల్ జరిపిన ఎయిర్‌స్ట్రైక్‌లో మరణించినట్లు అమెరికా పేర్కొంది. హమాస్‌పై పోరులో ఇజ్రాయెల్ కీలక పురోగతి సాధించింది. మిలిటెంట్ల కీలక బెటాలియన్‌లను విచ్ఛిన్నం చేయడమే కాకుండా టాప్ కమాండర్లతో సహా వేలమంది ఫైటర్లను ఇజ్రాయెల్ హతమార్చింది. గతవారం ఐడిఎఫ్ దాడుల్లో హమాస్ గ్రూప్ మూడో ర్యాంక్ కమాండర్ మార్వాన్ ఇస్సా హతమయ్యాడు. మిగతా టాప్ కమాండర్లు టన్నెల్స్‌లో దాక్కున్నారు అని జేక్ పేర్కొన్నారు. గత 5 నెలలుగా కొనసాగుతున్న దాడుల్లో హమాస్ టాప్



కమాండర్ మృతి చెందడం ఇజ్రాయెల్ అతిపెద్ద విజయంగా భావిస్తున్నారు. హమాస్ మిలిటరీ అధిపతి మహమ్మద్ దీఫ్ డిప్యూటీగా ఇస్సాను పేర్కొంటారు. మిలిటరీ కార్యకలాపాల్లో ఇస్సా చాలా చురుకుగా ఉండేవాడని, అక్టోబర్ 7 నాటి మారణకాండలో కీలకపాత్ర పోషించాడని ఇజ్రాయెల్ భావిస్తోంది. సెంట్రల్ గాజాలోని ఒక భూగర్భ సొరంగంలో దాక్కున్న ఇస్సా లక్ష్యంగా మార్చి 11న ఎయిర్ స్ట్రైక్ చేసినట్లు ఇజ్రాయెల్ దళాలు పేర్కొన్నాయి. అయితే ఈ దాడుల్లో మృతిచెందింది ఇస్సానా? కాదా? అనే వివరాలు తెలియాల్సి ఉందని ఐడిఎఫ్ అధికార ప్రతినిధి రేర్ అడ్మిరల్ డానియేల్ హగరీ పేర్కొన్నారు. ఈ దాడికి సంబంధించి ఇంకా పరిశోధిస్తున్నట్లు పూర్తి వివరాలు త్వరలోనే తెలుస్తాయన్నారు. కాగా, అతడు మృతి చెందినట్లు అమెరికా ప్రకటించడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ, మానవతా సాయం విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంబమిన్ నెతన్యాహు వైఖరి కారణంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఎడముఖం పెడముఖంగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు నెల తర్వాత సోమవారం ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. రఫాలో శరణార్థుల విషయమై మాట్లాడినట్లు తెలుస్తోంది. రోజురోజుకు గాజాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రఫాలో యుద్ధప్రణాళికల కోసం సీనియర్ అధికారులు బృందాన్ని అమెరికాకు పంపించడానికి నెతన్యాహు అంగీకరించినట్లు జేక్ సలివన్ తెలిపారు.

## తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో.. రామ్‌దేవ్‌బాబాకు సుప్రీంకోర్టు సమన్లు



**న్యూఢిల్లీ, మార్చి 19:** యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు మంగళవారం సుప్రీం కోర్టు సమన్లు జారీచేసింది. పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆయనతో పాటు మేనే జింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో ధిక్కార పిటిషన్‌పై సమాధానం ఇవ్వకపోవడంతో ఈ సమన్లు ఇచ్చింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. తమ ఉత్పత్తులు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తాయంటూ 'అసత్య', 'తప్పుదోవ' పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అయితే ఆ హామీని ఉల్లంఘించడంపై గత నెల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపాలంటూ రామ్‌దేవ్ బాబాకు, ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీచేసింది.

# బిజెపి విస్తరణకు మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ ఎంతో కృషి

### ప్రధాని నరేంద్రమోడీ భావోద్వేగం



**చెన్నై, మార్చి 19:** లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్రమోడీ దక్షిణ భారతదేశంపై దృష్టి సారించారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి తమిళనాడు తన మద్దతు గట్టిగా ప్రకటించిందని మోడీ మంగళవారం ప్రకటించారు. తమిళనాడులోని సేలంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ఏప్రిల్ 19న ప్రతి ఒక్క ఓటు బిజెపి, ఎన్‌డిఎకు వేయాలని తమిళనాడు నిర్ణయించింది. తమిళనాడులో బిజెపికి ప్రజలు ఇస్తున్న మద్దతు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మద్దతు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షుడు దివంగత కెఎన్ లక్ష్మణన్ రాష్ట్రంలో బిజెపి విస్తరణకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నప్పుడు ప్రధాని ఉద్వేగానికి లోనయ్యారు. బిజెపి ప్రధాన కార్యదర్శి ఆడిటర్ వి.రమేష్‌ను గుర్తుచేసుకున్నారు. పిఎంకెతో సీట్ల పంపకాల ఒప్పందం తరువాత ఎన్‌డిఎకు కొత్త శక్తి వచ్చిందని మోడీ అన్నారు. ఏప్రిల్ 19న జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులోని డాక్టర్ ఎస్ రామదాస్ నేతృత్వంలోని పిఎంకెతో అంతకుముందు రోజు బిజెపి సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ప్రాంతీయ పార్టీకి 10 కేటాయించడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కెఅన్నామలై, పిఎంకె వ్యవస్థాపకుడు రామదాస్‌లు తైలాపురంలోని ఆయన నివాసంలో ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా ఈ ఒప్పందం అధికారికంగా జరిగింది.

# 'మీవాళ్లు క్షేమంగా ఉన్నారు..త్వరలో తిరిగొస్తారు'

### బల్గేరియా అధ్యక్షుడికి మోడీ జవాబు

**న్యూఢిల్లీ, మార్చి 19:** సోమాలియా సముద్రపు దొంగల చేతిలో హైజాక్‌కు గురైన ఓ వాణిజ్య ఓడను భారత నౌకాదళం రక్షించడంతో బల్గేరియా అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలియచేశారు. మాల్టా పతాకంపై వెళుతున్న నౌకను సముద్రపు దొంగలు గతేడాది డిసెంబరులో హైజాక్ చేశారు. ఇతర దేశాల ఓడలను దోచుకునేందుకు దానిని మదర్‌షిప్‌గా ఉపయోగించే ప్రమాదం ఉందని భారత నేవీ గుర్తించింది. దానిని విడిపించేందుకు ఐఎన్ఎస్ కోల్‌కతా, ఐఎన్ఎస్ సుభద్రలతోపాటు సీ గార్డియన్ డ్రోన్లను మోహరించింది. ఆపరేషన్‌లో భాగంగా మన తీరానికి దాదాపు 2600 కిలోమీటర్ల దూరంలో వాయుసేన తన 'సి-17' రవాణా విమానం ద్వారా రెండు చిన్నపాటి యుద్ధ బోట్లను కచ్చితమైన ప్రదేశంలో జారవిడిచింది. మార్కోస్ కమాండోలూ కిందికి దిగి, దొంగల ఆటకట్టించారు. మొత్తం 17 మంది బందీలను విడిపించి 35 మంది సముద్రపు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. నౌక సిబ్బందిలో ఏడుగురు బల్గేరియా జాతీయులు ఉన్నారు. దీనిపై ఇప్పటికే ఆ దేశ విదేశాంగ మంత్రి మారియా గాబ్రియెల్ కృతజ్ఞతలు చెప్పగా, తాజాగా అధ్యక్షుడు రుమెన్ రాదేవ్ స్పందించారు. 'భారత నేవీ సాహసోపేత రెస్క్యూ ఆపరేషన్ విషయంలో ప్రధాని మోడీకి కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. 'ఏడుగురు బల్గేరియా జాతీయులు సురక్షితంగా ఉన్నారు. త్వరలో తిరిగి స్వదేశానికి చేరుకుంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు, హైజాకింగ్ వంటి చర్యల కట్టడికి మేం కట్టుబడి ఉన్నాం' అని మోడీ సమాధానం ఇచ్చారు. ఇప్పటికే 'స్నేహితులు ఉన్నది అందుకే కదా' అని మన విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా బల్గేరియాకు భరోసానిచ్చిన విషయం విదితమే.

# ఎన్నిసార్లు వాదించినా వాస్తవాలు మారవు

### చైనాకు భారత్ కౌంటర్



**న్యూఢిల్లీ, మార్చి 19:** అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా మొండి వాదనలు మానడం లేదు. దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) తమ భూభాగంలోని దేనని ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝాంగ్ షియాంగాంగ్ ఇటీవల వ్యాఖ్యానించారు. దీన్ని భారత్ తాజాగా తిప్పికొట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లె వేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్ మరో సారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను చైనా 'జాంగ్నాన్'గా పేర్కొంటోంది.'అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా రక్షణ శాఖ ప్రతినిధి చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను గమనించాం. ఈ వ్యవహారంలో నిరాధార వాదనలను పునరావృతం చేయడం ద్వారా..అవి వాస్తవాలుగా మారిపోవు. ఆ ప్రాంతం ఎల్లప్పుడూ మా దేశంలో అంతర్భాగం. మా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారు' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బల గాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రారంభించారు. అయితే.. అది తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు.. సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని బీజింగ్ ఇటీవల నోరు పారేసుకుంది. డ్రాగన్ సైన్యం సైతం ఇదే విధమైన వ్యాఖ్యలు చేసింది. రెండు సందర్భాల్లోనూ భారత్ విదేశాంగ శాఖ దీటుగా బదులిచ్చింది.

# లిక్కర్ పాలసీ కేసు: రూ.100 కోట్ల చెల్లింపులపై ఇడి ప్రకటన

### అక్రమంగా ఒక్క రూపాయీ లేదన్న ఆప్

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఢిల్లీ మద్యం విధానంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విడుదల చేసిన పత్రికా ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల ముందు తమ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. ఈ దర్యాప్తు సంస్థ బిజెపి పొలిటికల్ వింగ్‌లా పనిచేస్తోందని మండిపడింది. 2021,22 ఢిల్లీ మద్యం విధాన రూపకల్పన, అమలు ద్వారా ప్రయోజనాలు పొందడానికి భారతరాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత, అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితరులు కుట్ర పన్నారని ఇడి తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు ప్రతిఫలంగా ఆ పార్టీనేతలకు రూ.100 కోట్లు చెల్లించడంలో కవిత భాగస్వామి అయ్యారని పేర్కొంది. ఈ సందర్భంగా ఆప్ నేతలు మనీష్‌సిసోడియా, సంజయ్‌సింగ్ అరెస్ట్ విషయాన్ని ఇందులో పేర్కొంది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. గతంలోనూ ఇడి ఇలాంటి అవాస్తవ ప్రకటనలు విడుదల చేసింది. ఈ కేసులో 500లకు పైగా సోదాలు జరిపినా వేలమంది సాక్ష్యులను విచారించినా దర్యాప్తు సంస్థలకు అక్రమంగా ఉన్నట్లు నిరూపించేలా ఒక్క రూపాయి కూడా లభించలేదు. చిన్న సాక్ష్యాన్ని కూడా రికవరీ చేయలేదు. అందుకే విసుగెత్తిపోయి ఇలాంటి ఆరోపణలు చేస్తోంది. తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఒక్క కొత్త విషయం లేదు. ఇవన్నీ చూస్తుంటే కేసులో తటస్త దర్యాప్తు విధానాన్ని వదిలేసి బిజెపికి పొలిటికల్ వింగ్‌గా ఇడి పనిచేస్తున్నట్లు అనిపిస్తోంది. ఎన్నికల ముందు కేజ్రీవాల్, మనీష్‌సి సోడియా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు అని ఆ పార్టీ మండిపడింది.

## షాప్ కీపర్‌పై దాడిని నిరసిస్తూ ఆందోళన: బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య అరెస్టు

**బెంగళూరు, మార్చి 19:** కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువ నాయకుడు, బీజేపీ ఎంపీ తెజస్వి సూర్యను బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని సిద్ధన్న లేఅవుట్‌లో మొబైల్ దుకాణం నిర్వహిస్తున్న ముకేశ్ అనే యువకుడిపై ఓ వర్గానికి చెందిన యువకులు దాడికి పాల్పడ్డారు. దుకాణంలోని లౌడ్ స్పీకర్లలో హనుమాన్ చాలీసా పెట్టుకున్నాడనే కారణంతో అతడిని తీవ్రంగా కొట్టారు. కర్ణాటక రాష్ట్రానికి ఈ ఘటనను నిరసిస్తూ సిద్ధన్న లే అవుట్‌లో పెద్ద ఎత్తున్న ఆందోళనలు జరిగాయి. ఈ ఆందోళనల్లో ముకేశ్‌కు మద్దతుగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య కూడా పాల్గొన్నారు. ముకేశ్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆందోళన కారులను కంట్రోల్ చేసే క్రమంలో పోలీసులు తేజస్వి సూర్యను అదుపులోకి తీసుకున్నారు.

# అన్ని పథకాల్లోనూ కోతలే



మంగళవారం తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్ తదితరులు

## మాటలు మాని ప్రజల హితం కోసం పనిచేయండి

### సిఎం రేవంత్‌పై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విర్రవీగే మాటలు మాని ప్రజల హితం కోసం పని చేయాలని బిఆర్ఎస్ నేతలు కోరారు. తమ పార్టీ అధినేత కెసిఆర్ ఏదో తప్పు చేసినట్లుగా చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. విచారణల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను ఎగ్గొడుతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్‌లు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిఎం రేవంత్ మాట్లాడే భాషపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపించాలన్నారు. దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలు ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి చిల్లరగా మాట్లాడుతున్నారన్నారు. కవిత అరెస్ట్ సహా పలు ఘటనలు తమ పార్టీ అధినేత కెసిఆర్ లక్ష్యంగా జరుగుతున్నాయని అన్నారు. అధికారంలో ఉన్నామని భయపెట్టి పార్టీలో చేర్చుకుంటామంటే కుదరదన్నారు. అసమానతలు, అణచివేత వల్లే నక్సల్ ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు పట్టుకు వచ్చాయన్నారు. ఇలాగే కొనసాగితే తెలంగాణ గడ్డపై మరో ఉద్యమ పడుతుందని హెచ్చరించారు. కెసిఆర్ అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారన్నారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయినవారు ఉన్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల అమలులో రేవంత్‌తో చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. అమలు చేస్తున్నామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప ప్రజలకు మాత్రం అవి చేరడం లేదని ఆరోపించారు. ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సూచించారు. మీరు గేట్లు ఎత్తినా వచ్చేది తిరస్కరించిన అభ్యర్థులేనని అన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుపే లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో కచ్చితంగా 12 పార్లమెంటు సీట్లు, దేశంలో 400లకుపైగా సీట్లు బిజెపి గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర పధాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి బిజెపి ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలోన ఎస్సీ మోర్చా నాయకులు అనుసరించాల్సిన వ్యూహాలపై పలు సూచనలు చేశారు. 17 పార్లమెంటు నియోజకవర్గాలకు 17 మంది ఇంచార్జులను నియమించి ప్రతి పార్లమెంటు కేంద్రంలో ఐదువేల మంది ఎస్సీ ప్రతినిధులతో సమ్మేళనాలు నిర్వహించి మోడిని మూడవసారి ప్రధానమంత్రిని చేయడానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని ఎస్సీ కాలనీలలో కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి నరేంద్రమోడీ ఎస్సీలకు చేసిన పథకాలను ఇంటింటికి ప్రచారం చేసి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎక్కువ ఓట్లు బిజెపికి పడే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ విద్యార్థులు, యువకులు, మహిళలు తదితరులు కలిసి మోడీకి మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేయాలని కార్యకర్తలను సూచించారు.

## వేరుశెనగ సమస్యలకు ఇక్రిశాట్ చెక్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** వేరుశెనగ సాగులో ఫంగల్ సమస్యలకు చెక్ పెట్టాలని ఇక్రిశాట్ నిర్ణయించింది. తద్వారా దిగుబడులను పెంచేందుకు చర్యలు ప్రారంభించింది. దేశంలోని వివిధ శీతోష్ణ, భూసార పరిస్థితులను ఆధారంగా చేసుకుని అఫ్లోటాక్సిన్ (ఆస్పిరిజెల్లా)ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. అఫ్లోటాక్సిన్ క్యాన్సర్‌కు దారితీస్తుందని పరిశోధనలు స్పష్టం చేస్తుండటంతో ఆ ఫంగస్ సోకిన వేరుశెనగ వినియోగాన్ని ఇప్పటికే కొన్ని దేశాలు పూర్తిగా నిషేధించగా, మరికొన్ని దేశాలు కఠిన మైన నిబంధనలు అమలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్పిరిజెల్లాను నియంత్రించ గలిగితే వేరుశెనగ దిగుబడితోపాటు, రైతుల ఆదాయం కూడా పెరుగు తుందని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా దృష్టి సారించినట్ల ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## ఇఎన్‌టి వైద్యుడి మత్తుమందుల చీకటి దందా

### యాంటీనార్కొటిక్స్ బ్యూరో, టాస్క్‌ఫోర్స్ సంయుక్త దాడులు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ప్రాణాలు కాపాడే వైద్యుడిని కనిపించే దైవంగా కొలుస్తాం. కానీ, ప్రాణాంతక మత్తు మందును పక్కదారి పట్టిస్తూ సాక్షాత్తూ వైద్యుడే చీకటి దందాకు తెరతీసిన వైనాన్ని అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. మత్తు కోసం వినియోగించే మార్ఫిన్ ఇంజెక్షన్లు, మాత్రలను విక్రయిస్తున్న జగిత్యాలకు చెందిన ఈఎన్టీ వైద్యుడు మదన్‌మోహన్‌ను తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రెడ్ హాండెడ్‌గా పట్టుకున్నారు. 197।2024 ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. ఆయన నుంచి సెల్ఫేట్ ఇంజక్షన్ 50 యాంపిల్స్, మార్ఫిన్ సల్ఫేట్ 30 ట్యాబ్లెట్స్, బుప్రెజెసిక్ ఇంజక్షన్ 25 యాంపిల్స్, డయోజెపాల్ ఇంజక్షన్ 9 యాంపిల్స్‌తో పాటు మత్తు కలిగించే పలు ఇంజెక్షన్లు, మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, డ్రగ్ ట్రేడర్లు, నకిలీ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ మాఫియా నిర్లక్ష్యంతో ఇలాంటి ప్రాణాంతక మందులు అక్రమంగా బయటకు వస్తున్నాయని తెలంగాణ ఫార్మా సొసైటీ అధ్యక్షుడు డా.ఆకుల సంజయ్ రెడ్డి అన్నారు. మార్ఫిన్ డ్రగ్స్ వినియోగం శరీరంపై దుష్ప్రభావం చూపిస్తుందనీ, శారీరక, మానసిక, భావోద్వేగ సమస్యలకు కారణమవుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ చేసే సమయంలో నిపుణులైన వైద్యులే దీన్ని పేషెంట్‌కు ఇస్తారనీ, వైద్యుల సలహాతో కాకుండా వ్యక్తిగతంగా వినియోగించడం నేరం, ప్రమాదకరమన్నారు. ఒక్కసారి అలవాటైతే బానిసలవుతారనీ, ఆ మందు కోసం దిగజారి ప్రవర్తిస్తారనీ, ఏ మాత్రం మోతాదు పెరిగినా ప్రాణాలు పోతాయని ఈ సందర్భంగా డా.సంజయ్ రెడ్డి హెచ్చరించారు.

## రోడ్డెక్కిన భద్రాద్రి కొత్తగూడెం వైద్యకళాశాల విద్యార్థులు

### ప్రిన్సిపాల్ అరాచకాలు తట్టుకోలేం.. న్యాయం చేయాలంటూ నిరసన.. విచారణ చేపట్టిన అధికారులు



కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న వైద్యవిద్యార్థులు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 19, ప్రభాతవార్త:** 'వారేమి ఎల్‌కేజీ... యూకేజీ విద్యార్థులు కారు... ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నవారు... మరో నాలుగైదేళ్లలో వైద్యవృత్తిలో స్థిరపడేవారు... అందరికీ వైద్య సేవలు అందించాల్సిన వారు.. ఒక్కసారిగా రోడ్డెక్కారు. ప్లకార్డులు చేతబూని ఆగ్రహించారు. ఇన్నిరోజులు ప్రిన్సిపాల్ చేస్తున్న అరాచకాలను తట్టుకోలేక కళాశాల ఎదుట బైఠాయించారు. తమ సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, ప్రిన్సిపాల్ తీరు మారడం లేదని, వేదింపులు మరీ ఎక్కువయ్యాయని, క్రమశిక్షణ పేరుతో తమను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ సమస్యలను ప్లకార్డుల రూపంలో ఏకరువు పెట్టారు. తమ సమస్యలు అన్ని ఇన్నీ కావనీ... రోడ్డెక్కితేనైనా సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి గళం విప్పామని చెప్తున్నారు. హాస్టల్‌లో వాటర్ ప్యూరిఫైయర్ చెడిపోవడంతో మంచినీళ్ల బయట నుంచి కొనుక్కొని తాగాల్సి వస్తుందని సమాచారం. ఈ నెలలో ఫెస్ట్ ఉండగా తేదీలు ప్రకటించిన తర్వాత ఫెస్ట్‌ను క్యాన్సిల్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యార్థుళు ఫెస్ట్ కోసం ఏరానపరటులో చేసుకున్న తరుణంలో ఇలా రద్దు చేయడం పట్ల విద్యార్థులు ఆగ్రహంగా ఉన్నారు. అనేక మంది హాస్టల్ విద్యార్థులకు గొంతు గొంతు నొప్పితో బాధపడుతున్నట్లు చెప్పారు. అయినప్పటికీ అధికారులు ఎవరూ దీన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినపడుతున్నాయి. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎట్టకేలకు విద్యార్థులు ధైర్యం చేసం సోమ, మంగళవారాలు రెండు రోజుల పాటు కళాశాల ఎదుట కూర్చున్నారు.

**విచారణ చేపట్టిన అధికారులు**

వైద్య విద్యార్థులు రెండు రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమం, ఆందోళనపై అధికారులు విచారణ చేపట్టారు. ఖమ్మం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌తో సహా మరో ముగ్గురు విచారణ చేరశారు. కళాశాలలోని మెస్‌ని తనిఖీ చేశారు. బాలికల వసతి గృహంలో ప్రస్తుతం తనిఖీ చేపట్టారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. విచారణ సందర్భంగా విద్యార్థులు వాల్లకు చెప్పిన అంశాలు విని విస్తుపోయారు. కళాశాలలో జరిగిన ప్రతీ విషయాన్ని తమ విచారణలో వెలుగులోకి వచ్చిన నిజాలు అన్ని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ దృష్టికి నివేదిక రూపంలో తీసుకెళ్తామని విచారణ అధికారులు తెలిపారు.

**సమస్యలపై విచారణ కమిటీ ఏర్పాటు కలెక్టర్ ప్రియాంక ఆల**

మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేవని, హాస్టల్ ఫుడ్ నాణ్యత లేదని, తాగునీరు సక్రమంగా అందించడం లేదని, మెస్ ఛార్జీలు వసూలూ చేస్తున్నారని, అధిక బస్సు ఛార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపాల్, అసిస్టెంట్ క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్ క్యాంపస్‌లోకి ప్రవేశించి విడియోలో రికార్డులు చేస్తూ బెదిరిస్తున్నారని, క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి అనుమతించడం లేదని జిల్లాలోని మెడికల్ కాలేజీ ఎదుట, కలెక్టరేట్ ఎదుట వారు ధర్నా చేపట్టారు. కలెక్టర్ ఈ విచారణకు జెడ్పీ సిఇఒ ప్రసూనరాణి అధ్యక్షతన విచారణ కమిటీ మెంబర్లుగా సీపీవో శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి సూర్యనారాయణలు విచారణ చేస్తారన్నారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు

## 57 వేల ఎకరాల్లో పంట నష్టం

### 7 జిల్లాల్లో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, మామిడి, మిర్చి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల కారణంగా తెలంగాణలో 57 వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వీటిలో 38 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మిర్చి, జొన్న, శనగ ఉండగా, మరో 19 వేల ఎకరాల్లో ఉద్యాన పంట అయిన మామిడి, సపోటా, కూరగాయలు తదితర తోటలకు నష్టం వాటిల్లింది.

రాష్ట్రంలోని నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, కరీంనగర్, మెదక్, సిరిసిల్ల, సంగారెడ్డి తదితర జిల్లాల్లో ఈ పంట నష్టం సంభవించినట్లు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

ఆయా జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వానలతో పాటు, వడగండ్లు, ఈదురు గాలులు వీచడంతో పంటలు చేతికొచ్చే దశలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి కంకులు నేలవాలగా కొన్ని చోట్ల కోతకు సిద్ధంగా ఉన్న గింజలు రాలిపోయాయి. వడగండ్ల వానలు, ఈదురు గాలులతో మామిడికాయలు రాలి పోగా, అక్కడక్కడా చెట్లు విరిగిపడ్డాయి.

## సాగు భూముల్లో ప్రమాదస్థాయిలో రసాయనిక అవశేషాలు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతోంది. పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది.

### అరుణోదయ, ప్రజాసంఘాల కార్యకర్తలపై

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎసిఎఫ్) గౌరవ అధ్యక్షురాలు విమలక్క



ప్రసంగిస్తున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎసిఎఫ్) గౌరవ అధ్యక్షురాలు విమలక్క, చిత్రంలో మోహన్ బైరాగి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరుణోదయతో పాటు ప్రజాసంఘాల కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసిఎఫ్) గౌరవ అధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి డిమాండ్ చేశారు. మంగళవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసిఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసిఎఫ్)ను నిషేధిత సంస్థగా సిరిసిల్ల ఎస్పీ అఖిల మహాజన్ అభివర్ణించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ముఖ్యంగా సిరిసిల్లలో పోకల సాయికుమార్ అనే లా విద్యార్థితో పాటు పురుషోత్తమరావుతో పాటు అమాయకులపై తప్పుడు కేసులు గత ప్రభుత్వం నమోదు చేసిందని, వారిద్దరిని అరెస్టు చేసిన సందర్భంగా అరుణోదయపై తప్పుడుకేసులుపై నిరసించాలన్నారు. ప్రభుత్వ నిషేదిత సంస్థలో ఏ పార్టీలు, ప్రజా సంఘాలు న్నాయో కూడా తెలియకుండా ఎస్పీస్థాయి అధికారి ఇలా అబద్ధపు ప్రచారానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు.

విప్లవ సంస్థలపై నిషేధం ఎత్తివేయాలని ప్రజాస్వామికవాదులు కోరుకుంటున్న స్థితి రోజురోజుకు పెరుగుతోందని, కేంద్రంలో ఫాసిస్ట్ పోకడలకు వ్యతిరేకంగా పాలక ప్రతిపక్షాలను ఏకం చేస్తున్నామంటున్న కాంగ్రెస్ పాలకులు ఇలాంటి పోలీసు అధికారుల అసంబద్ధ వ్యాఖ్యలపై స్పందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమన్ని అణచడానికి సమైక్యాంధ్ర పాలకులు అరుణోదయపై కక్షగట్టితప్పుడు కేసులు పెట్టారని, తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అదే వరుసలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అరుణోదయ కార్యకర్తలపై కక్షగట్టి 2016 డిసెబరు 2న కార్యాలయంపై చట్టవిరుద్ధంగా దాడి చేసి అక్రమంగా తాళాలు వేశారని, 8 నెలల తర్వాత మమ్మల్ని వేధించినందుకు ప్రజల వ్యతిరేకతలను చూడాల్సి వచ్చిందన్నారు. ఇందుకుగాను ఇలాంటి సంఘటనలు సరిదిద్ది ప్రజాపాలన అందిస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని అధికారియే అరుణోదయపై ఇలాంటి అబద్దపు ప్రచారాలు చేయడాన్ని ఖండించారు.

ఈ సమావేశంలో ప్రజాసంఘాల నేతలు పట్లోల్ల నాగిరెడ్డి, మల్లేష్, గంగ, ఆంజనేయులు, రమేశ్, రాకేశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల పట్ల అప్రమత్తంగా ఉండండి

### రైతులకు వ్యవసాయ మంత్రి తుమ్మల సూచన

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** వాతావరణ మార్పుల కారణంగా కురుస్తున్న అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఈ వర్షాలకు అక్కడక్కడా పంట నష్టం జరిగినట్లు తెలుస్తోందన్నారు. అలాగే వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ అధికారులు రైతులకు అందుబాటులో ఉంచి తగు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం, మిర్చి తదితర పంటలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కల్లాలు తదితర ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యం, ఇతర పంటలు దెబ్బతిన్నకుండా రైతులకు తగు సూచనల ఇవ్వాలన్నారు.

## సామాజిక సమతుల్యత, సమగ్రాభివృద్ధికి సర్కారు బాటలు

### రేవంత్ వందరోజుల పాలనతో దేశానికి తెలంగాణ మోడల్

### రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రభుత్వం సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి అనే స్పృహతో పాలన సాగిస్తుందని ప్రతినియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని ఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వప్రతినిధి మల్లురవి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం వందరోజల పాలన దేశానికి ఆదర్శంగా ఉందని అన్నారు. కేబినెట్ కూర్పు మొదలుకొని సిఎం కార్యలయం పేషీ, ఇటీవల నియామకం చేసిన కార్పొరేషన్ కమీషన్‌లలలో ప్రభుత్వ సలహాదారులలో సామాజిక సమతుల్యత పాటించారు. కేబినెట్‌లో ముగ్గురు రెడ్డి సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా బిసి ఇద్దరు వెలమ ఒకరు ఎస్టీ ఒకరు కమ్మఒకరు బ్రాహ్మణ వర్గం నుంచి ఒకరు అని తెలిపారు. సిఎంఓ కార్యాలయంలో కూడ బ్రాహ్మణ, ముస్లిం, ఎస్సీఎస్టీ లకు సమాన ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. కార్పొరేషన్‌లలో కూడా బిసి వర్గం నుంచి 17 మందికి అవకాశం కల్పించారని ఎస్సీలకు 13మందికి ఎస్టీలకు ఇద్దరికి ఒక ఎస్సీకి ఐదుగురు మైనార్టీలకు అవకాశం కల్పించారు. సామాజికన్యాయం అనే ఇంది రాగాంధీ మూలసిద్దాంతం ఆధారంగా సమీకరణాలు చేశామని ప్రకటించారు.

## నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో కారు బోల్తా.. విద్యార్థి మృతి



విద్యార్థి క్షతిరాజ్(ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 19, ప్రభాతవార్త:** కారును నిర్లక్ష్యంతో వేగంగా నడుపుతూ అదుపు తప్పి కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వరంగల్ నిట్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇఫ్లూ వై జంక్షన్ వద్ద జరిగింది. ఎస్సై కాశి కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతానికి చెందిన క్షతిరాజ్(24) వరంగల్‌లోని ఎన్ఐటీలో (నిట్)లో చదువుతున్నాడు. అతని స్నేహితుడి ఇంటర్వ్యూ హైటెక్ సిటిలో ఉండటంతో అతనితో పాటు మరో నలుగురు కలసి అద్దెకారులో వరంగల్ నుంచి రాత్రి బయలుదేరారు. తార్నాక మీదుగా వచ్చారు. ఇఫ్లూ గేట్ వద్దకు రాగానే వేగంగా ఉన్న కారు అదుపుతప్పి అక్కడున్న వైజెంక్షన్ మలుపు వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న క్షతిరాజ్ మృతి చెందాడు. మరో నలుగురికి స్వల్ప గాలయ్యాయి. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయాలకు గురైన వారిని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒక్కడే కుమారుడు కావడంతో క్షతి రాజ్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి కొండా సురేఖతో కార్పొరేషన్ చైర్మన్ల భేటీ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఇటీవల పలు కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమితులై నేతలు మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి కొండా నివాసంలో కలిసిన సందర్భంగా ఆమె వారిని అభినందించారు. మంత్రి కొండాను కలిసిన వారిలో తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్ ఉన్నారు. అలాగే, పద్మశ్రీ పురస్కారగ్రహీత, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యతో పాటు పలువురు చిందు యక్షగాన కళాకారులు మంత్రి కొండాను కలిశారు. ఈ సందర్భంగా ఈ కళపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కళాకారులకు చేయూత ఇవ్వాల్సిందిగా మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏ సవరించిన టిఎస్‌ఆర్టీసి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల ఇంటి అద్దె భత్యం (హెచ్‌ఆర్‌ఏ)ను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. జీవో నం.53 ప్రకారం హెచ్‌ఆర్‌ఏ సవరణ చేయాలని 2020 లో యాజమాన్యాన్ని ప్రభుత్వం ఆదేశించింది. అప్పుడు ఆర్టీసీ ఉద్యోగుల పే రివిజన్ చేయకపోవడంతో హెచ్‌ఆర్‌ఏ సవరణను తాత్కాలికంగా సంస్థ నిలుపుదల చేసింది. తాజాగా 2017 పే స్కేల్‌ను విరిజన్ చేసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటిం చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జీవో నంబర్ 53 ప్రకారం ఉద్యోగుల హెచ్‌ఆంర్‌ఏను యాజమాన్యం సవరించింది. హెచ్‌ఆర్‌ఏ సవరణపై జరుగుతున్న అసత్య ప్రచారం నేపథ్యంలో ఈ వివరణను జారీ చేస్తున్నట్లు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది.

## దండుమైలారంలో పరువు హత్య?

### కుమార్తెను హతమార్చిన తల్లి



భార్గవి (19)

**ఇబ్రహీంపట్నం, మార్చి 19, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధి లోని దండుమైలారంలో దారుణం చోటుచేసుకుంది. కన్నతల్లే కూతురుని హతమార్చింది. చెప్పిన మాట వినట్లేదని.. తాము చెప్పిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడం లేదని కన్న కూతురినే కడతేర్చింది. చీరతో ఉరివేసి హతమార్చింది. ఇబ్రహీంపట్నం ఎసిపి రాజు, సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. దండుమైలారం గ్రామానికి చెందిన మోటే ఐలయ్య, జంగమ్మ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు. పెద్ద కుమార్తె భార్గవి (19) దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబిసెంట్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతుంది. ఇటీవల తల్లిదండ్రులు మేనభావను పెళ్ళి చేసుకోవాలని కూతురుని ఒత్తిడి తెచ్చారు.ఐతే భార్గవి దండుమైలారం గ్రామంలోనే ఓ యువకుడిని ప్రేమిస్తున్నానని అతనినే పెళ్ళి చేసుకుంటూనని మొండి చేసింది. కాగా సోమవారం తల్లిదండ్రులు వ్యవసాయపనికి పోలానికి వెళ్లిన సమయంలో ప్రేమించిన యువకుడు ఇంట్లోకి వచ్చి భార్గవితో మాట్లాడుతున్న సమయంలో తల్లి ఇంటికి వచ్చి చూసింది. కూతురిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కూతురు భార్గవిపై తల్లి దాడి చేసి చీరతో కూతురి మెడకు ఉరివేసి హతమార్చిందని పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి జంగమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిర్వహించి మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులకు అందజేసారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తరువాత పూర్తివివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

## రెండో విడత ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం

### ముగిసిన ఇంటర్ బ్రిడ్జికోర్సు పరీక్షలు

### వేగం పుంజుకున్న మూల్యాంకన ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు 14తో ప్రధాన సబ్జెక్టుల పరీక్షలు ముగియగా.. శుక్రవారం బ్రిడ్జికోర్సు పరీక్షలు ప్రారంభమై మంగళవారంతో ముగిశాయి. ఈ నెల 16నుంచి ఇంటర్ జవాబుపత్రాల మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం అయింది. నేటి నుంచి రెండో విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఇంటర్ జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనం శనివారం(16 మార్చి) నుంచి ప్రారంభమైంది. కొత్తగా భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ మూల్యాంకన కేంద్రం ప్రారంభం కాగా.. మొత్తం 16 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించారు. ఈ నెల 16 నుంచి ప్రారంభమైన మూల్యాంకనంలో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైంది. నేటి నుంచి(20 నుంచి) ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఇక మూడో విడతలో మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే చివరి విడత మూల్యాంకనం ఈ నెల 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఏప్రిల్ 10లోపుగా మూల్యాంకనాన్ని పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

**ముగిసిన బ్రిడ్జి కోర్సు పరీక్షలు..**

ఫిబ్రవరి 28 నుంచి మార్చి 14 వరకు ఇంటర్ ప్రధాన పరీక్షలు ముగిశాయి. తరువాత శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్‌కి సంబంధించిన బ్రిడ్జి కోర్సు పరీక్షలు ప్రారంభం కాగా.. మంగళవారంతోన బ్రిడ్జి కోర్సులు కూడా ముగిశాయి. మంగళవారం ఇంటర్ సెకండియర్ మోడరన్ లాంగ్వేజ్ పేపర్-2, జియోగ్రఫీ పేపర్-2 పరీక్షలు జరిగాయి. పరీక్షలకు 299 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 295 మంది హాజరు కాగా.. మరో నలుగురు గైర్హాజరయ్యారు. మంగళవారం జరిగిన ఇంటర్ సెకండియర్ మోడరన్ లాంగ్వేజ్ పేపర్-2, జియోగ్రఫీ పేపర్-2తో బ్రిడ్జికోర్సు పరీక్షలు కూడా ముగిశాయి. దీంతో మూల్యాంకన ప్రక్రియ వేగం పుంజుకుంది.

# ఖమ్మం బరిలో ఎవరు?

## టిడిపికి ఇస్తారంటూ ఊహాగానాలు

### సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్‌ను కలిసిన జలగం

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** బిజెపిలో ఖమ్మం లోకసభ టికెట్ హీట్ పెంచుతుంది. ఖమ్మం నుంచి బిజెపి పోటీ చేస్తుందా? లేదా ? అన్న అంశం సంగ్దిగ్ధంలో ఉంది. అయితే ఈ టికెట్‌ను టిడిపికి ఇస్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం టికెట్‌పై గందరగోళం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా 17 అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన లిస్టులో రెండు స్థానాలకు పెండింగ్‌లో ఉంచారు. వరంగల్, ఖమ్మం లోకసభ స్థానాలను పెండింగ్‌లో ఉంచారు. అయితే ఇందులో వరంగల్ స్థానం ఆరూరి రమేష్‌కు దాదాపుగా ఖరారు అయింది. కానీ ఖమ్మం పార్లమెంటు స్థానం విషయంలో ఇంకా పీట ముడి వీడటం లేదు. ఖమ్మం టికెట్‌ను బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరిన జలగం వెంకట్రావ్‌కు ఇస్తారన్న ప్రచారం జరిగింది. అయితే ఖమ్మం సీటు దాదాపుగా ఆయనకు ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో పెండింగ్‌లో పెట్టారు.

జలగం వెంకటరావు కూడా టికెట్ తనకే అంటూ ప్రచారం చేశారు. కానీ తాజాగా ఖమ్మం సీటును పొత్తులో భాగంగా టిడిపికి వెళ్తుందన్న ప్రచారం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఖమ్మం సీటుపై ఎడతెగని ట్విస్టు కొనసాగుతుంది. ఖమ్మం నుంచి బిజెపి పోటీ చేస్తుందా? లేదంటే టిడిపి పోటీ చేస్తుందా అన్న అంశం అధిష్టానం చూసుకుంటుందని అగ్రనేతలు పేర్కొంటున్నారు. ఖమ్మం సీటు విషయంలో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌ను సైతం జలగం వెంకట్రావ్ కలిసారు.

అయితే తాను మర్యాపూర్వకంగా మాత్రమే కలిసానని తెలిపారు. టికెట్ ఎవరికి అనేది త్వరలోనే తెలుస్తుందని, ఖమ్మం టికెట్ టిడిపి కేటాయిస్తారన్న అంశం తన పరిధిలోది కాదని చంద్రశేఖర్ పేర్కొన్నట్లు తెలిసింది. పొత్తుల అంశం పార్టీ పెద్దలు చూసుకుంటున్నారని, ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ఆశాభావం జలగం వ్యక్తం చేశారు.

# హైకోర్టును ఆశ్రయించిన ప్రణీత్‌రావు

## కస్టడీ రద్దు చేయాలని లంచ్‌మోషన్ పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** ఫోన్ టాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు హైకోర్టునున ఆశ్రయించారు. పోలీస్ కస్టడీ ఇస్తూ కింది కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ డిఎస్పీ ప్రణీత్‌రావు తరపు న్యాయవాది, హైకోర్టులో లంచ్‌మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. వాస్తవాంశాలను పరిగణలోకి తీసుకోకుండా, కింది కోర్టు కస్టడీకి ఇచ్చిందని ప్రణీత్‌రావు తన పిటీషన్‌లో పేర్కొన్నారు.
కస్టడీ సమయంలో అధికారులు సుప్రీంకోర్టు మర్గాదర్శకాలను పాటించడం లేదని, పిఎస్‌లో నిద్ర పోవడానికి సరైన సౌకర్యాలు కూడా లేవని ఆయన పిటీషన్‌లో తెలి పారు. విచారణ పూర్తయిన తర్వాత తిరిగి జైలుకు తరలించేలా ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరారు. దర్యాప్తులోని అంశాలను అధికారులు మీడియాకు లీక్ చేస్తున్నారని, వాటిని ఎందుకు లీక్ చేస్తున్నారో అందరికి తెలిసిన విషయమేనని తెలిపారు. రహస్యం పేరుతో బంజారాహిల్స్ లో పిఎస్‌లో విచారిస్తున్నారని, బంధు వులు, న్యాయవాదిని కూడా అనుమతించడం లేదన్నారు.

ఇంటరాగేషన్‌లో ఏఎస్పీ డి.రమేశ్ పాల్గొనకుండా నియంత్రించాలని, ఇప్పటికే సమాచారం అందించినందున కస్టడీ రద్దు చేయాలని ప్రణీత్‌రావు కోరారు. ప్రణీత్‌రావు కస్టడీపై పోలీసుల వివరణ కోరుతూ హైకోర్టు విచారణను బుధవారం నాటికి వాయిదా వేసింది.

## ఎన్నికల వేళ బ్యాంకుల్లో లావాదేవీలపై నిఘా: ఇసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి19:** పార్లమెంట్ ఎన్నికల వేళ... బ్యాంకుల్లో అనుమానస్పద లావాదేవీలపై నిఘా పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలల్లో రూ.లక్షకు మించి జమ, విత్ డ్రా చేసిన ఖాతాలు, ఒకే జిల్లాలో అనేక మందికి ఆన్‌లైన్ బదిలీ అయిన ఖాతాల వివరాలు సేకరించాలని సూచించింది. రూ.లక్షకు మించి జమ, డిపాజిట్ చేసిన అభ్యర్థిలలేదా కుటుంబ సభ్యులు, పార్టీల ఖాతాల వివరాలు సేకరించాలని తెలిపింది. రూ.10లక్షల జమ, డిపాజిట్ల వివరాలు ఐటీకి ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. బ్యాంకుల నుంచి జిల్లా ఎన్నికల అధికారులు సమాచారం తెప్పించుకోవాలని, అనుమానం ఉంటే వాటి వివరాలు ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ఇవ్వాలని తెలిపింది.

## రాహుల్ వ్యాఖ్యలు వక్రీకరించిన మోడీ

### టిపిసిసి సీనియర్ నిరంజన్

**హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రి మోడీ రాహుల్‌గాంధీపై అబద్దాలతో ఆయన వ్యాఖ్యలను వక్రీకరణ చేస్తున్నారని మతపరమైన ఆరోపణలు చేయడం తగదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## ఓటుకు లక్ష పంచినా

# పిఠాపురం 'జనసేన'దే

### దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేస్తా

### కాకినాడ లోక్‌సభ జనసేన అభ్యర్థిగా ఉదయ్.. పోటీచేసే అన్ని సీట్లు గెలుస్తాం: పవన్



**అమరావతి, మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఠా పురం గెలుపుతో ఎపి భవిష్యతను నిర్ధేసిద్ధామని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధిచేసి, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని హామీ నిచ్చారు. ఒక ఎమ్మెల్యే తలచుకుంటే ఎంత అభివృద్ధి చేయగలడో చేసి చూపిస్తానని పవన్ వెల్లడిం చారు. జనసేన పోటీచేస్తున్న 21 అసెంబ్లీ స్థా నాలు, రెండు పార్లమెట్ స్థానాల్లో భారీ మెజా ర్టీతో గెలిచి దేశం మొత్తం మనవైపు చూసేలా చేద్దామని ఆయన అన్నారు. పిఠాపురం నియెజ కవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 160 మంది పవన్‌సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మంగళవారం జనసేన కేంద్ర కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి పవన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాకినాడ లోక్‌సభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తారని పవన్ ప్రకటించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, పిఠాపురం నాకు ప్రత్యేకమైన న నియోజకవర్గమని, గెలుపుకోసం ఈ నియో జకవర్గాన్ని ఎంచుకోలేదని, రాష్ట్రం కోసం పనిచేసే నన్ను. గెలిపించే నియోజకవర్గం ఉండాలన్న సమ యంలో పిఠాపురం నుంచి వచ్చిన ప్రతి ఒక్కరూ మా నియోజకవర్గంలో పోటీచేయ్.. నిన్ను అసెం బ్లీకిపంపించే బాధ్యత మేంతీసుకుంటామని చెప్పి న తీరు నాగుండెను తాకిందని పవన్ తెలిపారు.

**అందరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తిని:** అందరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తిని, సమస్యను తగ్గించే వ్యక్తిని అని అన్నారు. సమాజాన్ని కలిపే వ్యక్తిని అని స్పష్టంచేశారు. ఒక్కసారి నేను పనిచేయటం చూస్తే నన్ను ఎప్పటికీ వదులుకోరు అని, మీ అందరి సహకారం, దీవెనలతో ఈ సార్వత్రిక ఎన్నికల్లో బలమైన విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పవన్ పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మధ్యతరగతి ప్రజలుఎక్కువగా ఉన్నారని, వారికి చేయూతనిచ్చేపథకాలు లేవని తెలిపారు. కడుపు కాలిన మత్స్యకారుల బాధను అర్థం చేసుకోగలను అనిపవన్ పేర్కొన్నారు.. ఉప్పాడ గ్రామం నిత్యం కోతకు గురవుతోందని, ఇప్పటికే పాత ఉప్పాడ గ్రామం మూడొంతులు కోతకు గురైందని తెలిపారు.

## నేడు తెలంగాణకు ఎన్డీఎస్ఏ కమిటీ రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు ఏర్పాటు చేసిన జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) కమిటీ రెండో దఫా రాష్ట్రానికి రానుంది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఈ కమిటీ బుధవారం నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించనుంది. నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం కానుంది.

మూడు బ్యారేజీలకు సంబంధించిన ప్రణాళిక, డిపిఆర్ తయారీ, హైడ్రాలజీ, ఇన్వెస్టిగేషన్స్, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, ఎన్డీఎస్ఓ, ఎస్డీఎస్ఓ ఇంజనీర్లతో పాటు సంస్థలు, నిపుణులతో సమావేశం జరపనుంది.
గత పర్యటనలో కొన్ని విభాగాల ఇంజనీర్లతో సమావేశమైన కమిటీ... వాటికి కొనసాగింపుగా ఈ దఫా భేటీ నిర్వహించ నుంది. అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు, ఇంజనీర్లు, సంస్థల ప్రతినిధులు అందుబాటులో ఉండేలా చూడాలని రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇప్పటికే సూచించింది. తెలంగాణ రాష్ట్రం ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబరేటీస్‌లో ఉన్న మూడు బ్యారేజీల మోడల్స్ పనితీరును కూడా పరిశీలించనున్నట్లు ఎన్డీఎస్ఏ కమిటీ తెలిపింది.

## జగిత్యాల సభలో మోడీ 'శక్తి' వ్యాఖ్యలపై ఇసికి ఫిర్యాదు

### రాహుల్‌పై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారం : డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 'శక్తి' వ్యాఖ్యలను ప్రధాని నరేంద్రమోడీ వక్రీకరణ చేశారని ఆయన వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని కాంగ్రెస్‌పార్టీ ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి మంగళవారం ఫిర్యాదు చేశాయి. తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను ప్రధానమంత్రి వక్రీకరణచేశారని ఆరోపించారు. ఉద్ధేశ్యపూర్వకంగా అబద్ధపు ప్రచారంచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. భారత్‌న్యాయ యాత్రలో రాహుల్‌గాంధీ 'శక్తి' అని చేసిన ఉద్దేశ్యం వేరని వాటిని ప్రధాని వేరే అర్థంలో చెప్పారని అన్నారు.

## చెట్టు కొమ్మ మీదపడి విద్యార్థి మృతి



మన్నె చింటు (ఫైల్)

**గజ్వేల్, మార్చి 19, ప్రభాతవార్త:** గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన మన్నె సత్తయ్య, రేణుక దంపతుల కుమారుడు మన్నె చింటు 10వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం అహ్మదీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి హిందీ పరీక్ష రాసి గ్రామానికి చేరుకున్నాడు. సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో గ్రామంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా గాలివానకు చెట్టు కొమ్మ విరిగి చింటు మెడపై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యార్థి మృతితో కొల్గూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

## మృతులపై రూ.36 లక్షల రివార్డు





**చర్ల, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన మావోయిస్టులపై రూ.36లక్షల రివార్డు ఉన్నట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు తెలిపారు. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోటలా ఉంది. ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు ఉధృతంగా ఉన్నాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఛత్తీస్‌గడ్ మధ్యలో ఇంద్రావతి నది ప్రవహిస్తుంది. ఈ ప్రాంతం పూర్తిగా దండకారణ్యం కావడంతో మావోలకు పెట్టని కోటలా ఉంది. ఛత్తీస్‌ఘడ్‌లో అలజడి జరిగినప్పుడు సేఫ్‌గా ఉండేందుకు గడ్చిరోలి అటవీ ప్రాంతానికి వెళ్తారు. నిత్యం మావోలు ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా భావించి తరుచూ అటు ఇటు మారాటాన్నిగమనించిన భద్రతా బలగాలు ఈ ప్రాంతంలో విస్తృతంగా కూబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతం నుంచి ఇంద్రావతి నది దాటుతున్నారన్న పక్క సమాచారంతో ఆ ప్రాంతంలో సీ 60 భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టారు. మావోయిస్టులు ఓ రహస్య ప్రాంతంలో సమావేశం అయ్యారన్న సమాచారంతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలకు మావోలు తారసపడ్డారు. పోలీసుల రాకను గమనించిన మావోలు వారిపై కాల్పులు జరిపారు. మావోలు కాల్పులు జరపడంతో విధిగా భద్రత బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేతలు నలుగురు మృతిచెందారు. మృతుల్లో డీవీసీ సభ్యులు వర్గీస్ మంగూ ప్లాటూన్ సభ్యులు కురసం రాజు వెంకటేష్‌గా పోలీసులు గుర్తించారు. వీరిపై రూ.36లక్షల రివార్డు ఉంది. ఘటనా ప్రాంతంలో ఏకే47 తుపాకీ, కార్బైన్, రెండు పిస్టల్స్ భారీ పేలుడు పదార్ధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## గోవా జైలు నుంచి డ్రగ్స్ స్మగ్లర్ ఓక్రాను హైదరాబాద్‌కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త:** పంజాగుట్ట పరిధిలో పట్టుబడ్డ నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ స్టాన్లీ వ్యవహారంలో టి.నాబ్ అధికారులు పురోగతి సాధించారు. ఈ కేసులో గోవాలోని కోల్వాలే జైలులో వున్న మరో నైజీరియన్ స్మగ్లర్ ఓక్రాను గోవా జైలు నుంచి పిటి వారంట్‌పై టి.నాబ్ పోలీసులు హైదరాబాద్‌కు మంగళవారం తరలించారు. ఓక్రా గోవా జైల్లో వుంటూ డ్రగ్స్ దందా సాగించినట్లు టి.నాబ్ అధికారులు తేల్చడం తెలిసిందే. ఓక్రాతో పాటు మరికొందరు నైజీరియన్లు గోవా జైల్లో వుంటూ అక్కడి నుంచి మాదకద్రవ్యాల సగ్లింగ్ చేస్తుండడం విదితమే. వీరిలో స్టాన్లీ కూడా ఒకడు. స్టాన్లీ ఇటివలే హైదరాబాద్‌లో దొరికిపోగా గోవా జైల్లో వున్న ఇతని సహచరుడు ఓక్రాను తాజాగా అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి, ఇక్కడి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం అతడికి 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలింరారు. ఇతన్ని మరింత విచారించేందుకు 7 రోజుల కస్టడీ పిటిషన్ కోరుతూ పంజాగుట్ట పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## హైదరాబాద్ చట్నీస్ హోటల్స్‌పై ఐటి దాడులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** హైదరాబాద్‌లో ఐటీ దాడులు కలకలం సృష్టించాయి.ప్రముఖ బ్రేక్‌ఫాస్ట్ ఫ్రాంచైజ్ చట్నీస్ హోటల్స్ లో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. హోటళ్లతో పాటు వాటి యజామానుల ఇళ్లలోనూ అధికారులు తనిఖీలు చేశారు. ఆ సంస్థ యజమాని అట్లూరి పద్మ, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు సన్నిహితులు కావడం గమనార్హం. అట్లూరి పద్మ కుమార్తె వివాహం ఇటీవల షర్మిల కుమారుడు రాజారెడ్డితో జరిగిన సంగతి తెలిసిందే. కాగా, జంట నగరాల్లో చట్నీస్ హోటళ్లు ప్రసిద్ది చెందాయి. అట్లూరి పద్మ పదేళ్ల కిందటే ఈ హోటల్‌ను ప్రారంభించి ప్రస్తుతం నగరంలో అనేక శాఖలను విజయవంతంగా నడుపుతున్నారు. తాజాగా ఐటీ దాడుల వార్త సంచలనంగా మారింది. దీనిపై ఇటు చట్నీల యాజమాన్యం కానీ, అటు ఐటీ అధికారులు కానీ ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘనా ఫుడ్స్ ఈటరీస్‌పై కూడా ఐటీ అధికారులు సోదాలు చేసినట్లు సమాచారం.

## సివిల్స్-2024 ప్రిలిమినరీ పరీక్ష వాయిదా

### జూన్ 16న నిర్వహణ.. కొత్త తేదీలను ప్రకటించిన యుపిఎస్‌సి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగాల భర్తీ కోసం.. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించనున్న సివిల్స్-2024 ప్రిలిమినరీ పరీక్షలు పరీక్షలు వాయిదా పడ్డాయి. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షతోపాటు ఫారెస్ట్ సర్వీస్ స్క్రీనింగ్ పరీలను కూడా వాయిదా వేశారు. దేశంలో ఈ ఏడాది ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షతోపాటు ఫారెస్టన సర్వీస్ పరీక్షలను వాయిదా వేసినట్టు యూపీఎస్సీ ప్రకటించింది. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షను మే 26న నిర్వహించాలని ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో ఆ తేదిని మార్చి జూన్ 16న సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షతోపాటు.. ఫారెస్ట్ సర్వీస్ స్క్రీనింగ్ పరీక్షను కూడా అదే రోజు నిర్వహించనున్నట్టు యూపీఎస్సీ మంగళవారం ప్రకటించింది. దేశంలో సివిల్ సర్వీసెస్‌లో 1056 పోస్టులకు, ఫారెస్ట్ సర్వీసులో 150 పోస్టులకు ఫిబ్రవరి 14న నోటిఫికేషన్ జారీ చేయగా.. మార్చి 6తో దరఖాస్తు గడువు ముగిసిన విషయం తెలిసిందే. సివిల్స్ మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 19న నిర్వహించనుంది.

## నీట్ దరఖాస్తుల్లో తప్పల సవరణకు అవకాశం

### 21 వరకు సరిచేసుకోవడానికి అవకాశం కల్పించిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఎంబీబీఎస్‌తోపాటు బీడీఎస్‌లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)- 2024 యూజీ, దరఖాస్తులో తప్పుల సవరణకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అవకాశం కల్పించింది. నీట్-2024కి సంబంధించిన అభ్యర్థులు ఈ నెల 6వ తేది వరకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే విద్యార్థులు దరఖాస్తు సమయంలో చేసిన తప్పులను సవరించుకోవడానికి ఈ నెల 18 నుంచి 21 వరకు అవకాశం కల్పించారు.

## భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

### సబ్‌కమిటీ సభ్యులు కోదండరామ్‌కు ఎస్ఎల్‌టిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుకు లోబడి భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సబ్‌కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరామ్‌కి సంఘం మంగళవారం హైదరాబాద్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15న హైకోర్టు డివిజన్ బెంచ్ ప్రభుత్వ ఉత్తర్వులు 2, 3 లను సమర్థిస్తూ భాషా పండితులకు మాత్రమే స్కూల్ అసిస్టెర్ బాషలుగా పదోన్నతులు కల్పించాలని తీర్పు ఇచ్చారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కర్రెం గౌరీశంకర్, నాయకులు హేక్ హాజీ నూరానీ, జగదీశ్వర్‌జీ, ఎండీ హమీద్ తదితరులు కోదండరామ్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు.

## జింక కొమ్ములు విక్రయించడానికి యత్నిస్తున్న నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ (సికిందరాబాద్), మార్చి 19, ప్రభాతవార్త:** అక్రమంగా జింక కొమ్ములను విక్రహించడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు వలపన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా సికింద్లాపూర్ గ్రామం నివాసి పండ్లు విక్రహించేవాడు పిట్టల శోభన్‌బాబు ఇలియాస్ రాజు (25), వరంగల్ జిల్లా దొమ్మాట గ్రమవాసి జనార్ధన చారీ కుమారుడు బోనాల నాగాచారి (40) గోల్డ్‌స్మిత్ పనిచేస్తూ బోయిన్‌పల్లిలో నివాసం ఉండేవాడు. పిట్టల శోభన్‌బాబు వద్ద నాగాచారి అప్పుడప్పుడు పిట్టమాంసం కొనేవాడు. ఈ క్రమంలో ఇద్దరికి పరిచయం ఏర్పడింది. శోభన్‌బాబు తనవద్ద జింక కొమ్ములు ఉన్నాయని సికింద్రాబాద్‌లో వాటిని ఎక్కువ ధరకు విక్రహించే ఏర్పాట్లు జరపాలని కోరాడు. ఇందకు అంగీకరించాడు నాగాచారి. ఈనెల 17న సూరారంలో ఓ ఏజెంట్ వద్ద రూ. 2వేలకు జింక కొమ్ములను కొని నాగాచారికి అందజేశాడు. మంగళవారం ఇంద్దరు నిందితులు కొమ్ములను విక్రయించడం కోసం బోయిన్‌పల్లిలోని వ్యవసాయ మార్కెట్ శంకర్ ఎన్‌క్లేవ్ సమీపంలో ప్రయత్నిస్తున్నారు. సమాచారం అందుకున్న అధికారులు బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ సమీపంలో వారిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి రెండు కొమ్ములను డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంలో ఆగని 'ప్రి లాంచ్' మోసాలు

### వెంచర్ల పేరిట ముందుగానే వసూళ్లు
### అదనుచూసి బోర్డు తిప్పేస్తున్న వైనం
### మొన్న సాహితీ ఇన్‌ఫ్రా, నిన్న హ్యాపిహోమ్స్, నేడు జెవి బిల్డర్స్
### యేడాదిన్నరలో రూ.2500 కోట్ల దోపిడీ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ సంస్థల మోసాలను నివారించేందుకు సర్కారు ఎన్ని కఠిన చట్టాలు చేసినా, ఎంత మంది మోసగాళ్లను అరెస్టు చేసినా గోల్‌మాల్ కార్యకలాపాలు ఆగడం లేదు. ఇప్పటి వరకు చిన్నా చితక ప్లాట్లు, ఒకటి రెండెకరాల వరకే జరిగిన మోసాలు ఇప్పుడు లేని భూమిని వు న్నట్లుగా చూపుతూ, వెంచర్ల పేరిట అమాయకుల నుంచి మొత్తం సొమ్మును సింగల్ పేమెంట్ కింద ముందుగానే వసూలు చేస్తూ వేల కోట్ల రూపాయలు దండుకుని బోర్డు తిప్పేస్తున్న వైనం నిత్యం వెలుగు చూడసాగింది. ఈ జాబితాలో ఏడాదిన్నర క్రితం పటాన్‌చెరులోని అమీన్‌పూర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించిన సాహితీ ఇ న్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సాహితీ ఇన్‌ఫ్రా) ముందు వరుసలో వుంది. ఈ సంస్థ రెండు వేల కోట్ల రూపాయలను దోచుకోగా దీని తరువాత షా మీర్‌పేట్‌లో ఏర్పాటైన హ్యాపి హోమ్స్ కంపెనీ 200 కోట్ల రూపాయలను దండుకుంది. ఇక తాజాగా ఉప్పల్‌లో జెవి బిల్డర్స్ పేరిట చీటర్ దంపతులు అమాయకుల నుంచి 300 కోట్ల రూపాయలను వసూలు చేసి ఉడాయించారు.

రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త తరహా మోసాలు అమాయకులను నిండా ముంచసాగాయి. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన ఈ మోసాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మరింత పెరగడం గమనార్హం. ఉన్నది లేనట్లు చూపుతూ కనికట్టు విద్య మాదిరిగా ఇంద్రజాలం, మహేంద్రజాలాన్ని ప్రదర్శిస్తూ అమాయకులను నిండా ము ంచుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీలు అన్ని ప్రాంతాలలో తిష్ట వేసినా వీటి ఆగడాలను నివారించేందుకు వున్న రెరాతో పాటు ఆయా ప్రాంతాలలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగం, ఆఖరుకు పోలీసులు సైతం ఏమీచేయలేక పోతుండడం విశేషం. గడచిన ఏడాదిన్నర కాలంలో నగర శివార్లలో రెండు బడా కంపెనీలు మరో చోటా సంస్థ ఏకంగా 2500 కోట్ల రూపాయలను అమాయకుల నుంచి దోచుకోవడం సర్కారీ విభాగాల పనితీరును ఎద్దేవా చేసేలా వుంది. ఇందులో మొదటగా చెప్పాల్సింది శివార్ల లోని పటాన్‌చెరు వద్ద గల అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఏర్పాటైన సాహితీ ఇన్‌ఫ్రా గురించి. ఈ సంస్థ 23 ఎకరాలలో 32 అంతస్తులతో 10 టవర్లు నిర్మిస్తున్నట్లు 2019లో భారీ ఎత్తున మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు ఆకర్షణీయమైన బ్రౌచర్లు, ఫ్లెక్సీలు విడుదల చేసింది. ఈ కంపెనీ ప్రీ లాంచ్ ఆఫర్‌ను అట్టహాసంగా సర్కారీ విభాగాల అధికారుల సమక్షంలో ప్రకటించింది. ఇందులో భాగంగా ఫ్లాట్లు కావాల్సిన వారు వంద శాతం డబ్బులను సింగల్ పేమెంట్‌గా ముందు గా చెల్లిస్తే మార్కెట్ ధరకన్నా తక్కువకు రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రచారం చేసింది. కంపెనీ తరపున వందల సంఖ్యలో ఉద్యోగులు జంట నగరాలు, శివార్లలో భారీగా ప్ర చారం చేయడంతో బీద, మధ్య తరగతి ప్రజలు ఫోలోమంటూ క్యూ కట్టి సదరు గోల్‌మాల్ కంపెనీలో రెండు వేల కోట్ల రూపాయలను చెల్లించారు. ఏడాది వ్యవధిలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రకటించిన కంపెనీ నిర్వాహకులు మూడేళ్లు దాటినా నిర్మాణం పనులు మొదలు పెట్టక పోవడంతో బాధితులు ఈ సంస్థ గురించి ఆరాతీయగా సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ చెప్పినట్లుగా 23 ఎకరాల భూమి లేదని తేలింది. ఈ కంపెనీకి వున్నది కేవలం తొమ్మిది ఎకరాల భూమి మాత్రమేనని తేలింది.
ఇదే సమయంలో ఈ సంస్థకు హెచ్ఎండిఎ అనుమతి కూడా లభించలేదని తేలింది. దీంతో బాధితులంతా తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని గొడవకు దిగడంతో ఏడాదిన్నర క్రితం వ్యవహారం రట్టయ్యింది. దీంతో కంపెనీ ఎండి లక్ష్మీనారాయణ సహా ఇతర నిర్వాహకులను సిసిఎస్ పోలీసులు అరెస్టుచేసి, ఆస్తులను జప్తు చేశారు. అయితే ఈ కేసులో బాధితులకు న్యాయం ఎప్పుడు జరుగుతుందనేది చూడాల్సి వుంది. ఇక దీని తరువాత షామీర్‌పేట్ కేంద్రంగా హ్యాపీ హోమ్స్ భువన్‌తేజ్ ఇన్‌ఫ్రా పేరిట జూబ్లీ హిల్స్ కు మాన్షన్ అపార్ట్‌మెంట్స్ లో నివసించే జెర్రిపోతుల ఫణి భూషణ్ రావు, అతని సమీప బంధువు రాజ్‌కుమార్‌లు ఓ సంస్థను మూడేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. ప్రీ లాంచ్ స్కీం కింద అమాయకుల నుంచి 200 కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తివేశారు. దీనిపై బాధితులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులోనూ బాధితులకు న్యాయం ఎప్పుడు జరుగుతుందో చూడాల్సి వుంది. ఇక తాజా గా ఉప్పల్‌లో జెవి బిల్డర్స్ పేరిట జ్యోతి, లక్ష్మీ నారాయణ అనే దంపతులు అమాయకులను అధిక వడ్డీలు, తక్కువ ధరకు ఖరీదైన ప్లాట్లు ఇస్తామని నమ్మించి 300 కోట్ల రూపాయల వరకు వసూలు చేసి బిచాణా ఎత్తేశారు. శివార్లలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాలో వీరి బాధితులు వున్నారు.

**బడాబాబులతో మోసకారి రియల్టర్లకు సంబంధాలు.. మొద్దునిద్రలో సర్కారీ విభాగాలు**

ఇదిలావుండగా అమాయకులను నిండా ముంచిన మూడు సంస్థలకు బడాబాబులతో సంబంధాలున్నాయని తెలుస్తోంది. ఆయా ప్రాం తాలలోని నాయకులకు తాయిలాలు ఇచ్చి వారి అండదండలతో మోసకారి రియల్టర్లు అమాయకులను ముంచడం ఆగడం లేదనడానికి ఏడాదిన్నరలో వెలుగుచూసిన మూడు సంస్థల గోల్‌మాల్ ఉద ంతాలు ఉదాహరణగా చెప్పాలి. ఇక ఈ మూడు గోల్‌మాల్ వ్యవహారాలలో మోసాలను నివారించేందుకు ఏర్పాటైన రెరాతో పాటు పోలీసు, రిజిస్ట్రేషన్, రెవెన్యూ వి భాగాలు ఘోరంగా విఫలమయ్యాయని చెప్పాలి. ఇందులో ముందుగా రెరా వైఫల్యం గురించి చెప్పుకుంటే రియల్ ఎస్టేట్ మోసాలను నివారించేందుకు 2018 జూన్‌లో ఏర్పాటయిన ఈ విభాగం ఇప్పటి వరకు ఒక్క సంస్థ గోల్‌మాల్‌ను కూడా ఆపలేక పోయింది. ఇక రెవెన్యూ విభాగం గురించి చెప్పుకుంటే కేవలం తొమ్మిది ఎకరాల భూమి కలిగిన సాహితీ ఇన్‌ఫ్రా 23 ఎకరాలు వున్నట్లు బహిరంగంగా ప్రకటించినా దీనిపై సమాచారం సేకరించడంలో అధికారులు విఫలమయ్యారనడం కాదనలేని వాస్తవం.
ఇక పోలీసు శాఖ గురించి చెప్పుకుంటే ఇటువంటి మోసాలను నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరిట ఓ విభాగం వున్నా ఆ విభాగంలోని అధికా రులు కూడా అమాయకులు మోసపోవడాన్ని ఆపలేక పోయారు. రిజిస్ట్రేషన్ల శాఖ అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా ఇందులో వున్న మతలబు ఏమిటనే దానిపై దృ ష్టి సారించి వుంటే మోసాన్ని ముందుగానే గుర్తించే వీలుండేదని నిపుణులు అంటున్నారు. ఇలా సర్కారీ విభాగాలన్నీ మొద్దు నిద్రలో వుండడంతో మోసకారి సంస్థల మోసాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' మాస్సీ భగత్స్ బ్లేజ్ రిలీజ్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పవర్‌ప్యాక్డ్ మ్యాసివ్ యాక్షనర్ ఉస్తాద్ భగత్‌సింగ్.. హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది... భగత్స్ బ్లేజ్ టీజర్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ప్లజెంట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు... ఉస్తాద్ భగత్‌సింగ్ తన రేంజ్‌ను విమర్శించే వారికి ఘాటుగా సమాధానం ఇస్తాడు. గాజు పగలే కొద్దీ పదునెక్కుద్ది.. గ్లాసంటే.. సైజు కాదు.. సైన్యం.. కన్పించని సైన్యం అని



కౌంటర్ ఇవ్వటం గూస్ బంప్స్ తెప్పించింది. హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ పాత్రను స్టైలిష్, పవర్‌ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు.. పంచ్ డైలాగులు పవర్‌ఫుల్‌గా ఉన్నాయి.. టీజర్‌లో పవన్ కళ్యాణ్ గన్స్ ఫైర్ చేయటం మెస్మరైజింగ్‌గా ఉంది... ఈ వీడియోలో హీరోయిన్ శ్రీలీల కూడ కన్పించారు.. యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉన్నాయి.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ఆకట్టుకుంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రానికి నిర్మాతలు..

# 'ఓం భీమ్ బుష్' సెన్సార్ కంప్లీట్: రిలీజ్‌కు రెడీ


శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనుగంటి , యువి క్రియేషన్స్, వి.సెల్యులాయిడ్ కాంబినేషన్‌లో రాబోతున్నచిత్రం ఓం భీమ్ బుష్... ఈచిత్రం ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది.. ఓవర్సీస్, కొన్ని ఇతర ప్రాంతాల్లో 21న ప్రీమియర్లు ప్రదర్శించనున్నామని మేకర్స్ తెలిపారు. ఈలోగా ఈచిత్రం సెన్సార్ పనులు పూర్తిచేసుకని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ఔటింగ్ అని తెలిపారు. ఇది



యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను సమానంగా ఆకట్టుకోనుందని తెలిపారు. కాలేజీ నేపథనయంలో బ్యాంగ్ బ్రోస్ ఫన్ ధమాకాతో సినిమా ప్రారంభంకానుంది.. ఆ తర్వాత భైరవపురం గ్రామంలో క్రేజీ రైడ్‌ఉంటుందన్నారు.. ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు సినిమా చివరల్లో భారీ ఎమోషన్‌తో ఊహించని ట్విస్టులతో అద్భుతంగా ఉంటుందని తెలిపారు. కాన్సెప్ట్ చాలాకొత్తగా ఉంటుందని తెలిపారు.. రిపోర్టులు పూర్తిగా పాజిటివ్‌గా ఉండటంతో మరో 3 రోజుల్లో సమ్మర్ ట్రీట్ అందించేలా భారీ అంచనాలతో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

రాజమౌళి తనయుడు కార్తికేయ రీసెంట్‌గా డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి కూడా అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.. మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకున్న ప్రేమలు చిత్రం కార్తికేయ సమర్పణలో తెలుగులోవిడుదలైంది.. ప్రముఖ బ్యానర్స్‌పై ప్రేమలు చిత్రాన్ని కార్తికేయ తెలుగు ప్రేక్షకులకు అందించారు.. ఇక్కడ కూడా సినిమా బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. రోజురోజుకీ ఈసినిమా తెలుగు వెర్షన్ కలెక్షన్స్ పెరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ బ్లాక్ బస్టర్ విజయం అందించిన నమ్మకంతోన కార్తికేయ ఇపుడు నిర్మాణ రంగంలోని కూడ అడుగుపెట్టారు.. బాహుబలి






వంటి సెన్సేషనల్ చిత్రాన్ని నిర్మించిన నిర్మాణ సంస్థ ఆర్కా మీడియా వర్క్స్ సంస్థతో కలిసి కార్తికేయ రెండు క్రేజీప్రాజెక్టులను రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టుల రూపకల్పనలో కార్తికేయతో నిర్మాత శోభు యార్లగడ్డ చేతులు కలుపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి ఈచిత్రాలకు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కార్తికేయ తెలుగులో విడుదల చేసిన ప్రేమలు చిత్రానికి ఫహాద్ ఫాజిల్ కూడ ఓ నిర్మాత అనే సంగతి తెలిసిందే.. దీంతోపాటు నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే.. ఆయన కార్తికేయ రూపొందించనున్న రెండుచిత్రాల్లో ప్రధానపాత్రలో కన్పించనున్నారు.. అందులో ఒకటి స్నేహాన్ని ఆధారంగాచేసుకుని రూపొందిస్తున్న 'ఆక్సిజన్' చిత్రం.. ఈచిత్రంతో సిద్ధార్థ్ నాదెళ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మరోచిత్రం థ్రిల్లింగ్ ఫాంటసీ నేపథ్యంలో రూపొందుతోంది.. డోంట్ ట్రబుల్ ది ట్రబుల్.. అనే టైటిల్‌నుఫిక్స్‌చేశారు. ఈచిత్రంతోనూ శశాంక్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.




# 5 భాషల్లో 'ఆదిపర్వం' ట్రైలర్

లక్ష్మీ మంచు ప్రధాన పాత్రలో నటించిన సోషియో ఫాంటసీ చిత్రం ఆదిపర్వం... ఈచిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించారు.. రావుల వెంకటేశ్వరరరావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఎఐ ఎంటర్‌టైన్‌మెంట్స్, సంయుక్త నిర్మాణంలోన ఐదు భాషల్లో ఈసినిమా రూపుదిద్దుకుంటోంది.. ఈచిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా ఐదు భాషల్లో టీజర్‌ను విడుదల చేశారు. తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్



ఎన్.గిరిధర్ చేతులమీదుగా ఆదిపర్వం తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే జె.అనిరుధ్‌రెడ్డి తమిళ ట్రైలర్‌ను విడుదల చేశారు.. నీలకంట కన్నడ ట్రైలర్‌ను, శిల్పా ప్రతాప్‌రెడ్డి మాలయాళ ట్రైలర్, చిత్ర సమర్పకుడు రావుల వెంకటేశ్వరరావు హిందీ ట్రైలర్‌ను విడుదలచేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, బిల్డర్ కైపా ప్రతాప్‌రెడ్డి, నటీనటులు ఢిల్లీ రాజేశ్వరి, సత్యప్రకాష్, శివ కంఠమనేని, వెంకట్‌కిరణ్, జెమినీ సురేష్.ఆదిత్య ఓం, శ్రీజిత ఘోష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, ఆర్‌డిఎస్ ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ హరీష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ, అన్ని రకాల ఎమోషన్స్ ఈచిత్రంలో ఉంటాయని తెలిపారు. అందరికీ ఈసినిమా నచ్చుతుందని అన్నారు.కార్యక్రమంలో దర్శకుడు సంజీవ్ మేగోటి, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు ప్రభు తదితరులు మాట్లాడారు.

# స్టార్ హీరో ప్రెస్టీజియస్ పాన్‌వరల్డ్ మూవీ 'కంగువ' టీజర్

నేషనల్ అవార్డు విన్నర్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రతిష్టాత్మక పాన్ వరల్డ్ మూవీ కంగువ.. టీజర్ విడుదలైంది.. ఈ టీజర్ విజువల్ వండర్‌ఫుల్‌గా ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది... కంగువ పాత్రలోసూర్య పోరాట యోధుడిగా కన్పించారు.. పులితోసూర్య చేసిన ఫైట్ సీక్వెన్స్ స్క్రీన్‌మీదే చూడాలని అన్పించేలా ఉంది.. హార్స్ ఫైటింగ్, బిగ్‌షిప్ వార్ సీన్స్ వరల్డ్ సినిమా హిస్టరీలోని ఎపిక్ వార్ మూవీస్‌ను కంగువ టీజర్ గుర్తుచేసింది.. హై క్వాలిటీ విజువల్స్‌ను దేవిశ్రీ ప్రసాద్



బ్యాగ్రౌండ్ మ్యూజిక్ మరింత ఎలివేట్ చేసింది... ఉదిరన్‌తో కంగువ చేసిన రూత్‌లెస్, ఫెరోషియస్ ఫైట్ టీజర్‌లో హైలెట్‌గా నిలిచింది.. ఈసినిమా కోసం హీరోసూర్య పడిన శ్రమంతా ఆయన మేకోవర్, క్యారెక్టర్ ప్రతిభించింది.. కంగువ సినిమాను భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కంగువ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కెఇ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పది భాషల్లో తెరకెక్కుతున్న కంగువ త్రీడీలోకూడా ప్రేక్షకుల ముందుకు రానుంది.. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈసినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ఈసినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

# ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'టెనెంట్'

పొలిమేర 2 బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత సత్యం రాజేష్ హీరోగానటిస్తున్నత ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్ టెనెంట్... వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్నార. ఈచిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్‌పై మోగుళ్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్‌రెడ్డి,ఎన్, సహనిర్మాత.. ఇప్పటిప విడుదలైన ట్రైలర్ మంచి స్పందన రాబట్టుకుంది. ప్రజంట్ జనరేషన్‌లో మహిళలు ఎంత



అప్రమత్తంగా ఉండాలో తెలియజేసేలా చాలా విలువైన కంటెంట్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం ఏప్రిల్ మూడో వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోది.. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ నటిస్తున్నారు.. సాహిత్య సాగర్

# ఘనంగా మురళీమోహన్ స్వర్ణోత్సవ వేడుక

## తెలుగు దర్శకులు, తెలంగాణ నటీనటుల నూతన కార్యవర్గానికి సత్కారం

సీనియర్ నటుడు మురళీమోహన్... తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అడుగిడిగి 50 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , తెలుగు సినిమావేదిక సంస్థలుఘనంగా మాట్లాడారు.. అట్లూరి పూర్ణచంద్రరావు గారిచేతుల మీదుగా 33వ ఏట కళామతల్లి ఆశీస్సులు పొందిన తాను,, నటుడిగా, వ్యాపారవేత్తగా విజయవంతంగా రాణించానని తెలిపారు. ఈ క్రమంలో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని అన్నా కార్యదర్శులు దామోదర ప్రసాదన, ప్రసన్నకుమార్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ఉపాధ్యక్షుడు వశిష్ట, తెలంగాణ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు మురళీమోహన్ ఔన్నత్యాన్నికొనియాడారు.స్వర్ణోత్సవ వేళ ఓ




సత్కరించాయి.. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా, వీస్ విజయ్ వర్మ పాకాలపాటి, నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదరప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్, వ్యాపారవేత్త కోగంటి సత్యం, 20 మందియువ కథానాయికల సమక్షంలో పండితుల వేదమంత్రాల మధ్య మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగిన కార్యక్రమంలో మురళీమోహన్ రు. ఇదే వేదికపై ఇటీవల జరిగిన ఎన్నికల్లో వీరశంకర్ అధ్యక్షునిగా విజయం సాధించిన తెలుగు దర్శకుల సంఘం కార్యవర్గాన్ని, శుభోదయం సుబ్బారావు నేతృత్వంలో విజయం సాధించిన తెలంగాణ మూవీ టెలివిజన్ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మురళీమోహన్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. నిర్మాతల మండలి అధ్యక్ష, గొప్పనటుడిని సత్కరించుకునే అవకాశం రావటం పట్ల చైతన్య జంగా, విజయ్ వర్మ ఆనందం వ్యక్తం చేశారు. రామ్ రామిరరెడ్డి అందించిన ప్రశంసా పత్రం, మిమిక్రీ రమేష్ చేసిన ఎంటర్‌టైన్‌మెంట్ ఆకట్టుకుంది. అంతేకాకుండా జర్నలిస్టులు ధీరజ్ అప్పాజీ, కూనిరెడ్డి శ్రీనివాస్‌లను మురళీమోహన్ సత్కరంచారు..

## నకిలీ మహిళా ఎస్ఐ అరెస్టు

### పోలీసుల అదుపులో మాళవిక



**నార్కట్‌పల్లి, మార్చి 19, ప్రభాతవార్త:** పెళ్లి సంబంధం కోసం అబ్బాయి తరఫు వాళ్లు చేసిన విచారణతో బయట పడ్డ నకిలీ మహిళా ఎస్సై ఉదంతం. 2018లో ఆర్పీఎఫ్ ఎస్సై పరీక్ష వ్రాసిన నార్కట్‌పల్లికి చెందిన మాళవిక అన్ని పరీక్షలలో అర్హత సాధించినప్పటికీ మెడికల్ చెకప్‌లో దృష్టి లోపం కారణంగా ఉద్యోగం సంపాదించలేకపోయింది కానీ అప్పటికే తాను ఎస్సైగా ఉద్యోగం సాధించబోతున్నట్లు తల్లిదండ్రులు, బంధువులందరికీ చెప్పుకుంది. ఉద్యోగం సాధించలేకపోయానని తెలిస్తే ఎక్కడ తన పరువు పోవడంతో పాటు తల్లిదండ్రులు బాధపడతారోనని నకిలీ అవతారమెత్తింది.ఎస్సై యూనిఫార్మ్ కుట్టించుకుని, ఐడి కార్డు చేయించి ఎస్సైగా చలామణి అయ్యింది.కేవలం కుటుంబం వరకే తన అబద్ధం ఉంటే బాగుండు కానీ తన అబద్ధాన్ని నిజంగా చలామణి చేయడానికి వెనకాడలేదు. శంకర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్నట్లుగా నమ్మించిన మాళవిక నార్కట్‌పల్లిలో ఎస్సైగా చలామణి అయ్యింది. యునిఫాంలోనే ఆలయాల్లో విఐపి దర్శనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళడం , పనులు చేయించడం వంటివి చేయడంతో పాటు ఇన్స్‌టాగ్రామంలో యునిఫాంతోనే రీల్స్ కూడా చేసింది.ఆఖరికి పెళ్ళి సంబంధం చూసేందుకు కూడా యూనిఫాంలోనే వెళ్ళింది.కాగా తాజాగా పెళ్ళి సంబంధం చూసిన వారి ఇంటి వారు ఆమె గురించి తెలుసుకోడానికి తమ సమీప బంధువులతో పై అధికారులను సంప్రదించగా అక్కడా మాళవిక మోసం బయటపడింది.దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.నేరాలను అరికట్టే పోలీసు వృత్తినే అడ్డు పెట్టుకుని నకిలీ ఎస్సైగా చలామణి అయ్యి ప్రజలను మోసం చేసిన మాళవికకు తగిన శిక్ష పడడంతో అందరికీ మరోమారు ఎవరు ఎంతటి సాహసానికి ప్రయత్నించరని పలువురు అభిప్రాయపడ్డారు.

# తాగునీటి అవసరాలకు ఇబ్బందులు లేవు

## రిజర్వాయర్లలో సరిపడా నీరు నిల్వలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రిజర్వాయర్‌లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి అవసరాలకు ఎవిధమైన ఇబ్బందులు లేవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబందిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పంచాయతీరాజ్ కమిషనర్‌న అనితా రామచంద్రన్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, మున్సిపల్ శాఖ డైరక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డిలు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టి, తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో ఏవిధమైన ఆందోళనలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీటి లభ్యత, వేసవి కాలంతో తాగునీటి సరఫరాకు తీసుకున్న చర్యలపై సంబంధిత శాఖ కార్యదర్శులతో సమీక్షించారు.

**పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ**
**జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్**

ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న పదవి తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌తో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. డిజిపి రవిగుప్తా, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేనలు ఈ టెలికాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎస్ఎస్‌సి పరీక్షలు మొదలై రెండు రోజులు అయ్యాయని, మిగిలిన పరీక్షలను కూడా ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్‌లు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు ప్రతి కేంద్రం వద్ద కనీసం ఒక కానిస్టేబుల్, హోంగార్డులను నియమించినట్లు తెలిపారు. పరీక్ష పేపర్లను తేవడం తిరిగి పోస్టాఫీసుకు తీసుకుని వెళ్లేటప్పుడు తగిన బందోబస్తు ఉండాలన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ, పోలీసు అధికారులు తగు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం వల్ల జిల్లా కలెక్టర్లను అధికారులను సిఎస్ అభినందించారు.

## బ్రిటన్ పిఎం రిషిసునాక్‌తో యుఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా భేటీ



**లండన్, మార్చి 19:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునక్‌తో జరిపిన భేటీ రాజకీయవర్గాల్లో సంచలనం కలిగించింది. బ్రిటన్ పర్యటనకువెళ్లిన బరాక్ ఒబామా ప్రధాని రిషిసునక్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. అంతర్జాతీయ వ్యవహారాలపైనే ఎక్కువ చర్చలు జరిగాయి. కృత్రిమమేధ కూడా వీరి చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని ఒబామా తనఫౌండేషన్ తర పున కొనసాగిస్తున్న పనులకు సంబంధించి లండన్‌కు వచ్చారని సునాక్ అధికారప్రతినిధి తెలిపారు. ఒబామా రాక బ్రిటన్ ప్రధానికి ఎంతో సంతోషం కలిగించిందని, ఒబామా ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం పట్ల హర్షం ప్రక టించారు. విదేశీ ఉపకార వేతనాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను ఒబామా ఫౌండేషన్ పర్యవేక్షిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌తో మొట్టమొదటిసారిగా బరాక్ ఒబామా భేటీ జరిగిందని బ్రిటన్ పరిశీలకులు చెపుతున్నారు. రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా పనిచేసి శ్వేతసౌధం వీడిన తర్వాత మొట్టమొదటిసారిగా బ్రిటన్ ప్రధానమంత్రిని కలిసారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. అంతకు ముందు కూడా 2016 ఏప్రిల్‌లో అప్పటి ప్రధాని డేవిడ్ కేమరూన్‌ను కూడా కలుసుకున్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో నెలకొన్న వివిధ సంక్షోభాలపై ఒబామా కూడా సునక్‌కు కొన్ని సూచనలిచ్చారని తెలుస్తోంది. 2023 మధ్యస్తంనుంచి బ్రిటన్ మాంద్యంలో కొనసాగుతోంది. యుకెలో జీవనవ్యయం తగ్గించడం, ద్రవ్యోల్బణం తగ్గించడం వంటి చర్యలపై దృష్టి పెట్టినట్లు సునక్ ప్రతినిధి చెప్పారు. 2025 జనవరిలో బ్రిటన్ మరోసారి సాధారణ ఎన్నికలకు వెళుతున్నది. ఈలోపే సునక్ తన పాలనా పటిమను నిరూపించుకోవాల్సి ఉంటుంది.

## మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

# 17మంది గద్వాల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**గద్వాల ప్రతినిధి, మార్చి 19, ప్రభాతవార్త:** మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో గద్వాలకు మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో 17 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గత ఎన్నికల ముందు నుంచి గద్వాల పురపాలక సంఘం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాలుగు నెలల తరువాత ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరిపోయారు. 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరికకు గత రెండు రోజుల రంగం సిద్ధం చేసుకున్నారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు 15 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్, ఇద్దరు బిజెపి కౌన్సిలర్‌లు మంత్రి సమక్షంలో చేరిపోయారు.

చైర్మన్ బిఎస్ కేశవ్ 28వ వార్డు, 3వ వార్డు గిరిజబాయ్, 15వ వార్డు బంగి ప్రియాంక 16వ సింగిరెడ్డి అనిత, 18వ వార్డు నరహరి గౌడ్, 20వ వార్డు మహేశ్వరి, 22వ వార్డు నాగరాజు, 25వ వార్డు మహేశ్ కుమార్, 26వ వార్డు కోరిలక్ష్మి, 32వ వార్డు కృష్ణ, 37వ వార్డు బుక్క శ్వేత, 24వ వార్డు శ్రీనివాసులు, 29వ వార్డు అరుణలు బిఆర్ఎస్ నుండి మంత్రి సమక్షంలో చేరారు.

## మైనర్‌కు బైక్ ఇచ్చిన తండ్రికి జైలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** మైనార్టీ తీరని కుమారుడికి బైక్ ఇచ్చిన తండ్రికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. ఈ నెల 8న హనుమకొండ తెలంగాణ జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ చిన్న గూడూరుకు చెందిన 14 ఏళ్ల అబ్బాయి బైక్ నడుపుతూ పట్టుబట్టారు. బాలుడికి వాహనం ఇచ్చిన కారణంగా తండ్రికి సురేష్‌కు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. రెండు రోజుల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి వీరస్వామి తీర్పునిచ్చారు.

## 17 పార్లమెంటు స్థానాలకు

### బిజెపి ఎస్సీ మోర్చా ఇన్‌చార్జిల నియామకం

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలకు సంబంధించి 17 స్థానాలకు ఎస్సీ మోర్చా ఇంచార్జ్‌లను మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియమించారు. ఈమేరకు రాష్ట్ర సెక్రటరీ ఉమాశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. 17 పార్లమెంటు స్థానాలకు ఎస్సీ మోర్చా ఇంచార్జ్‌లతో పాటు జోనల్ ఇంచార్జ్‌లను నియమించారు.

ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీం నగర్, నిజామబాద్, జహీరాబాద్, మెదక్‌కి జోనల్ ఇంచార్జ్‌గా రాష్ట్ర జనరల్ సెక్రటరీ శంకర్, మల్కాజిరిగి, సికింద్రాబాదద్, హైద రాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్‌కు జనరల్‌సెక్రటరీ కిరణ్, నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబుబాబాద్, ఖమ్మంకు మొగలయ్యలను నియమించారు.

# లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో రాజీపడొద్దు

## క్షేత్రస్థాయి పోలీసులతో సిటీ కొత్వాల్ సమీక్ష



లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై క్షేత్రస్థాయి పోలీసులతో సిటీ కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వ హిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:**వచ్చే మే నెలలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయి పోలీసులతో సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా ఆయా ప్రాంతాల పోలీసులు తమ తమ పోలీసు స్టేషన్లు, చెక్‌పోస్టుల నుంచి పాలొన్నారు. కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయిల సిబ్బంది ఈ సమీక్షలో నేరుగా కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎక్కడా రాజీపడరాదని, అన్నీ నిబంధనల మేరకే జరగాలని ఆదేశించారు.

ఎన్నికలకు ఇంకా కొంత సమయం వున్నా ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. చెక్‌పోస్టులు ఏర్పాటయినందున ఇక్కడ తనిఖీలు పక్కాగా జరగాలని, ఎలాంటి అ నుమానిత వస్తువులు వున్నా వెంటనే జప్తు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎ న్నికల వేళ లైసెన్స్ కలిగిన ఆయుధాలను వెంటనే వాటి యజమానుల నుంచి స్వాధీనం చేసుకోవాలని, అక్రమంగా వీటిని ఎవరు వాడకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు.

ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించే నాయకులు ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించకుండా చూడాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణ సాఫీగా సాగేందుకు ఇ ప్పటికే కొంతమేర కేంద్ర బలగాలు రంగంలో దిగాయని ఆయన తెలిపారు. ఎన్నికల నాటికి మరిన్ని బలగాలు వస్తాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్‌తో పాటు జాయింట్ పోలీసు కమిషనర్ (సమన్వయం) పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్నారు. ఆ యా ప్రాంతాల డిసిపిలు, ఇతర అధికారులు తమ తమ కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

# 'రజాకార్'కు వినోద పన్ను మినహాయిపు ఇవ్వండి

## పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఈ సినిమాను చూపించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ లేఖ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** రజాకార్ల రాక్షస సినిమాకు వినోదపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, పాఠశాల, కళాశాల విద్యార్తులకు ఈ సినిమా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిజెపి బండి సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు సిఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాసారు. రజాకార్ల రాక్షస పాలనలో తెలంగాణ ప్రజలు పడిన బాధలను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా రజాకర్ అన్నారు. నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించేందుకు ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని అద్భుతంగా తెరపై చూపించిన సినిమా ఇది అన్నారు. నాటి వాస్తవాలను నేటి తరానికి తెలియజేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని అవరోధాలు కల్పించినా వాటిని అధిగమించి సినిమాను అత్యద్భుతంగా తీసిన దర్శక, నిర్మాతలతో పాటు సినిమా యూనిట్‌ను అభినందించడంతో పాటు ప్రభుత్వ పరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీని ద్వారా ప్రజల్లోకి మంచి సందేశం పంపినట్లు అవుతుందన్నారు. ఎన్నో ఆటుపోట్లను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని నిర్మించిన రజాకార్ సినిమాకు వినోదపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా థియేటర్‌లలో ప్రత్యేక షో వేసి ఈ సినిమాను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించాలన్నారు. తద్వారా నాటి మహనీయులను స్మరించుకోవడంతో పాటు వారి పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఇంతటి చారిత్రాత్మక నేపథ్యం ఉన్న రజాకర్ సినిమాను థియేటర్‌లలో ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేందుకు యత్నిస్తున్న విషయం మా దృష్టికి వచ్చిందని, ఈవిషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు. ఇలాంటి సందేశాత్మక సినిమాలను ఎక్కువ థియేటర్‌లలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం

## 14 ఎంపి సీట్లు గెలుచుకుంటాం : ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ జి.చిన్నారెడ్డి

### కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పరంపర



**హైదరాబాద్, మార్చి 19,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డా.జిల్లెల చిన్నారెడినడ అన్నారు. తెలంగాణలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికల పరంపర అప్రతిహాతంగా కొనసాగుతూనే ఉంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌కు తాకిడి పెరిగింది. మంగళవారం వేర్వేరు సంఘటనలలో గాంధీభవన్‌లో తెలంగాణ ప్లానింగ్ కమిషన్‌వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి,టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ల సమక్షంలో బిఆర్ఎస్, బిజెపి నుంచి నాయకులు వచ్చిచేరారు. తెలంగాణ ప్లానింగ్ కమిషన్ వైస్‌చైర్మన్ గాంధీభవన్ మెట్లపై గొంటి విక్రమ్‌యాదవ్, మారమానిశ్రీశైలం యాదవ్,బైకనిశ్రీశైలం యాదవ్, సల్మాన్‌రాజ్ , ప్రేమ్ పద్మారావు, ప్రసాద్,జగన్నాథం వినయ్ బిఆర్ఎస్ నాయకులను చేర్చుకున్నారు. జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం చెందిన మజ్లిస్ అభ్యర్థిగా శాసనసభకు గొంటి విక్రమ్‌యాదవ్ పోటీచేవరారు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున చేరినారు. ఈ సందర్భంగా చిన్నరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 14ఎంపిలు గెలుచుకోవడం ఖాయమని అన్నారు. వందరోజుల రేవంత్‌రెడ్డి పాలనకు తెలంగాణ ప్రజలు నీరాజనం పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ సమక్షంలో బిజెపి నాయకులు గణేష్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రజలకు అందుబాటులో ఉంటా

## మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ వరంగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్యలతో కలిసి ముఖ్య అతిథిగా కడియం పాల్గొని మాట్లాడుతూ వర్ధన్నపేట నా సొంత నియోజకవర్గం అయినా ఇన్ని రోజులు కార్యకర్తలకు దగ్గరగా రాలేకపోయాను. పార్టీ కట్టుబాట్లకు కట్టుబడి దూరంగా ఉన్నానని, ఈ రోజు నా కూతురుకు ఓటు వేయమని అడగడానికి మీ ముందుకు రాలేదని, నా పార్టీ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించేందుకు వచ్చానన్నారు. కడియం శ్రీహరి వర్ధన్నపేట ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ అవసరాలను బట్టి కార్యకర్తల అవసరాలను బట్టి ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉంటానన్నారు. ఆరూరి రమేష్‌కు పార్టీ చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిందన్నారు. గడిచిన పదేండ్లలో పార్టీని కొంత నిర్లక్ష్యం చేసిన మాట వాస్తమే. పార్టీ నిర్మాణంలో జరిగిన పొరపాట్లను సవరించుకుందామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఖచ్చితంగా ఎగిరేది గులాభి జెండానే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో అసలు హామీలే నెరవేరలేదన్నారు. నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమన్నారు. నేను ఎవరికి మోసం చేయలేదన్నారు. ఎవరికి ద్రోహం చేయలేదన్నారు. నేను ఎంత నిజాయితీగా పనిచేసానో నా బిడ్డ కూడా అంతే నిజాయితీగా పనిచేస్తుందన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అన్ని వేళలా అందుబాటులో ఉంటామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి నేను ఇంచార్జిగా ఉంటానన్నారు. త్వరలోనే నియోజకవర్గ కమిటీ వేసుకుందామన్నారు. పార్టీని కాపాడుకుందా. కార్యకర్తలను కాపాడుకుందామన్నారు. అందరు కలిసి కట్టుగా చేసి గులాభి జెండాను ఎగురవేద్దామన్నారు.

## బిఆర్ఎస్‌కు మహారాష్ట్ర జనరల్ సెక్రటరీ రాజీనామా

### ఎన్సీపిలో చేరిక, బిఆర్ఎస్‌కు భారీ షాక్

### కారు దిగుతున్న నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 19:** బిఆర్ఎస్‌ను కష్టాలు వీడటం లేదు. ఓవైపు తెలంగాణలో ఎంపీలు,ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతుంటే... పక్క రాష్ట్రం మహారాష్ట్రలోనూ బిఆర్ఎస్ నేతలు కారు దిగి వేరు పార్టీలో చేరుతున్నారు. తాజాగా మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మాణిక్‌రావు కదం బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు కారు దిగి వెళ్లిపోతున్నారు. మాణిక్‌రావు కదం మహారాష్ట్రలో ప్రముఖ నాయకుడిగా ఉన్నారు. గతంలో కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి... జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదటగా మహారాష్ట్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలో పలు పార్టీల నాయకులను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కాగా, మహారాష్ట్ర నేతలు కెసిఆర్ వైఖరిపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్‌ను వీడిన మాణిక్‌రావు కదం అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీలో చేరారు. ఆయనకు ఎన్సీపీ రైతు సంఘం అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చింది. మాణిక్‌రావు కదంతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కూడా ఎన్‌సీపీలో చేరారు. ఈమేరకు వారు బిఆర్ఎస్ అధినాయకత్వానికి లేఖ రాశారు. తాము తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ దందా పేరిట గొలుసుకట్టు వ్యాపారం

## రూ.500 కోట్లు సేకరించి దంపతుల పరార్

### కమీషన్‌కు ఆశపడి మోసపోయిన బాధితులు.. కేసు నమోదు



లక్ష్మీనారాయణ, జ్యోతి దంపతులు (ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 19, ప్రభాతవార్త :** రియల్ ఎస్టేట్ దందా పేరుతో ప్రజల నుంచి కోట్ల రూపాయలు సేకరించి అమా యకులను మోసంచేసి పరారైన ఒక రియల్ ఎస్టేట్ సంస్థ ఉదం తం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ నల్లచెరువు వద్ద ఉన్న ఓ భవనంలో జెవి రియల్ ఎస్టేట్ బిల్డర్స్ పేరుతో ఎపిలోని కర్నూల్‌కు చెందిన వేలూరి లక్ష్మీనారాయణ, జ్యోతి మూడేళ్ల క్రితం ఒక సంస్థను ఏర్పాటు చేశారు. జనగామ, వడ్లకొండ, యాదాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఫామ్‌ల్యాండ్ పేరుతో వ్యాపారం ప్రారంభించారు. తాము వెంచర్లు వేశామని, పెట్టుబడులు పెడితే నెలనెల వడ్డీ ఇస్తామని, అసలు మొత్తం కూడా వెనక్కి వచ్చేస్తుందని ప్రజలను నమ్మించారు.

ఉప్పల్‌కు చెందిన గందె రాజు మొదట్లో రూ.4లక్షలు ఇందులో పెట్టుబడి పెట్టారు. ఆయన పేరుతో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేయించారు. అంతేకాకుండా ఆయనకు నెలకు రూ.7వేల చొప్పున లాభాలు పేరిట అతని బ్యాంక్ ఖాతాలో జమచేశారు. అలా కొద్ది నెలలు గడిచిన తర్వాత వడ్డీ వస్తున్నదన్న ఆలోచనతో అతను మరో 18లక్షలు అదే సంస్థలో పెట్టుబడి పెట్టారు. ఇదిలా ఉంటే పెట్టుబడులు పెట్టిన వారిని బ్యాంకాక్, దుబాయ్ వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి మరింత నమ్మించారు. పెట్టుబడి పెట్టిన వారు మరికొందరిని చేర్పిస్తే కమీషన్లు ఇస్తామని జ్యోతి, లక్ష్మీనారాయణ నమ్మించారు. తన బంధుమిత్రుల నుంచి రూ.2.5 కోట్లు మేర పెట్టుబడులు పెట్టించారు. ఈ తతంగాన్ని గొలుసుకట్టు స్కీమ్‌గా మార్చివేశారు. ఈ సంస్థలో 7వేల మందికిపైగా పెట్టుబడులు పెట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పెట్టుబడులు పెట్టినవారి ఖాతాలోకి ఈ నెల నగదు జమ కాకపోవడంతో బాధితులు జెవి డెవలర్స్ సంస్థకు వెళ్లారు. వారం రోజులుగా ఆ కార్యా లయానికి తాళం ఉండడంతో నిర్వహకులు సంస్థ వద్దకు వెళ్లగా తాళం వేసి ఉన్నట్లు తెలిపారు. దీంతో తాము మోసపోయినట్లు గమనించిన బాధితులు ఉప్పల్ పోలీసులను ఆశ్రయించారు. సోమవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 20లోగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లిస్తాం

## యూనియన్ ప్రతినిధులకు ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కర్ణన్ హామీ

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఈనెల 20వ తేదీ వరకు చెల్లిస్తామని ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కర్ణన్ హామీ ఇచ్చారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తెలిపారు. ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాన్ని వెంటనే చెల్లించాలనీ లేనిపక్షంలో ఈనెల 22 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ఏఐటీయూసీ సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కర్ణన్ ఈమేరకు హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణలోని ఎన్‌హెచ్‌ఎం మిషన్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.380 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించాలని ఆయన కమిషనర్‌ను కోరారు. మార్చి 7న రాష్ట్రవ్యాప్తంగా డీఎంహెచ్‌వో కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందనీ, అయినప్పటికీ నేటికీ కేంద్రం విడుదల చేయాల్సిన నిధులు విడుదల చేయకుండా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వమైనా దీనిని సరిచేసి కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ హామీ ఇచ్చిన ప్రకారం ఈనెల 20లోగా జీతాలు విడుదల చేయాలనీ, లేనిపక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు వెళతామని ఈ సందర్భంగా నరసింహ స్పష్టం చేశారు.




# ఐపిఎల్‌లో వారి పేరు చెబితేనే

# విధ్వంసం

## ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసే టాప్ టెన్ బ్యాటర్లు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాత వార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే విధ్వంసకర ఆట. కొలి ఓవర్ తొలి బంతి నుండే ఎదురుదాడే వ్యూహంగా విధ్వంసకర బ్యాటర్లు చెలరేగిపోతారు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ బ్యాటర్లు వీరవిహారం చేస్తుంటే క్రికెట్ అభిమానులు మంత్రముగ్దులవుతారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికి ఐపీఎల్ 16 సీజన్లను పూర్తి చేసుకుని ఇప్పుడు 17వ సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటి వరకూ పూర్తయిన ఐపీఎల్ సీజన్లలో ఎందరో విధ్వంసకర బ్యాట్స్‌మన్‌లుగా రికార్డుకెక్కారు. క్రిస్ గేల్ నుండి గిల్ వరకూ తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించారు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఉన్న అటువంటి టాప్ 10 ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే యూనివర్సిల్ బాస్‌గా క్రిస్ గేల్ గుర్తింపు తెచ్చుకున్నాడు.

తొలి బంతి నుండి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే గేల్ ఒక్కసారి క్రీజులో నిలదొక్కుకున్నాడంటే బంతులు బౌండరీలు దాటాల్సిందే. నీళ్లు తాగినంత సునాయాసంగా గేల్ సిక్సర్లను బాదేస్తాడు. ఐపీఎల్ వచ్చిన తొలి నాళ్లలో శతకం సాధించడమే ఒక పెద్ద విషయమే కాకుండా ఆశ్చర్యంగా ఉండేది. కానీ క్రిస్ గేల్ 175 పరుగులతో సునామీ సృష్టించాక ఇది సామాన్యమైపోయింది. తర్వాత చాలా మంది విధ్వంసకర ఆట తీరుతో శతకాలు సాధించారు. 2013లో పుణెవారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగుళూరు తరపున బరిలోకి దిగిన గేల్ 175 పరుగులతో బౌలర్లను ఊచకోత కోశాడు. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీలు అవతలపడేశాడు. ఇప్పటి వరకూ ఈ రికార్డును దాటే మొనగాడు రాలేదు. కాగా 2008లో ఐపీఎల్‌లో సెంచరీ అంటే అప్పట్లో పెద్ద విషయమే. శతకం చేస్తే అందరూ ఆశ్యర్యపోవాల్సిందే. అప్పుడే కోతకత్తా నైట్ రైడర్స్ తరపున బరిలోకి దిగిన మెక్ కల్లమ్ బెంగుళూరు బౌలర్లను ఓ ఆట ఆడుకున్నాడు. 158 పరుగులతో ఐపీఎల్ శతకం చాలా తేలికని బ్యాటర్లకు అర్థం అయ్యేలా చేశాడు. ఇక గత ఏడాది జరిగిన ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరపున బరిలోకి దిగిన డికాక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై డికాక్ 140 పరుగులతో భారీ శతకం సాధించి రికార్డు సృష్టించాడు. విధ్వంసకర ఆటను ఆడే ఆటగాడుగా ఏబీ డివిలియర్స్ పేరుతెచ్చుకున్నాడు. బంతిని మైదానం నలుమూలల సునాయసంగా ఆడగల విధ్వంసకర ఆటగాడిగా స్థానం సంపాదించాడు. అతని షాట్లు చూస్తే క్రికెట్ గురించి తెలిసిన వారెవరికైనా మతిపోవాల్సిందే. 2015 ఐపీఎల్ బెంగుళూరు తరపున బరిలోకి దగిన డివిలియర్స్ ముంబాయి బౌలర్లను ఉతికి ఆరేస్తూ 133 పరుగులు చేశాడు. టీమిండియాలో స్టార్ ఆటగాడుగి ఉన్న కెఎల్ రాహుల్ 2020 సీజన్‌లో అద్భుత శతకంతో అభిమానులను అలరించాడు. పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగిన రాహుల్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరుపై 132 పరుగులతో చెలరేగాడు. శుభమన్ గిల్ విషయానికి వస్తే గత ఏడాది జరిగిన ఐపీఎల్‌లో నయా స్టార్ గిల్ చెలరేగిపోయాడు. గుజరాత్ తరపున బరిలోకి దిగిన గిల్ ముంబయిపై 129 పరుగులు చేసి తన సత్తాను విశ్వవ్యాప్తంగా తెలియచేశాడు. ఈ సారి గుజరాత్ కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్న గిల్ బ్యాట్ నుండి మరికొన్ని ఇన్నింగ్స్‌లు అభిమానులకు చూపిస్తాడనేది నమ్మకం అభిమానుల్లో ఉంది. ఐపీఎల్ 2012 సీజన్‌లో తన తడాఖా చూపించాడు.

ఆ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగుళూరు తరపున బరిలోకి దిగిన గేల్ 128 పరుగులతో బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాడు. రిషబ్ పంత్ విషయానికి వస్తే 2018లో జరిగిన ఐపీఎల్‌లో హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిలీన క్యాపిటల్స్ తరపున బరిలోకి దిగిన పంత్ 128 పరుగులతో సత్తా చాటి తాను ఎంత విలువైన ఆటగాడినో అందరికీ తెలిసొచ్చేలా చేశాడు. కాగా 2010లో జరిగిన ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగిన మురళీ విజయ్ రాజస్థాన్ రాయల్స్‌పై అద్భుత ఇన్నింగ్స్ ఆడేడు. 127 పరుగులతో కీలక ఇన్నింగ్స్ సాధించాడు. డేవిడ్ వార్నర్ ఐపీఎల్ 2021 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున బరిలో నిలిచిన వార్నర్ కోల్‌కతాపై చెలరేగాడు. 126 పరుగులు చేసి ప్రత్యర్థులకు తన సత్తా ఏమిటో చూపించాడు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బిగ్ షాక్

## మూడు ఐపిఎల్ మ్యాచ్‌లకు హసరంగ దూరం




**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు సంబంధించిన 17వ సీజను కొన్ని గంటల వ్యవధిలో కౌంట్‌డౌన్ ప్రారంభం కాగానే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు పెద్ద షాక్ తగిలింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడే తొలి మూడు మ్యాచ్‌లకు శ్రీలంక లెగ్ స్పిన్నర్ వానిందు హసరంగ దూరం కానున్నాడు. జాతీయ జట్టు విధుల కారణంగా అతడు ఐపీఎల్-2024 సీజన్ కోసం భారత్‌కు ఆలస్యంగా రానున్నాడు. గత ఏడాది జరిగిన మినీ వేలంలో హసరంగను 1.5 కోట్ల రూపాయలకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. గత ఏడాది అగస్టులో టెస్టు క్రికెట్‌కు రిటైర్మంట్ ప్రకటించిన హసరంగ తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. దీంతో బంగ్లాదేశ్‌తో మార్చి 22 నుండి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌కు అతడిని ఎంపిక చేశారు. ఈ సిరీస్ ఏప్రిల్ 3న ముగియనుంది. అనంతరం హసరంగ భారత్ చేరుకుని ఎస్‌ఆర్‌హెచ్ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. కాగా హసరంగ గత మూడు సీజన్లలో ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 26 మ్యాచ్‌లు ఆడి 35 వికెట్లు పడగొట్టాడు.




# అఫ్ఘాన్‌తో సిరీస్ రద్దు చేసుకున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** అఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌ను ఆడేందుకు మరోసారి క్రికెట్ ఆస్ట్రేలియా వెనుకడుగు వేసింది. ఈ నేపథ్యంలో అఫ్ఘన్‌తో సిరీస్‌ను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ టీ 20 సిరీస్ వాయిదా వేయబడుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. 2021 సెప్టెంబరులో అఫ్ఘనిస్తాన్‌పై తాలిబాన్ నియంత్రణను చేపట్టినప్పటి నుండి ఆస్ట్రేలియా ఆ జట్టుతో ద్వైపాక్షిక క్రికెట్‌ను ఆడేందుకు నిరాకరించింది. ఆస్రేటియా సిరీస్‌ను రద్దు చేయడం ఇదే తొలిసారి కాదు. నవంబరు 202 1లో ఏకైక టెస్టు మ్యాచ్‌ను రద్దు చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా 2023లో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడకుండా వైదొలగింది. తాజాగా టీ 20 సిరీస్‌ను వాయిదా వేసింది. యూఏఈలో అగస్టులో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రాం కింద అఫ్ఘనిస్తాన్‌తో ఆస్ట్రేలియా మూడు మ్యాచుల టీ 20 సిరీస్‌ను ఆడాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్ వాయిదా వేయబడుతుందని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది.

అఫ్ఘనిస్తాన్‌లో మహిళలు, బాలికల పరిస్థితులు మరింత దిగజారుతున్నాయని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఇరు జట్లు చివరిసారిగా 2023 వన్డే వరల్డ్ కప్‌లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో గెలిచింది. అఫ్ఘనిస్థాన్ ఇటీవల యూఏఈ వేదికగా ఒక టెస్టు, మూడు వన్డేలు, మూడు టీ 20లకు ఆతిథ్యం ఇచ్చింది. రషీద్ ఖాన్‌తో సహా అఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు బిగ్ బాష్ లీగ్ (బిబిఎల్) కాంట్రాక్ట్‌ను కలిగి ఉన్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించే టి 20 టోర్నమెంట్‌లో ఆసియా దేశానికి చెందిన చాలా మంది సూపర్ స్టార్ క్రికెటర్లు ఉన్నారు.

# ఫైనల్ క్వాలిఫైయింగ్ రౌండ్‌కు సుమిత్

**హైదరాబాద్, మార్చి19, ప్రభాతవార్త:** ఫ్లోరిడాలో జరుగుతున్న మియామి ఓపెన్ టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ టెన్నిస్ క్రీడాకారుడు సుమిత్ నగాల్ అరంగేట్ర మ్యాచ్‌లో సత్తాచాటాడు. మెన్స్ సింగిల్స్ క్వాలిఫయర్స్‌లో ఫైనల్ రౌండ్‌కు చేరుకుని మెయిన్ డ్రాకు అడుగు దూరంలో నిలిచాడు. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో సుమిత్ 7-6 (7-3), 6-2 తేడాతో కెనడా ప్లేయర్ గాబ్రియేల్ డియల్లోను ఓడించాడు. హోరాహోరీగా సాగిన తొలి సెట్‌ను టై బ్రేకర్‌లో నెగ్గిన సుమిత్ రెండో సెట్‌ను ఏకపక్షంగా దక్కించుకుని వరుస సెట్లలోనే ప్రత్యర్థిని మట్టి కరిపించాడు. రెండో రౌండ్‌లో హాంకాంగ్ ఆటగాడు కోల్‌మన్ వాంగ్‌తో సుమిత్ తలపడనున్నాడు.

# ఐపిఎల్ కోసం హైదరాబాద్‌లో ప్రాక్టీస్ ప్రారంభించిన కెప్టెన్ కమిన్స్ టీమ్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 కోసం కొత్త కెప్టెన్ పాట్ కమిన్స్ సారథ్యంలో టైటిలే లక్ష్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగితోంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఐపీఎల్ క్యాంప్‌లో ఆటగాళ్లు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లు సైతం ప్రారంభించారు. ఎస్‌ఆర్‌హెచ్ ఏ, ఎస్‌ఆర్‌హెచ్ బి గ్రూపులుగా విడిపోయి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్‌లో ఏ జట్టుపై 6 వికెట్ల తేడాతో బి జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్‌ఆర్‌హెచ్ ఏ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 196 పరుగులు చేసింది.

తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో అభిషేక్ శర్మ (73), రాహుల్ త్రిపాఠి (42 నాటౌట్) చెలరేగడంతో ఎస్‌ఆర్‌హెచ్ బి జట్టు 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 199 పరుగులు చేసింది. కాగా ఈ నెల 23న హైదరాబాద్‌లో జట్టు తన తొలి మ్యాచ్‌లో కోల్‌కతాను ఢీకొట్టనుంది.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 19:** దేశీయ స్టాక్ మార్కె ట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగి సాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ముఖ్యంగా సూచీ ల్లో అధిక వెయిటేజీ కలిగిన టిసిఎస్, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాల వల్ల సూచీలు



మరింత ఒత్తిడికి లోనయ్యాయి. ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా నష్టపోయింది. చివరికి సెన్సెక్స్ 736.37 పాయింట్లు క్షీణించి 72,012.05 పాయింట్లు నిలిచింది. నిఫ్టీ కూడా 238.25 పాయింట్లు పతనమై 21,817.45 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు క్షీణించాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.04గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 86.48 డాలర్లు, బంగారం ఔన్సు 2,155 డాలర్ల వద్ద ట్రేడ వుతున్నాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఈ వారమే నిర్ణయం తీసు కోనుంది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. హాంకాంగ్, దక్షిణ కొరియా షేర్లు నష్టపోవడంతో ఆ ప్రభావం ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లపైపడింది. ఆసియాలో చాలా వరకు మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. బ్లాక్ డీల్ ద్వారా 2.02 కోట్ల టిసిఎస్ షేర్లను టాటా సన్స్ విక్రయం నేపథ్యంలో ఆ కంపెనీ షేర్లు 3శాతం మేర క్షీణించింది. ఇతర ఐటి కంపెనీలైన హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ట్రేడవడం సూచీలపై ప్రభావం చూపింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు అమ్మకాలు దిగడమూ మరో కారణం. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడమూ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 86 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది.

# బుల్లెట్ రైళ్లలో మేడిన్ ఇండియా చిప్‌లు..


**న్యూఢిల్లీ, మార్చి 19:** దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందనే విషయంపై దేశవ్యాప్తంగా ఆసక్తినెలకొంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చారు. 2026 నాటికి ఈ రైలు పట్టాలపై పరుగులు పెడుతుందన్నారు. 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన పలు కేంద్ర ప్రాజెక్టు పురోగతిపై మాట్లాడారు. 'బుల్లెట్ రైలు కోసం 500 కి.మీల ప్రాజెక్టును నిర్మించేందుకు వివిధ దేశాలకు దాదాపు 20 సంవత్సరాలు పట్టింది. కానీ, భారత్ 8-10 సంవత్సరాల్లోనే దాన్ని పూర్తి చేయనుంది. అది కూడా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో 2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కనుంది. మొదట గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు దీనిని నడపనున్నాం. 2028 నాటికి ముంబై-అహ్మదాబాద్ పూర్తి మార్గం అందుబాటులోకి రానుంది' అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్న అహ్మదాబాద్-ముంబై మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఇది అందుబాటులోకి వస్తే కేవలం 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబై చేరుకోవచ్చు. ఈ



యేడాది డిసెంబరు నాటికి తొలి మేడిన్ ఇండియా చిప్ తీసుకు రానున్నట్లు కేంద్రమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. 'వికసిత్ భారత్‌కు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం చాలా కీలకమైనది. రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్ల ఉత్పత్తిలో టాప్-5 దేశాల్లో భారత్ నిలుస్తుందని మేం విశ్వాసంగా ఉన్నాం. అమెరికా చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీతో ఒప్పందం జరిగింది. ఈయేడాది డిసెంబరు నాటికి మనదేశంలోని ఈప్లాంట్ నుంచి తొలి మేడిన్ ఇండియా చిప్ రానుంది.

# ఆరేళ్లలో రూ.3 లక్షల కోట్లకు వస్త్ర ఎగుమతులు: ఎఇపిసి

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఉత్పత్తి సామర్థ్యాలలో పెరుగుదల, శ్రామిక శక్తి నైపుణ్యం వంటి చర్యల వల్ల భారత్ నుంచి వస్త్ర ఎగుమతులు వృద్ధి చెందుతాయని అపెరల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఇపిసి) చైర్మన్ సుధీర్ సెఖ్రి మంగళవారం అన్నారు. 2030 నాటికి రూ.3 లక్షల కోట్ల వస్త్ర ఎగుమతుల లక్ష్యాన్ని సాధించడంలో ఈ చర్యలు సహాయపడతాయని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్నటువంటి టైలర్లు, నాణ్యత చెక్ చేసే కార్మికులు సరిపోవడం లేదు. ప్రతి సంవత్సరం సుమారు 1,50,000 మంది నైపుణ్యం కలిగిన కార్మికులను తయారు చేస్తున్నాము, అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి శ్రామికశక్తి శక్తివంతం చేయాల్సి ఉందని అన్నారు. దేశంలోని ఎగుమతి సంస్థలు ఇప్పటికే భారీ పరిమాణంలో ప్రాథమిక ఉత్పత్తులను నిర్వహించలేకపోతున్నందున సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అసవరం ఉందని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తోందని సుధీర్ సెఖ్రి తెలిపారు. వస్త్ర పరిశ్రమలో రాణించడానికి 2015లో అపెరల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. దీనిలో చదువుకున్న వారిలో 10శాతం అభ్యర్థులు సొంతంగా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోగా, దాదాపు 8శాతం మంది తదుపరి చదువులు కొనసాగిస్తున్నారని ఎఇపిసి కౌన్సిల్ పేర్కొంది.








Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.